

ఆంధ్రసచిత్రవార


పత్రిక

21-12-1962

25 నయాపైసలు







REVATHI

కాఫీ-రుచిలో దానికదే సాటి



బ్రూక్ బాండ్

ఫేమిలీ బ్రాండ్ ప్యూర్ కాఫీ

JWTBB432

ఉత్తరాలు

ముఖచిత్రం

అనూరాధాగారా? అయినా అచ్చం 'మాలాసిన్హా'లా ఉందంటె నమ్మండి!— 1944 లో జన్మించినట్టు రాశారు ఇంచుమించు నా వయస్సే అన్నమాట! అయినా తారల అడ్రస్ తెలియజేయరు మీరు! ఎందుకనో!? మొత్తానికి అన్నిటికంటె ఈ వారం ముఖచిత్రం చాలా బాగుంది!

నారాయణరావ్ (చిలకలపూడి)

*　　*　　*

నా అభిమాన నటి అనూరాధ పరిచయం బాగుంది నూతన నటుడు శోభన్‌బాబు పరిచయం కూడా చేయగలరని ప్రార్థిస్తున్నాను

శరత్‌బాబు (ఖమ్మం)

మీ కోరిక త్వరలో ఫలించగలదు.

*　　*　　*

ముఖచిత్రం చాలా అందంగా ఉంది కాని, మీనాకుమారిని చిత్రవ్యక్తిగా పరిచయం చేయలేదు!　　మూలి ప్రభాకరరెడ్డి (హైదరాబాదు)

*　　*　　*

పద్మనాభం చరిత్ర తమాషాగా ఉంది ఈ విధంగానే ప్రతివారం మిగిలిన సినిమా నటులందరిని పరిచయము చేస్తారని తలుస్తాను

జొన్నలగడ్డ పాండురంగ విఠల్‌మూర్తి (మచిలీపట్నం)

*　　*　　*

కామెడీయన్ పద్మనాభాన్ని పరిచయం చేసినందుకు ఎంతో సంతోషం కాని, కొన్నిచోట్ల అసందర్భంగా ఉంది సెంట్రల్ స్టేషనులో దిగిన పద్మనాభం సెరుగా కన్నాంబగారింటికే ఎందుకు వెళ్లారి? ఇంతకీ ఆవిడకి ఆయన బంధువులా?

కె జమున (హైదరాబాదు)

చదువులావు

ప్రయివేటు క్లాసులలో అటెండెన్సు వేసుకోరు (కొన్ని కాలేజీలలో వేసుకుంటారనుకోండి అది పెద్ద తప్పుకాదు) ఏ లెక్చరర్ అయినా ఏ కాలేజీలోనైనా నెంబరుపెట్టి పిలిచినారంటె వచ్చిన వారెవరో చూసి కదా నెంబరు పెట్టి పిలిచేది!? ఊహించి ఎవరన్నా పిలుస్తారా? అంత తెలివితక్కువవాళ్ళు ఎవ్వరూ ఉండరనుకొంటాను లెక్చరర్లు వాటిల్లో ఎవరు వచ్చారో ఊహించి, నెంబరు పెట్టి పిలుస్తారను కొని ఊహించి చిత్రించిన సత్యమూర్తిగారి ఊహసరి అయినది కాదని అనుకోనటం పొరపాటు కాదనుకుంటాను

ఎస్ రాధాశాయి (గుంటూరు)

సరాగమాల

తెలుగు చిత్రాలలో ఇతర భాషల పాటలుగల చిత్రాలు నాకు తెలిసినవి ఒకటి "అపూర్వ సహోదరులు" అరవం, కన్నడం, హిందీ ఈ మూడు భాషల, మూడు పాట లున్నవి ఈ మూడిటిని తెరపైన, వెనుక కూడ భానుమతి పాడింది "నా ఇల్లు" లో రెండు హిందీవి ఉన్నాయి ఒకటి విద్యావతి డ్యాన్సు పాట తెరపైన, "మైహమ్ గాలి ఆయి" అన్నది తెర వెనుక బొంబాయి గాయని మీనాకపూర్ పాడింది రెండోది తెరపైన గోపీనాథ్ అండ్ కాంత నృత్యం పాట "మన్మథం, మన్మథరి" అన్న పాట దీనిని తెరవెనుక మీనాకపూర్ పాడింది ఇంకొకటి [illegible]

జ్ఞాపకంలేదుగాని, అందులో మొదట తెలుగు, తరువాతి సగంనించి అరవం, దానితో సరిగమలు కూడా ఉన్నాయి. ఈ పాటని తెరపైన, వెనుక కూడ భానుమతి పాడింది "తెనాలి రామకృష్ణ"లో సంస్కృతం పాట "హరి రిహమ్మగ్ద" అన్నది తెరపైన సంధ్య వీణపాట, వెనుక సుశీల పాడింది. అలాగే "విప్రనారాయణ"లో సంస్కృతంపాట "సావిరహే తవ దీనా" అన్నపాట తెరపైన, వెనుక కూడా భానుమతి పాడింది "భక్త జయదేవ"లో తెరమీద నాగేశ్వరరావు పాడిన శ్లోకాలు (సంస్కృతం) తెరవెనుక ఘంటసాల అందులోనే తెరమీద నాగేశ్వరరావు పాడిన "ధీర సమీరే" అన్నపాట "ప్రియే, చారుశీలే" అన్నపాట సంస్కృతంవి వీటిని తెర వెనుక ఘంటసాల పాడారు.

వి లక్ష్మి (శ్రీకాకుళం)

*　　*　　*

"సరాగమాల" లోని యక్షప్రశ్నకు —నాకు గుర్తున్నంతవరకు ఈ క్రింది తెలుగు చిత్రములలో ఇతర భాషల పాటలు వినబడినవి కాని, ఈ రెండు చిత్రలు చాలా రోజులక్రితం చూచినవి కాబట్టి పాటల వివరములు అసంపూర్తిగానే ఇస్తున్నాను

1\. సుధాకర్ ఫిలిమ్స్‌వారి "వచ్చిన కోడలు వచ్చింది" లో మొట్టమొదటి పాటలు తెరపైన కుమారి జమున నృత్యం చేస్తూ తెలుగు, హిందీ, కన్నడ, మరాటీ భాషలలో పాడిన ఈ పాటలు తెర వెనుక సుశీల పాడినవే ననుకొంటాను కాని, ఈ పాటలు బహుళ జనాదరణ పొందలేకపోయాయి అసలు ఈ పాటలకు రికార్డులు 'రిలీజ్' అయినవా అను సందేహము ఇప్పటికి ఉన్నది పత్రికాముఖంగా మీ ద్వారా ఇది తీరగలదని ఆశిస్తాము

2\. భరణీవారి "వరుడు కావాలి" చిత్రంలో కూడా సినిమా ఆఖరున తెరపైన, తెర వెనుక కూడా శ్రీమతి భానుమతి ఇలాగే తెలుగు, తమిళ, మరాటీ, భాషలలో నృత్యంచేస్తూ, పాడిన పాటలు వినిపిస్తాయి తెలుగులో "మనోహరా ..." అన్న పాట హిందీ చిత్రం 'ఏక్ ఝలక్' అనుకొంటాను పాట "ఆజా జరా"కు అనుకరణ కేదా భానుమతి పాటకు హిందీ అనుకరణైనా కావచ్చు ఏది ఏమైనా రెండూ మొదట ఒకేమాదిరి వినబడుతవి ముందే చెప్పినట్లుగ తక్కిన అన్ని పాటలు సివో గుర్తు రావడములేదు.

ఇక పాఠకుల ఈ చిన్న సందేశం తప్పక తీర్చగల రనుకుంటాను ఎన్నాళ్ళనుండో సందేహాలుగనే మిగిలి పోతున్న ఈ విషయాలు మీ ద్వారా తీరిన చాల సంతోషము —

అన్నపూర్ణావారి చిత్రం "తోడి కోడళ్ళు"లో "బస్తీ బయకేలా, జాబిలి బస్తీ బయకేలా" అన్న పాట రికార్డుకు రెండున్నైపులా ఉన్నది పాట కూడా చాలా బాగుంటుంది. కాని, [illegible] పై చిత్రంలో ఇది చేర్చబడలేదు సెన్సార్ల కత్తిరకు బలైపోయిందా అనుకొనుటకు కూడా ఇది నీతి బోధించె పాటేను మరి ఎందువల్ల ఇది "తోడి కోడళ్ళు" చిత్రమునుంచి తీసివేయబడిందో తప్పక తెలుపగోరిన ప్రార్థన

[illegible]

కదనకుతూహలం 28వ మేళకర్త హరికాంభోజి జన్యంగాక, 29వ మేళకర్త ధీరశంకరాభరణంగా గమనించవలసినది. ఇందుకు ఆధారం సంగీతకృతి దర్పణం 2వ భాగం; రచయితః మునుగంటి వెంకటరావు; సంవత్సరము 1923. ముద్రణః జన్యరాగపట్టికయందు 17వ పేజీలో 57వ పంక్తియందు చూడవలెను. తెలియకుండా శాస్త్రీయ సంగీత సంగతులు వేయడం మంచిది కాదేమో ?　　లీలాదేవి (ఖర్గపూర్)

సీరియల్ కథ

ఈ వారం "బంగారు పంజరం" కథ చదువుతూ ఉంటే రెండు కన్నీటి బొట్లు రాలాయంటే నమ్మండి ఈ వారం కథలోని ప్రతి మాట నిజానికి ఎంతో దగ్గరగా ఉన్నట్లు రచయిత్రి సృష్టించారు.

మ్యాకల ఈరన్న (రాయిమూరు)

కథలు

డి కామేశ్వరిగారు వ్రాసిన "ఆనందరావు—ఆ కాకర కాయలు" కథ చదువుతున్నంతసేపు నవ్వు, సముద్ర కెరటాలలా పొంగిపోయింది ఆనందరావు పరిస్థితికి అటువంటి కూరలు ఇష్టమైనవారు వంటచేతకాని భార్యలను కట్టుకున్నట్లు అయితే, వాటి స్థితి, వారి పరిస్థితి ఎలా ఉంటుందో వేరే చెప్ప నవసరంలేదు కొన్ని కోరికలు చంపిపోతాయనుకోవడంలో కూడా సందేహంలేదు

పొలెప్పు రాజా (హైదరాబాదు)

సందేహం

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సినిమా శీర్షికలో కొన్ని చిత్రములక్రింద ఫొటో రూప అని వుంటుంది రూప అనువారు ఆడవారో లేక మొగవారో తెలియుటలేదు తప్పక ఈ ప్రశ్నకు జవాబు తెలియబరచెదరని తలుస్తాను.

పల్నాటి సరస్వతి (బాపట్ల)

*　　*　　*

కొన్నికొన్ని సినిమాలకి సంగీత దర్శకులు జంటగా ఉంటున్నారుకదా, అందులో ఎవరు, ఏ పాటకు వరుస చేసినది ఎట్లా తెలుస్తుంది ?

జి వరదరాజన్ (బరంపురం)

*　　*　　*

ఈ యుద్ధపు రోజుల్లో పేపరుకోసం అలా ఎగబడటం సహజమే

ముంతకలపల్లి రామమూర్తి చౌదరి (హైదరాబాదు)

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు .
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం · 21—12—62
శుభకృత్ సం|| మార్గశిర్ష|| బ|| దశమి
సంపుటము 55 సంచిక . 16
స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకులు .
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా
వివరాలు


ఇండియా రూ 13 00 ఇతర దేశాలు ఓడమీద (Sea Mail రు 20 00 (విమానం ద్వారా (Air Mail)· బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114 00 అమెరికా రూ. 176 50. ఆస్ట్రేలియా · 135 00)

*

విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



ప్రభాకర రెడ్డి

మనలోమాట

ఈ వారంతో 'బంగారు పంజరం' నవల పూర్తయిపోయింది. ఈ నవల బాగా ఆకర్షించినట్లు పాఠకులు ఉత్తరాలు వ్రాస్తున్నారు. లోగడ వారంలో ముగిసిన 'విశాలనేత్రాలు' కూడా జనామోదం పొందినట్లే తెలుస్తున్నది.

* * *

వచ్చే వారం సంచికలో 'శ్రీదేవి' సీరియల్‌ను ప్రారంభిస్తున్నాము! ఆంధ్ర సచిత్ర వారపత్రిక పోటీలో రెండవ బహుమతి పొందిన ఈ నవల రచయిత శ్రీ రంగధామ్, పాఠకులకు సుపరిచితులే.

* * *

త్వరలో 'కన్నీరు - పన్నీరు' అనే నవలను కూడా ప్రారంభించబోతున్నాము. శ్రీ నందివాడ భీమారావు రచించిన ఈ నవల వివరాలను వచ్చే సంచికలో ప్రకటిస్తాము.

లోకంపోకడ



"అయ్యో కర్మ! నిషేధం తీసేశారన్నా రెవరో. విని ఓ గుక్కెడు తాగాను ఇదో యిదీ తెల్లవారేసరికి ఖర్మ.

విషయానుక్రమణిక

ఆ యు ధా ల కొ ర కు
ఆ భ ర ణా ల ను యి వ్వం డి



మన నవీన ఆటోమేటిక్ తుపాకి ప్రయోగంలో కౌశల్యం ప్రదర్శించగా చూస్తున్న శ్రీగాల్‌బ్రెయిత్, బ్రిగేడియర్ జనరల్ జాన్ కెల్లీ.

"మన 'ప్రచారం' తీరు పంచకళ్యాణి కాపోతే మానె కొయ్యగుర్రం కాకుండే చాలు"

శ్రీ కృష్ణ

దేశవ్యాప్తంగా ఉప్పెనలా పెల్లుబికిన చైతన్యం కాస్తా ప్రభుత్వం బద్ధకం ధర్మమాని మళ్ళీ నీళ్ళుగారిపోతుందనిపిస్తోంది. నిజానికి దేశంలో గత కొంచెం రోజులుగా అగుపించిన ఉద్రేకోత్సాహాలు, విదేశీ ప్రతినిధుల ప్రశంసలను పైతం పొందాయి.

చాలా పేదవాళ్ళు కూడా అనుకున్నదంతా ఆఖరికి ఒంటిమీదున్న అంగీ, చొక్కా కూడ దేశరక్షణ నిధికి సమర్పించుకుంటే, ప్రభుత్వంమాత్రం ఆఖరికితనపైన పీడ కొండవా కూడా వదలుకోలేనంటున్నది. పైగా ఆర్థికమంత్రిగారు తన "సన్నాయి బాణాలతో దాడి చేస్తానంటూ, మరింతగా బెదరిస్తున్నారు. ఇలా అస్త్ర ప్రయోగం చేసే మంత్రివర్యులు ఖర్చుల విషయంలో ఆదా చేయవచ్చునని తలపోయరు.

ఏక బిగిన అందరూ దేశాన్ని యుద్ధాన్ని ఎదుర్కొనే ఉద్యమోన్ముఖం చేయాలని ఉపన్యాసాలు దంచేస్తారు గాని, పరిపాలనా విధానాలమాత్రం ఆ దిక్కుకేసి తదనుగుణంగా తిప్పసంకించడంలేదు.

సెక్రటేరియట్ సిబ్బంది వెనకటికన్న తక్కువగా పని చేస్తున్నారంటే అబద్ధంకాదు. పైగా బలగాన్ని తగ్గించాల్సిన ఈ తరుణంలో ప్రధాన మంత్రి ఈ వారంలో మరో ఉపమంత్రిని చేశారు కూడాను.

ఇక పాత ఢిల్లీలో అత్యవసర పరిస్థితి ప్రభావం ఎలా ఉందయ్యాఅంటే మేయరుగారు 'ఇరాక్' వెళ్ళిన ప్రతినిధివర్గంతో లాంఛన సహితంగా వెళ్ళారు. వెనుకటి కో సామెత ఉంది. ప్రజలందరూ "వెర్రి బాగులు" కనుక, "కొంతకాలం కొందర్నైనా దగా చేయొచ్చు. మరికొంతకాలం అందర్నీ వెర్రి బాగులుగా చేయొచ్చును. కాని, అందర్నీ అంతకాలమూ మభ్యపెట్టలేము" అని. కాని, చైనావాడు అటు కాల్పుల నాపు చేస్తున్నానన్న దగాకోరు ప్రకటన ఒకటి చేయడంతో ప్రభుత్వం దేశవ్యాప్తంగా కలిగిన ఈ ఉద్వేగాన్ని సొమ్ము చేసుకోలేకపోయింది.

ప్రజల విరాళాల ముందంజ మందగించడానికి మరో కారణం కూడా ఉంది: ఇందుకు ప్రబలంగా కాంగ్రెసు లోపలా— బయటా కూడా తీవ్రమైన ముఠా ఒకటి ప్రధానినే వీలైతే త్రోసిరాజని తొలగించి, వేరొకరి నక్కడ ప్రతిష్ఠించాలనుకొంటోంది! ఉదాహరణగా, "చాంద్నీ చౌక్"లోని ఓ కొట్టు సొంతదారు మన జాతీయ నాయకుని గురించి అవాకులూ, చవాకులూ రాసిన పత్రాలను ప్రచారం చేశాడు. ఈ దుకాణదారు తన స్వతస్సిద్ధమైన పరుష భాషలో మన ప్రధాని గురించి వ్రాస్తూ, "ఈయన తేజ్ పూర్ వెళితే తెలిసేదన్నాడు. ఢిల్లీలో "నా దుకాణం పై చైనావాళ్ళ జోరబడి దోచుకుంటున్నా, మన ప్రధాని తన పదవిని నిలబెట్టుకోడంలో మునిగి ఉంటాడని" ఈ దుస్సాహసి అన్నాడు. దేశమంతా ఒక్కపై ఏకోన్ముఖంగా దురాక్రమణ నెదుర్కొన నిలచిన ఈ తరుణంలో మన ప్రధానిపట్ల, ఇలాంటి మాటలు రావడం అవాంఛనీయమే. ఐతే ఇంకా దేశంలో ప్రజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యంలాంటివి ఉన్నాయిగా.

అది ఇలాఉండి మరి! ఇదే పాకిస్తాన్‌లో అయితే పైన పేర్కొన్న షావుకార్ని జైల్లో కుక్కేస్తారు.


అసలు ప్రధానిమీద ఇలా విరుచుకుపడేవాళ్ళ కొస్తే యోచిస్తే ఇందుకు మూలుగా అంతా కలిపి, చేతకానివారై, నట్టేట పీడలా పరిపాలనాయంత్రాంగాన్ని పట్టి ఒల్లార్చుతున్నట్టి మంత్రులమీద, ఉపమంత్రుల మీదా దాడిగా పడేవారు. పడాలి కూడాను.

"మంత్రులంతా పొదుపు చెయ్యకోవాల"నే ఉద్యమం చేసినా బాగుణ్ను! ఈ మంత్రివర్యుల ప్రాంగణాలు, మందిరాలు దేదీప్యమానాలై రాత్రుళ్ళు తెల్లార్లూ ఉంటాయి. అదే వారి కీర్తికి నిదర్శనమన్నట్లు. ఏమంటే భద్రతా చర్యలు!


మన పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిగారిని కాపలా కాసినంత భద్రంగా వెనుకటికి బ్రిటిష్‌పాలనలో దేశీయాంగమంత్రిని కూడా కాపలా కాయలేదు. అన్నీ అలా ఉండగా శ్రీ కృష్ణమీనన్ గారి లోగిట్లో మిలటరీ పహారా" అలాగే సాగుతున్నది. ఆయన ఇప్పుడు మన మంత్రిగారు కాదేం మరి!

ఆనక విద్యామంత్రిత్వశాఖ, దాని అప్పగారు సాంస్కృతికమంత్రిత్వశాఖ—ఇవి అలా వ్యాపిస్తానే ఉన్నాయి. ఏం చేస్తాం? వాటి అలవాటది! గ్రామఫోను పాతదే; "రికార్డు" కాస్త మార్చారంతే.

—53 వ పేజీ చూడండి



పండిత
డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు.
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-17



వరంగల్లులో జాతీయ విద్యార్థి సైనికదళ విన్యాసాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పరిశీలించారు.

"నిధికై ప్రదర్శనలు: వాటి తీరు తెన్నూ"

ఐ. ఎల్. ఎన్.

మన దేశ సరిహద్దులు కాపాడటానికి, అనేక మంది అనేక రకాలుగా దేశభక్తిని ప్రదర్శిస్తున్నారు. కొంతమంది రక్తదానం చేస్తుంటే, కొంతమంది సువర్ణదానం చేస్తున్నారు. ఈ రెండూ మెచ్చుకోతగ్గవే. వీటి అవశ్యకత ఎంతైనా ఉంది. ఎవరి రక్తం వాళ్ళు ఇవ్వటంలో గాని, ఎవరి బంగారం వాళ్ళు సమర్పించటంలో గాని, తికమకలు ఏమీ ఉండవు. పైగా వ్యక్తికి ఓ విధమైన ఆత్మవిశ్వాసం, తాను కూడా దేశానికి కొద్దో గొప్పో సేవ చేశానని ధీమా మిగులుతాయి. ఇలాంటిదానిలో ఆక్షేపించే విషయం కూడా ఏమీ కనుపించదు. అయితే ఇతరుల డబ్బును తాను ఏదో రూపంగా వసూలుచేస్తానంటూ బయలు దేరే దేశభక్తులతోనే వస్తుంది, తంటా అంతా! దీంట్లో కూడా ఓ మరువున్నమాటవుతే వాస్తవమే! ఎవరికి వారు రూపాయో, అర్థో పంపే బదులు, అంతా ఒకచోట పోగుచేసి ఎవరో బాధ్యత తీసుకుంటే, పెద్ద మొత్తంగా ఒక్కసారి పంపటానికి సాధ్యపడుతుంది. బాగానే ఉంది. అసలు కార్యరూపంలోకి వచ్చేటప్పటికి ఎన్నో సమస్యలు ఎదురవటం, ఒక్కొక్కప్పుడు అపనిందలకు, విమర్శలకు గురికావటం కూడా కద్దు. ఈ వసూళ్ళు రకరకాలుగా జరిగిపోతున్నాయి. కేవలం డబ్బాలు పట్టుకుని తిరగటం మినహాయిస్తే ఇంకా ఇతర ప్రక్రియలు కూడా ఉన్నాయిగా మరి!

నాటకాలు, నృత్య ప్రదర్శనలు, సంగీత కచ్చేరీల ద్వారా, నిధికి ధనాన్ని సేకరించటం! దీంట్లో ఇహం, పరం రెండూ ఉన్నాయి. విజ్ఞానం, వినోదమే కాక, దేశభక్తి కూడా ఉంది. ఇలాంటివి జరిపిస్తూ జాతీయ రక్షణ నిధికి అనేక సంస్థలు తోడ్పడటం మెచ్చుకోతగ్గది. కేవలం ప్రదర్శనలకే ఉపయుక్తమగు పెద్ద హాలు, రాజధాని నగరంలో అదివరలో లేదనే లోపం, 'రవీంద్రభారతి' వచ్చి తీర్చేసింది. మనదేశం మొత్తంమీద అత్యవసర పరిస్థితి ఏర్పడిందని ప్రకటించినప్పటినుంచి ఏదో ఒకటి, నిత్యమూ రవీంద్రభారతిలో జరుగుతూనే ఉంది. ప్రతిదానికి టిక్కెట్లు అంటూ పెట్టి పోటీగా డబ్బు వసూలు చేయాలనే తాపత్రయమూ కనుపిస్తూనే ఉంది. ఎంత వసూలు చేసినా, జాతీయ రక్షణ నిధికేగా సమర్పించేది అనే ధీమా, చైతన్యం కనిపిస్తూనే ఉన్నాయి. ఇంతవరకు కూడా మెచ్చుకోతగ్గదే.

ఏ వ్యక్తి టిక్కెట్టు కొనుక్కుని, 'రవీంద్రభారతి' లో అడుగు పెట్టినా, కేవలం విజ్ఞానం, వినోదాల కోసమే కాదు, తాను కూడా కొంతవరకు నిధికి సహాయిస్తున్నాననే విషయం, ఎప్పుడో కలుక్కుమనక మానదు. తాను వెళ్ళిన ప్రదర్శనానికిగాని, నాటకానికిగాని, సంగీతకచేరీకిగాని, ఇంత వసూలు అయిందని తెలుసుకున్నప్పుడు అతని మనస్సు ఇంకా ఉప్పొంగక మానదు. అయితే ఇన్ని ప్రదర్శనాలు జరుగుతున్నా కూడా ప్రజలు మాత్రం అయోమయంలోనే ఉండిపోతున్నారు. ఫలానా కార్యక్రమానికి ఇంత వసూలు అయింది; ఇంత ఖర్చయింది; ఇంత నిధికి సమర్పించబడింది అనే విషయం మాత్రం తెలియటం లేదు. లెక్కలన్నీ సక్రమంగానే ఉండొచ్చు. అయితే దుబారా కాకుండా పొదుపుగా ఫలానా ప్రదర్శనం ద్వారా ఇంత డబ్బు ఇవ్వటమైనదీ అని తెలుసుకోవలసిన అవసరం ప్రేక్షకునిమీద ఉన్నట్లే, ఆ కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులమీద కూడా ఈ విషయాన్ని బాహాటంగా చెప్పాలసిన బాధ్యత ఉంది. ఇంతవరకు ఇలాంటి ప్రకటనల్లో ఒకటి రెండు మినహాయిస్తే ఆయా సంస్థలు శ్రద్ధ వహిస్తున్నట్లు కనుపించటంలేదు.

ప్రముఖ విద్వాంసుల సంగీత కచేరీలతో, కార్యనిర్వాహకుల 'అన్నపూర్ణలు' కర్తకర్మకంగా నిర్వ జరిపిస్తే ఇంత ప్రయాసపడవచ్చింది. ఈ నెల ఒకటవ తేదీన సంగీతోత్సవాలు ప్రారంభిద్దామనుకున్న ఒకానొక సమితి సాహసకృత్యాలు అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసినాయి. నాలుగు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవంలో ప్రప్రథమంగా పద్మశ్రీ ద్వారం వెంకటస్వామినాయుడిగారి వయొలిన్, మూడవతేదీ శ్రీ ఈమని శంకరశాస్త్రిగారి వీణ—వీరి కచేరీల విషయం సమితి కార్యనిర్వాహక వర్గానికీ, ఇంకా వస్తుపాళ సమూహానికి తప్ప ఇతర ప్రజలకు ఏమీ తెలీదు. ఇవికూడా రవీంద్రభారతిలోనే! పైగా ఇంకో ఆశ్చర్యం, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ నగేష్‌గారు వీటికి ప్రారంభకులు. స్థానిక దినపత్రికల్లో వీటి విషయం ప్రస్తావనే లేదు; చివరిరోజు ప్రోగ్రాం విషయం తప్ప. అదైనా అనివార్య కారణాలవలన ఇంకోరోజుకు మార్చటంవలన ఇచ్చిన ప్రకటన! సరాసరి దాక్షిణ్యంనుంచి ప్రముఖ విద్వాంసుల కచేరీలప్పుడు గాని, అమెరికన్ కల్చరల్ సెంటర్‌వారు ప్రదర్శించిన నాటకాలప్పుడు గాని, వారం పది రోజుల ముందుగానే పత్రికల్లో ప్రకటనలు, భారీఎత్తున టిక్కెట్లు అమ్మే ప్రయత్నాలు జరుగుతూనే వచ్చాయి. అయితే ఈ కచ్చేరీలకు మాత్రం అలా ప్రచారం ఏమీ లేకుండా నిశ్శబ్దంగా జరిగిపోయినాయి. పదిగ్గా రాత్రి ఎనిమిది గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుందని, గవర్నరుగార్ని రమ్మనమని చెప్పారు. సైము ప్రకారం వారు హాలు దగ్గరికి వచ్చేటప్పటికి అంతా బోసిపోయివున్నయింది. ఆ క్షణంలో వారిని ఆహ్వానించి లోపలికి తీసుకు వెళ్ళే బాధ్యత కూడా ఎవ్వరూ తీసుకోలేకపోయారు. హఠాత్తుగా లోపలికి ఎవరో వెళ్ళి కబురు పెడితే పరుగెత్తుకుని వచ్చి గవర్నరుగారికి వందనాలు సమర్పించారు. తీరా లోపలికి వెళ్ళి చూస్తే చెదురుమదురుగా అక్కడక్కడ పదిలేక కుర్చీల్లో చతికిలబడ్డవాళ్ళను మినహాయిస్తే ఇంకో జట్టుపోక వేమీలేదు. స్టేజి మాత్రం నిరామయంగా నిశ్శబ్దం ఆవరించుకుని ఉంది. ఇప్పుడు గవర్నరుగారు ప్రారంభోత్సవం చెయ్యాలి. దేనికో అర్థంకాక తికమకపడి అటూ ఇటూ చూసి ఆశ్చర్యచకితులయ్యారు. శ్రీ ద్వారంవారు అక్కడ లేనేలేరు. ఇక్కడ ఇంకో చిత్రం జరిగింది. శ్రీ నాయుడుగారికి ఎనిమిదివరకు పైమిన్నారుట! గవర్నరుగారూ, వీరూ కలుసుకోకూడదని ఏమైనా చమత్కారం చేశారో ఏమోమరి! గవర్నరుగారికి క్షమాపణ చెప్పుకోవటంతో అసంతృప్తితోనూ, తీవ్రమైన ఆక్షేపణతోనూ తిరిగి వెళ్ళిపోవాలసి వచ్చింది. ప్రత్యక్ష సాక్షులు కాగా నొచ్చుకోవటం మినహా ఏమీ చెయ్యలేని అశక్తతతో పడిపోయారు. ఈ సీనయిపోయింది.

ఇక శ్రీ ద్వారంవారు బరకత్‌పురాలో తమ ఇంటవద్ద నిరీక్షిస్తూ ఉండిపోయారు; ఏదైనా వాహనం లాంటిది వస్తుందేమోనని! ఎంతసేపటికీ అలాంటి ఛాయలేమీ కనిపించకపోయేటప్పటికి ఎనిమిదిన్నరపై కూడా అవుతోంది. అందులో గవర్నరుగారు వస్తున్నారు అని, తమ స్వంత ప్రయత్నం మీదే, ఏదో కారులో వచ్చేశారు. అక్కడికి వెళ్ళేటప్పటికి విషయమంతా తెలిసిపోయింది. ఈ అవాక్తవక సమంకు వారు బాహాటంగా ఏమీ అనలేక నిబ్బరంగానే ఉండిపోయారు. తమ వయొలిన్

51—పేజీ చూడండి

49 ఏళ్లలో ... ఎక్కడా గీసుకొని పోలేదు కూడా

భారత పరిశ్రమల్లో ప్రమాదాల సంఖ్య వెయ్యిమంది కార్మికులకు 1938 సంవత్సరంలో సుమారు 24 మంది 1959 లో, సుమారు 44 దాకా పెరిగింది. ప్రతి సంవత్సరము, 93,000 కార్మికులకు పైగా ప్రమాదాల్లో చిక్కుకొని, 250 మంది ప్రాణాలను కోల్పోవుచున్నారు. అంతేకాక, ఏటా పది లక్షల గంటల్లో ఒక కార్మికుడు చేయగలిగిన పని నష్టమవుతున్నది — అంటే 170 బ్రాడ్‌గేజి రైలు ఇంజన్లుగాని, 700 ప్యాసింజరు బండ్లనుగాని భారత రైల్వేలకు తయారుచేయుటకు కావలసినంతపని అన్నమాట.

టాటా స్టీలు వారికి ఎల్లప్పుడు 'భద్రత' యనునది సాంకేతిక పదమైనది, ఎందుచేతననగా అది లేనిదే కార్యనిపుణత అసాధ్యమైన విషయం. 'ప్రమాద రాహిత్య మాసము'ను ఏటేటా అవలంబించుట, భద్రతా చిత్ర ప్రదర్శనములు, భద్రతలో క్రమ శిక్షణ, భద్రతకు బహుమానములు, భద్రత నిచ్చే కార్య పరిసరములు, భద్రతను అలవాటుగా మార్చుకొనుటకు ఉభయ కౌన్సిళ్ల పర్యవేక్షణతో సంతతము జరుపబడుతున్న కార్యకలాపము ... జంషెడ్‌పూర్ ఫ్యాక్టరీలో ప్రమాదముల నరికట్టుటకు వారు తీసికొంటున్న చర్యలలో యివి కొన్ని మాత్రమే.

కాని, భద్రత చాలా భాగం కార్మికుని మీదే ఆధారపడి ఉంటుంది. ఏమంటే, పారిశ్రామిక ప్రమాదాల్లో నూటికి 75 పాళ్ళు మానవ అజాగ్రత వలననే జరుగుతున్నవని కనుగొనబడినది. ఈ సందర్భంలోనే, టాటా స్టీలునందు అందరిలోకీ ఎక్కువ కాలం నుండి పనిచేస్తున్న జమునా దుబే లాంటి వారి సంగతి చెప్పుకోవలసి వస్తుంది ఏమాత్రం ప్రమాదానికి గురికాకుండా, అంటే ఎక్కడా గీసుకొని పోవటమైనా లేకుండా, ఈతడు 49 ఏళ్ళు పనిచేశాడు.

అర్థ శతాబ్దం క్రిందట దుబే ఈ ఉక్కు నగరానికి వచ్చినప్పుడు, జంషెడ్‌పూర్ అతనికి ప్రథమంగా నేర్పిన అంశాలలో భద్రతను గూర్చిన ముఖ్యత ఒకటి... నిజానికి ఈ నగరమందలి పరిశ్రమ, జీవనోపాధి మాత్రమే కాక జీవితవ్రతం గూడ అవుతున్నది.

జంషెడ్‌పూర్

ఉక్కు నగరము.



(The Tata Iron and Steel Company Limited)

'JWTTN 6093A'

జాతీయ రక్షణ నిధికి ఉదారంగా విరాళా లివ్వండి

విచిత్ర వివాహం-5

శ్రీ 'యు'

(గత సంచిక తరువాయి)

ఆరంభరగా ఎవరి సామాన్లు వాళ్ళు సర్దుకున్నారు ఓపికలేని ఉన్నవాళ్ళు పోర్టర్‌ను పిలిచి, ఓపిక ఉన్నవాళ్ళు వద్దు డబ్బు దండగ అనుకుని సామాన్లు మోసుకుంటూ, మధ్యలో కలిసిన మాయదారి రహదారి అనుబంధాలకు వీడ్కోలిచ్చుకుంటూ ఎవరి దోవన వాళ్ళు స్టేషన్ బయటికి వెళ్ళిపోతున్నారు ఆ రైల్లోంచి అందరికన్న చివర దిగిన వ్యక్తులు ఇద్దరే, రాజా, కామజ్యోతి ఏదో మాట్లాడుకుంటూ చిన్నగా బయటికి వస్తున్నారు టిక్కెట్లు ఇచ్చి బయటికి పొయ్యే ద్వారం దగ్గరకు సమీపించారు రాజా తన టిక్కెట్టూ, కామజ్యోతికి కొన్న టిక్కెట్టూ రెండూ గేటు దగ్గర ఉన్న టిక్కెట్టు కలెక్టర్ చేతిలో పెట్టబోయాడు. ఇంతలో ఓ బలమైన తెల్లని యూనిఫారం కోటు తాలూకు చేయి ఆ రెండు టిక్కెట్లు లాగేసుకుంది రాజా గిరుక్కున వెనక్కి తిరిగి చూచాడు. అంతే! మొహాన నెత్తురుచుక్క లేదు ఎదురుగా అదో రకమైన చిరునవ్వుతో, ఓ ట్రావెలింగ్ టిక్కెట్ కలక్టర్—తనతో జంక్షన్‌లో బుక్కింగ్ ఆఫీస్ దగ్గర మాట్లాడిన వ్యక్తి నుంచొని ఉన్నాడు. చట్టాన్నే వంచించాలని చూస్తున్నావా అన్న ఏహ్యత, అనుమానం ఆ చిరునవ్వులో రాజాకు కన్పించాయి

బెదిరించటం మొదలుపెట్టాడు. పైగా రైల్వే అధికార్ని ఇలా అమాయకమైన ప్రజలను దోచేస్తున్నారని కూడా దూషించాడు.

ఏమైనా సరే, మొత్తంమీద రాజాను, కామజ్యోతిని స్టేషన్ వదిలి బయటకు మాత్రం పోనీలేదు ఈ రగడంతా జరుగుతుండగా కామజ్యోతిని వెయిటింగ్‌రూమ్‌లో కూర్చోపెట్టాడు.

ఇక్కడ రాజాకూ, టిక్కెట్ కలెక్టర్ల అధికారికీ మధ్య వాద వివాదాలు, నువ్వెంత అంటే నువ్వెంత అనుకోటాలు జరుగుతున్నాయి రైల్వే ఉద్యోగులంతా గుంపుగా చేరి తమ అధికార్లను సమర్థించటం మొదలుపెట్టారు

తాము టిక్కెట్టు లేకుండా ప్రయాణాలు చేయటానికి వీల్లేకుండా ఉన్న టిక్కెట్ కలెక్టర్లను శత్రువులుగా భావించేవాళ్ళు, ఏదైనా రచ్చ జరిగితే అది ఆధారంగా అల్లర్లు లేవదీసి లాభం పొందాలనుకునే తుంటర్లు గుంపుగా చేరి, రైల్వేశాఖవారు ఓ పెద్దమనిషిని అన్యాయంగా పట్టుకున్నారని, ఆయన్ని వదిలివేయాలనీ గోల చేయటం ప్రారంభించారు ప్లాట్‌ఫారంమీద వేరే వేరే పనుల్లో ఉన్నవాళ్ళు కూడా తమ పనులు వదిలేసి, ఈ వింత చూడటానికి గుంపుల్లో చేరిపోయారు.

కాదు అందువల్ల ఏమీ తోచనప్పుడల్లా ఇయర్దేరి పదిమంది చేరివ చోట్లకు వెళ్తుండేవాడిని. రైల్వేస్టేషన్‌లు, పార్కులు, వీటికి వెళ్ళినప్పుడల్లా ఎన్నో రకాల భాషల, భావాల వ్యక్తులు, వాళ్ళ వాళ్ళ తీరులు చూస్తూ ఉంటే ఎంతో తమాషాగా ఉండేది.

ఈ సోదంతా ఎందుకు చెప్తున్నట్టూ అని అనుకోవద్దు నాకీ అలవాటే లేకపోతే నేను ఈ కేసులో తలదూర్చేవాణ్ణే కాదు పాపం—ఆ రాజా ఇంకా పదిమందిని చెడగొట్టేందుకు సహాయపడిన 'పుణ్యం' కూడా దక్కేది మరి!

సుమారు సాయంత్రంవేళనుకుంటా నా మామూలు పద్ధతిలో అలా ఎగ్మోర్ రైల్వే స్టేషన్ (మా ఇంటికి అది దగ్గరలేండి) వైపు నడక సాగించాను. అసలు ప్రతిరోజు సాయంత్రం వేళ అక్కడికి వెళ్ళటం అలవాటు ఈరోజున స్టేషనులో అడుగుపెట్టేటప్పటికి, జనమంతా ఓ పదిమంది తెల్లటి యూనిఫారం ధరించిన రైల్వే ఉద్యోగులను చుట్టుముట్టారు. ఆ ఉద్యోగుల మధ్యలో, ఒక వ్యక్తి, కాస్త ఖరీదైన కొద్దిగా చినిగిన సూటులో ఉన్న వ్యక్తి ఈ టికెట్ కలెక్టర్ (అదే! అధికారి)తో హారాహారిగా వాగ్యుద్ధం చేస్తున్నాడు జనమంతా ఆ మాటు

యథార్థమైన అపరాధ పరిశోధక గాథ

మామూలుగా అందరి దగ్గరా టిక్కెట్లను తీసుకుంటూ గేటు దగ్గర నిలబడిఉన్న టిక్కెట్ కలెక్టరుకు కూడా ఈ కొత్త మనిషి ఎవరో వచ్చి తన చేతులలో ఉన్న టిక్కెట్లు లాక్కోబోవటం వింతగా అన్పించింది. తలెత్తి చూశాడు ఏమంటానికీ నోట మాట రాలేదు ఆ వచ్చిన వ్యక్తి రైల్లో ప్రయాణం చేసే టిక్కెట్ కలెక్టర్లందరిపైనా అధికారి. సాధారణంగా తొందరపడే వ్యక్తి కాదు. అలాంటివాడు ఇలా చేశాడంటే ఏదో కారణం ఉంటుందని, అతడు మామూలు ప్రకారంగా తన పని చూసుకుంటున్నాడు

టికెట్ కలెక్టర్ల అధికారి రాజాను ప్రశ్నించటం మొదలుపెట్టాడు ఎక్కడ్నుంచి వచ్చావు? ఎందుకు మధ్యలో టిక్కెట్టు కొన్నట్టు? ఆతని ప్రక్కనున్న అమ్మాయికి టిక్కెట్టు లేకపోవటానికి కారణమేమిటి? ఇలా ప్రశ్నలవర్షం కురిపించ మొదలెట్టాడు

కానీ రాజాకూడా ఏం అధైర్యపడలా. తన ఆక్స్‌ఫర్డ్ తీరు ఇంగ్లీషులో, బర్మా ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌నని, తన భార్య కామజ్యోతితో ప్రయాణం చేస్తున్నానని, తనలాంటి పెద్దమనిషిని అవమానిస్తున్నందుకు బర్మా ప్రభుత్వం చర్య తీసుకుంటుందనీ పరిస్థితి అదుపు తప్పితే రాజాను విడుదల

చేయించి ఈ అల్లరిమూక పారిపోతారేమో అని కూడా రైల్వే అధికారులు భయపడ్డారు

*   *   *

ఇంతవరకు నే చెప్పిందల్లా పరిశోధన వల్ల తెలుసుకున్న విషయాలు మాత్రమే. కథకూ నాకు మద్రాసు స్టేషన్‌లో తప్ప పరిచయం కాలేదు కథకూ నాకూ సంబంధం ఎలా ఏర్పడిందో ఇంక చెప్తాను.

*   *   *

ప్రపంచంలో విభిన్న మనస్తత్వాల, దృక్పథాల వ్యక్తులుంటారు ఆ భిన్నత వారివారి అలవాట్లలోను, ఆచరణలోనుకూడా వ్యక్తమవుతుంది. కొంతమటుకు వృత్తి కూడా దోహద మవుతుందేమో. నేనూ అలాంటి వింత అలవాట్లు గల వ్యక్తినే. చాలా కాలం పోలీసు అధికారిగా పనిచేసి, పింఛను పుచ్చుకుంటున్న కొత్తలు అవి. ఇంకా పూర్తిగా ఉద్యోగపు అలవాట్లు పోయేవి కావు. ఆ వృత్తిలో ఉన్నన్నాళ్ళు నేను నేర్చుకున్నవి. మనోదార్ఢ్యం చాలా అవసరమని, వయస్సు మళ్ళినా, మళ్ళీ ఆ ఉద్యోగం చేస్తే ఎంత బాగుండునో అనుకుంటుండేవాడిని


విశ్రాంతి తీసుకోమని పంపినవాళ్ళు మళ్లీ ఉద్యోగం ఇస్తారా! పింఛను వయస్సులో పడ్డా ననుకున్న కొత్త రోజుల్లో నాకు ఏమీ తోచేది

మలో చిన్న చిన్న రాతిముక్కల కోసమో ఏమో వెతుకుతున్నారు (ఎందుకో అందరికీ తెలుసు). ఆ సూట్ ధరించిన వ్యక్తి చక్కటి ఆక్స్‌ఫర్డ్ ఉచ్చారణతో, చూచేవాళ్లకు చాలా న్యాయ మనిపించేంత నైపుణితో వాదిస్తున్నాడు

నాకు తెలిసినవాళ్ళు చాలమంది కన్పించటంతో ఏం జరుగుతున్నదో చూద్దామని నేనూ ఆ జనంలోకి వెళ్ళాను. ఇంతలో టిక్కెట్ కలెక్టర్ల అధికారి నన్ను చూచాడు. మాకు చాలా ముందు నుంచీ పరిచయం ఉంది వెంటనే నా దగ్గరకు వచ్చి నన్ను దూరంగా తీసుకుపోయాడు రాజాని వదల్టమా లేదా! ఇందులో ఎవరు టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్నట్లు? ఇప్పుడేం చెయ్యాలి—సలహా చెప్పమని అడిగాడు ఆ పెద్దమనిషి పేరు 'రాజా' అనీ, ఆయన భార్య కామజ్యోతి అనీ అతడే నాకు చెప్పాడు.

అతన్నలాగే ప్రసంగం కొనసాగిస్తుండమని నేను రెండవ తరగతి విశ్రాంతి గదికి వెళ్ళాను. ఆ అమ్మాయి అతి నాజూగ్గా, చూచేవారిని ఆకర్షించేలా ఉంది. ఆ ముఖంలో కన్పిస్తున్న దైన్యం భయం లోలోపల అణుచుకున్నట్లున్నా, అప్పుడప్పుడు కళ్ళు తుడుచుకోటం చూస్తే నాకు వ్యక్తిని వదిలివేయాలని గోల్లగా అరుస్తూ పైన

—49వ పేజీ చూడండి



నటుడుగా మారిన వైద్యుడు ప్రభాకరరెడ్డి


పంక మ్మిదేళ్ళ ప్రభాకరరెడ్డి బొంబాయిబండిలో కూచున్నాడు తన వెళకు బొంబాయి చెరుకుంటా మని చెక్కు ఎండిఉరకువేస్తూ, పరుగెత్తుతోంది కిటికీదగ్గర కూర్చుని ఆయా ప్రకృతిని చూస్తున్న ప్రభాకరరెడ్డి—అట్లా చూస్తూనే కలలు కనసాగాడు. తాను బొంబాయి చేరుకుంటాడు—స్టేషన్‌లో దిగగానే పెద్ద డైరెక్టర్లూ, ప్రొడ్యూసర్లూ పూలదండలు పట్టుకుని తనకు స్వాగతం పలకకపోయినా తనుమాత్రం నిక్షేపంగా ఏ హోటలులోనో దిగవచ్చు. నాలుగురోజులుండి నలుగురు డైరెక్టర్లనూ చూస్తే పరిక్షా, నాలుగు పిక్చర్లు రావచ్చును. పిక్చర్లు వస్తే ఇంకేముంది—హోటలు గది ఖాళీచేసి — ఏ 'మెరీన్ డ్రైవ్'లోనో ఫ్లాట్ తీసుకోవచ్చును!

ఏ స్టేషన్‌లోనో బండి ఆగగానే అతను మళ్ళీ మామూలు ప్రపంచంలో పడ్డాడు. ఉత్సాహంగా నవ్వుకున్నాడు. విక్టోరియా టెర్మినస్‌లో బండి ఆగగానే అంత ఉత్సాహంతోనూ దిగి, హోటలు ఎక్కడుందో తెలుసుకోవాలని అన్న పెట్టె బేడా తీసుకుని అక్కడికి దారి తీశాడు ప్రభాకరరెడ్డికి హిందీ మాట్లాడటం, రాయటం బాగా వచ్చును అదే ఇంత ప్రమాదానికి కారణమైంది. హైదరాబాదులో ఇంటర్మీడియెట్ చదువుకుంటున్న ప్రభాకరరెడ్డికి రాత్రికి రాత్రి బొంబాయి వెళ్ళిపోయి అక్కడ చిత్రాల్లో నటించేద్దామనే ఉద్దేశం కలగటానికి — ఈ హిందీ రావటమే కారణమైంది! ఎవరితోనూ చెప్పకుండా చెయ్యకుండా, ఉన్న డబ్బేదో పట్టుకుని ఆ మర్నాడే అతను బొంబాయికి ప్రయాణం కట్టాడు. అతను బొంబాయిలో వారం రోజులున్నాడు. ఉన్న వారం రోజులూ సినిమా స్టూడియోలు చూదామనీ, డైరెక్టర్లను చూదామనీ విశ్వప్రయత్నమూ చేశాడు. ఐతే బయటనుంచి స్టూడియోలను చూడటం మాత్రం అతనికి సాధ్యపడింది. గేటుదాకా వెళ్ళి, లోపలికి చూడటానికి మాత్రం సాధ్యం కాలేదు—ద్వారపాలకుల 'దయ'వల్ల! తిరగ్గా, తిరగ్గా అతనికి ఇద్దరు దర్శకులు దర్శనం ఇచ్చారు. ఒకాయన శాంతారామూ, రెండవ ఆయన చోప్రా కూడా "అబ్బాయీ! ఇప్పుడు నువ్వు కుర్రాడివి మా ఊళ్ళోనే చాలామంది వేషాలకోసం అవస్థలు పడుతున్నారు. నువ్వు కొన్నాళ్ళు పోయాక ప్రెస్ చెయ్యి—ఇక్కడ మాత్రం ఉండకు" అని చెప్పారు వాళ్ళు. వాళ్ళ మాటంటే విశ్వాసం గలవాడు కాబట్టి, ప్రభాకరరెడ్డి ఇంక అక్కడ ఉండలేదు. ఐందేదో ఐందని, హైదరాబాదు తిరిగి వచ్చేసి, బుద్ధిమంతుడల్లే మళ్ళీ చదువుకున్నాడు. ప్రభాకరరెడ్డి సినిమా ప్రయత్నానికి ఇది నాంది!

* * *

నల్గొండ జిల్లాలో సూర్యాపేట తాలూకా ఉంది. సూర్యాపేట తాలూకాలో తుంగతూర్తి అనే గ్రామం ఉంది. 1936వ సంవత్సరం జూన్‌నెల 9వ తేదీన అక్కడ జన్మించాడు ప్రభాకరరెడ్డి. ఆయన తల్లిదండ్రులు ఇప్పుడూ అక్కడే ఉన్నారు—వ్యవసాయం చూసుకుంటూ. ఏడవ తరగతివరకూ అతని చదువు అటూ, ఇటూగానే సాగింది. ఎందుకంటే అప్పుడే అక్కడ రజాకార్ల తిరుగుబాట్లూ అవీ జరిగాయి. స్కూల్లో చదువుకుంటున్నప్పుడు అతని ఉషారూ, ఉత్సాహమూ చూసి, పెద్దవాళ్ళు అతన్ని బుర్రకథల్లో పెట్టారు. బుర్రకథల్లో రాజకీయం చెప్పి, రంజింపచేసేవాడు ప్రభాకరరెడ్డి. బుర్రకథలలోంచే అతను నాటకాల్లోకి వచ్చాడు. వాళ్ళ ఊళ్ళోని స్కూలు అభివృద్ధికి డబ్బు కావలసివచ్చి, అతను నాటకాలు ఆడాడు.

1953లో మెట్రిక్ దాటిన తర్వాత, అతను హైదరాబాదు సిటీ కాలేజీలో ప్రవేశించాడు. కాలేజీకి రాగానే అతని ఉత్సాహం పెరగటానికి మరింత అవకాశం కలిగింది. ఎందుకంటే ఇక్కడ నాటకాలు బాగా ఆడవచ్చును; వక్తృత్వ పోటీలలోనూ, ఇతర పోటీలలోనూ పాల్గొనవచ్చును. సిటీ ద్వారా ప్రభాకరరెడ్డి కాలేజీలో మంచిపేరు తెచ్చుకున్నాడు. ఈ మంచిపేరు అతన్ని కార్యదర్శిని కూడా చేసింది! ఆంతర్ కళాశాలల నాటకాల పోటీలలో పాల్గొంటూ,



తమ్ముళ్ళు_కొడుకులలో ప్రభాకరరెడ్డి

45 వ పేజీ చూడండి

వనితాలోకం

మనోబలం

"రత్నామహీధర్"

ఆమధ్య ఒక పత్రిక చూస్తుంటే "మన దేశంలో స్త్రీలలో ఆత్మహత్యలు ఎక్కువగా ఉంటున్నాయి" అని చదవటం తటస్థించింది అంటే మన దేశంలో స్త్రీలకి మనోబలం తక్కువగా ఉందన్న మాట కాని అదే విదేశాల లెక్కలు తీసుకుంటే ఈ ఆత్మహత్యలు పురుషుల్లో ఎక్కువగా ఉంటాయుట మరి వీటికి కారణం ఏమిటి అని తరచి చూస్తే బాహాటంగా కనపడేవి, స్త్రీ పురుషు లిద్దరికీ సమానంగా వర్తించేవి అయిన గృహచ్ఛిద్రాలు గృహచ్ఛిద్రాలు పురుషులమీద కంటె, స్త్రీలపై ఎందుకింతగా పనిచేస్తున్నాయి అన్నది శోచనీయమైన అంశం ఇంకో విశేష మేమిటంటే ఈ ఆత్మహత్యలు పదిహేనూ, ఇరవై సంవత్సరాల లోపు వారిలో ఎక్కువగా ఉన్నాయుట!

నాగరికత, సభ్యత— ఈ రెండూ మాటల్లోనే కానీ, మన దేశంలో మనుష్యులలో పెరగలేదు ఎంతో చదువుకుని, సంస్కార ముందనుకొన్న కుటుంబాలలో కూడా మనుష్యుల మధ్య సామరస్యము ఉండటంలేదు

నాగరికతా, సంస్కారము, విద్య, ఈ మూడూ ఎక్కువయినకొద్దీ మనస్సు ప్రతి చిన్న విషయానికి బాధపడటం జరుగుతుంది అసలు ఆరోగ్యకరమైన వాతావరణ మన్నది ఉండటం చాలా కష్టం భార్యలను బాధపెట్టటంలోనూ, కోడళ్లను విరసనగా చూడటంలోనూ, విద్యావంతుల్లోనూ, విద్యాహీనుల్లోనూ కూడా భేదం ఉండటంలేదు


సాధారణంగా పెళ్లికాని పిల్లలకు, తల్లిదండ్రులకు వచ్చే కలతలు, ఆర్థిక సంబంధమైన వాటి కంటే, నైతిక సంబంధాలవద్ద వస్తూ ఉంటాయి మాటవరుసకు, వయసొచ్చిన పిల్లలకు, కాలమాన పరిస్థితులనుబట్టి షోగ్గా ఉండాలని ఉండటం సహజం అందులోనూ, ఈ యుగంలో కూడా వీధిలో తిరగకూడదు, మొగవాళ్లతో మాట్లాడకూడదు, సన్నని బట్ట కట్టకూడదు, అని పాత కాలపు భావాలను రుద్దకూడదు. కాలం మారుతున్నప్పుడు దానితోపాటు పెద్దవాళ్ల మనస్సులు మార్చుకోటానికి ప్రయత్నించాలి ఈ అర్థంలేని చాదస్తాలవల్ల చిన్నవాళ్లకి మనస్సు విరిగిపోతుంది అసలు పిల్లల మనస్తత్వం తెలియని తలిదండ్రులు చాలా అరుదుగా ఉంటారు, కురి తెలిసి తెగువరకు విషయం లాగటం భావ్యంకాదు అంటే పిల్ల లెలా చేసినా ఊరుకోమనా అభిప్రాయం అంటారేమో కానీ చెప్పే విధానంలోనూ, వారిని దండించే స్వభావాల్లోనూ కూడా పెద్దవాళ్ల కొంత కాళ పోతే, కొంతేనా మార్పు తెచ్చుకోవాలి పిల్లల మనస్తత్వమును గ్రహించలేని తలిదండ్రులు, వాళ్లని నిర్బంధించటం వెర్రితన మనిపించుకొంటుంది కాలానికి ఎదురీదాలని ప్రయత్నిస్తే కలిగే ప్రయత్నాలే ఆత్మహత్యలు ఈ ఘోర పరిణామము జరుగకుండా చూడాలంటే కాలమాన పరిస్థితులన్బట్టి పిల్లలతో జీవిత సమస్యలను, విధానాలను చర్చించి ఆదర్శ కుటుంబముగా రూపొందించుకోటానికి ప్రయత్నించాలి

ఇక మనోబలహీనతకు రెండో కారణం 'న్యాయసమ్మతం' కాని ప్రేమకలాపాలు తాత్కాలికమైన ఆవేశాన్ని ప్రేమ అని అనుకోటం నేటి యువతీ యువకులలోని పెద్ద లోపము

భారతదేశంలోనే కాదు, యావత్ప్రపంచంలోనూ, నీతి నియమాల ఎల్లలు ఒక్కలాగానే ఉంటాయి "ఇదే ఫారిన్‌లో నయితేనా" అంటూ నీతులు మాట్లాడడంవల్ల వచ్చే లాభం ఏమీ ఉండదు ప్రేమికుల మధ్య వివాహాలకు సామాన్యంగా రెండు వైపులవారికి అభ్యంతరాలు ఉంటవి. దీనికి తోడు ప్రకృతి ఎప్పుడూ స్త్రీకి వ్యతిరేకంగా ఉంటుంది దీని ఫలితం సంఘ బహిష్కరణ దీనిని ఎదుర్కోలేక ఆత్మహత్యకు దారితీస్తారు ముఖ్యమైనది స్త్రీ హృదయం చాల మృదులమైనది ఏమాత్రం కష్టం దానికి తగిలినా ఓర్చుకోలేదు దీనికి తోడు ఇప్పటి వరకట్నాలు, కులగోత్రాల బెడద; అవసరంలేని ఆచారాలవల్ల, ఆశలవల్ల, ఫలితాలు మంచికంటే చెడే ఎక్కువగా ఉంటాయని ఎంతమంది గ్రహించగలరు ? తరానికి తరానికి మధ్య భేదం ఉంటుంది కాదనలేము. కానీ ఈ భేదం అగాధాలను సృష్టించేంత ఘోరముగా ఉండకూడదు

అసలు కుటుంబశాంతికి, అశాంతికి స్త్రీయే మూలకారణము ఈ పరిస్థితులలో స్త్రీ ఎంత జాగ్రత్తగా ఉండాలో ఆలోచించండి మన ప్రభుత్వపు లెక్కల ప్రకారం ఏడూ—పన్నెండూ వయసులోపువారి కంటే, పదిహేడూ, ఇరవై వయస్సు లోపువారిలో మొగపిల్లలు 14 మంది అయితే ఆడపిల్లలు 17 మంది ఈ ఘోరం తలపెడుతున్నారట అంటే పెరిగే వయస్సులో మనస్సులు అతి మృదులంగా ఉంటాయి అప్పుడు మనస్సు ఉన్నతస్థితికి రావాలంటే పరిసర ప్రాంతాలు, తలిదండ్రులు బాధ్యులవుతారు కాబట్టి పరస్పరం అర్థంచేసుకుంటూ కాలాన్నిబట్టి పెద్దవాళ్లు మారుతూఉంటే మనోబలహీనత తగ్గటానికి అవకాశం ఉంటుంది

(ఈ వ్యాసంలోని కొన్ని వివరాలు 'ది క్రైమ్ ఇన్ ఇండియా' పుస్తకంలోవివి) ★



వనితా వాణి

బంధువులూ-బంధాలూ

ఈ వ్యాసంవల్ల ఉపయోగ మేమిటో ?! బంధువులు ఎన్ని రకాలో ఏవిధంగా ఉంటారో చెప్పారు ఈమాత్రం తెలుసుకోవాలంటే ఈ వ్యాసం అక్కర్లేదు లోకజ్ఞానం చాలు ! చదువురానివారికి కూడా తెలుస్తుంది బంధువులు ఎంత విచిత్రంగా ప్రవర్తించినా తదనుగుణ్యంగా ప్రవర్తించటము వారికి కూడ తెలుసు కాదంటారా ? లేక ఇందిరగారి ఉద్దేశ్యము చదువుకున్నవాళ్లకు తెలీదనా !? ... అయ్యుండొచ్చు

రాధాశాయి (గుంటూరు)

* * *

'అన్నయ్యా' అని గోముగా పిలిస్తే 'చెల్లాయ్' అని గారాబంగా చూస్తారు అన్నమాట నాకెంతో నచ్చింది

కుమారి మాధురీ (గుంటూరు)

* * *

నిజానికి బంధువులలో కంటే స్నేహితులలోనే బాంధవ్యం ఎక్కువ మేనరికం అన్నివిధాలా బాంధవ్యాన్ని ఇనుమడింప చేయదు చాలామటుకు బంధువులు మన ధనాన్ని ప్రేమిస్తారు. స్నేహితులు మన బాంధవ్యాన్ని ప్రేమిస్తారు

ఇ ఉషాహేమచందర్ (హైదరాబాద్)

* * *

బంధువులు ఉన్నప్పుడు వస్తారు మన ఇంట కొంచెము ఇబ్బందిగా ఉన్నప్పుడు ఆదుకొనేవారెవరు ? స్నేహితులు బంధువుల్లో కూడా కొంచెము ఆదుకొనేవా రున్నారు ఈ రోజులలో బంధువులకన్నా స్నేహం మంచిదని నా నమ్మకము

— కుమారి రాజేశ్వరి (ఏలూరు)

సభ్యత

రచయిత్రిగారు పురుషులను దూషించటమే లక్ష్యముగా పెట్టుకొన్నట్టున్నది. పురుషుల అసభ్యతా ప్రవర్తనకు స్త్రీలు ఎన్నో విధాలుగా లోనవుతున్నారా ! అసమంజసము సభ్యత ఒక పురుషులలోనే లోపించలేదు స్త్రీలలోని అసభ్యతా ప్రవర్తన రచయిత్రిగారు దృష్టిలో పెట్టుకోలేదు రచనలో నిండుదనము లేదు — మన్నించాలి

దేవి ప్రభాకరరెడ్డి (హైదరాబాదు)

* * *

ఈ మధ్య వనితాలోకంలోని వ్యాసాలన్నీ ఇలాగే ఉంటున్నాయి సభ్యత, అసభ్యత, మంచీ, చెడూ, స్త్రీ పురుషులకు కూడా ఉంటాయని రచయిత్రులు గ్రహించలే దనుకొంటాను. కేవలం పురుషులను విమర్శించడానికే ఈ వనితాలోకం ప్రవేశ పెట్టినట్లున్నది విమర్శనాదృష్టితో కాక, వనితాలోకానికి ఎక్కువగా ఉపయోగపడునట్లు వ్యాసాలను అందజేసి వార పత్రిక పేజీలను సద్వినియోగం చేస్తారని ఆశిస్తున్నాను

శ్రీమతి ఎస్ సీతాదేవి (అమలాపురం)

* * *

నాగరికత కలవారే సభ్యతను గుర్తించకపోవుట చాల శోచనీయం. మానవులకు సభ్యత కూడా ప్రవర్తనను తెలియపర్చును

ఉదయగిరి నాగ సుగుణావతి (బందరు)

* * *

రచయిత్రిగారి ఉద్దేశము ఏమిటో తెలియదు కాని, కేవలం పేరుకోసం ఒక వ్యాసం వ్రాసి అందించినట్లు కన్పించుచున్నది వ్యాసం చాల అసహజంగాను, పురుషులను కించపరుచున్నట్లుగాను వ్రాసినట్లున్నది.

వై వి రత్నం (హైదరాబాదు)

* * *

అసభ్యతకు స్త్రీ, పురుషులని, చదువుకున్నవారు, చదువులేనివారు అనే భేదముండదని నా అభిప్రాయము అది వారి మనస్తత్వములపై ఆధారపడి ఉంటుంది అసభ్యత, అసూయ ఆడవారిలోనే ఎక్కువ ఉంటాయని నా అభిప్రాయము నేనూ స్త్రీనే ఇట్లా వ్రాస్తున్నానని స్త్రీలంతా నామీద దండయాత్రకు బయలుదేరవద్దు

సభ్యతకు ధనవంతులు — బీదవారని, స్త్రీ— పురుషులని, చదువుకున్నవారు — చదువులేనివారని భేదముండదని నా అభిప్రాయము అందరూ నాలాగా చేతులు కాలిన తరువాత ఆకులు తీసుకొనక, స్నేహము చేయుట మొదలుపెట్టినప్పుడే వాళ్లు ఎలాంటివాళ్లో ఆలోచించి స్నేహము చెయ్యండని మనవి

కస్తూరి (బెజవాడ)

చదువుకున్నవారికేనా గర్వం ?

"చదువుకున్నవారికే గర్వం" అంటే ఎవ్వరూ కూడ ఒప్పుకోరు ఎందుచేతనంటే ఒక స్త్రీగాని, పురుషుడుగాని చదువుకోకపోయినా ధనవంతులు కావచ్చు వారి ధనానికి వాళ్లు గర్వపడవచ్చు అది లోకసహజం. ఒకామెని స్నేహితురాలు ఉద్దేశించి "నీ అంత అందగత్తె లేదంటే" ఆమె ముఖంలో గర్వ లక్షణాలు "ఆటోమేటిక్" గా తాండవమాడుతాయి. గర్వం అనేది అసంకల్పిత ప్రతీకార చర్య లాంటిది గర్వానికి, చదువుకు ముడిపెట్టటం శోచనీయం. కాబట్టి గర్వం అనేది చదువుకున్న వాళ్లకే కాదు; అన్ని తెగలవారికి ఉంది

కుమారి వసుధ (గుంటూరు)

* * *

"గర్వం అనేది చదువుకున్నవారికే ఉంటుందని నేను మొన్నను ఒక ఆవిడ అనగా విన్నాను మా బంధువులింట్లో పుట్టినరోజు అయింది నన్ను "వెళ్లి మనవాళ్లందరిని పిలువు" అన్నారు నేను వెళ్లడానికి తల నొప్పిగా ఉందన్నాను దానికి వాళ్లే మనుకున్నారో. మర్నాడు మా అమ్మవాళ్లు వెళ్తే "మీ అమ్మాయికి .... ఏమి గర్వం" అన్నారుట

వి గణేశ్వరమ్మ (పెదమేడపల్లి)

* * *

మన సమాజంలో అనేక చెడు ప్రవర్తనలున్నాయి వాటిని మనము ఇప్పుడిప్పుడే సక్రమంగా, నాగరికతాయుక్తంగా సరిదిద్దుకుంటున్నాము అటువంటి పరిస్థితులలో స్త్రీ విద్య ఒకటి నేడుకూడా మన సమాజంలో అతి తక్కువ మంది విద్యాధికులైన స్త్రీలు కన్పిస్తారు. గర్వం అనేది మానవ స్వభావం. అందులో కొందరు మాటలలోనూ, కొందరు చేతలలోనూ గర్వాన్ని ప్రదర్శిస్తూంటారు చదువుకున్న స్త్రీలే గర్వం కల్గియుంటారని, చదువుకోని స్త్రీలు అమాయికులు అని అపోహ పడటం సమంజసం కాదు.

మొన్నటిసారి వనితాలోకంలో ఎన్ లక్ష్మిగారు వ్రాసిన "చదువుకున్నవారికే గర్వమా !" వ్యాసం చాలా బాగుంది రచయిత్రి మన సమాజంలోని ఒక లోటును ఎత్తి చూపించారు ఇది చదివిన తర్వాత మన సోదరీమణులు, పూర్తి స్వభావం గ్రహించకుండా ఎదుటివారికి "గర్వం" అనే బిరుదు తగిలించరని తలుస్తా.

శ్రీమతి వరివెల చంద్రమతి (పాలకొల్లు)

భార్యలు బానిసలా?

పత్రికకు విమర్శ వ్రాయడమంటే డబ్బులు వేస్టు, టైము వేస్టు అనుకునే మాకు "భార్యలు భానిసలా" అన్న వ్యాసం మమ్ములను చలింప చేసింది దీన్ని గూర్చి రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి హాస్టల్లో (వరంగల్) తర్జనభర్జనలు జరిగి, వనితా వాణి స్త్రీలకే పరిమితమని మా విమర్శలు హాస్టలు రూముల్లోనే ఉండిపోయినవి ఇ రాజేంద్ర బాబు జడుసూ వ్రాసిన ఉత్తరం మాకు మార్గదర్శకమైంది

వనితావాణిలో ప్రచురితమవుతున్న వ్యాసాల్లో ఎక్కువగా తనను గూర్చి తాను పొగడుకోవటయే జరుగుతోంది సంఘంలో ఏదేని సంఘటన జరిగితే తనకు కల్పించుకుని వ్యాసాలు వ్రాయటం జరుగుతోంది 'సిటీలో సినిమాలు' వ్యాసం చూచి, ఇది కూడ వనితావాణికి సంబంధించిన వ్యాసమేనా అని నవ్వొచ్చింది

తర్వాత "భార్యలు బానిసలా" వ్యాసాలు కూడా వచ్చినాయి అవకాశం ఇస్తే సద్వినియోగం చేసుకోలేని ఈ నవనాగరిక నారీమణులకు ప్రత్యేక హక్కులు ఎంతవరకు ఉపయోగపడుతున్నవో తెలుస్తూనే ఉంది కుమారి అయ్యగారి సూర్యకాంతం చెప్పినట్లు ఈ శీర్షికను మారిస్తే బాగుంటుంది మార్పు ఏమిటంటే మగవారికి కూడ జవాబు

చెప్పుకునే అవకాశం; అలా ఇస్తే నిజం బయట పడుతుంది లవసరమైన విషయాలు పాఠకులు పాటించవచ్చు మేము వనితావాణికి విమర్శ వ్రాయాలంటే మేము ఆడవాళ్లమై పోవలసి వస్తుంది ఈ ఇబ్బంది త్వరగా తీసివేస్తారని అభి ప్రాయ పడుతున్నాము

కొర్రపాటి హెచ్ ఆర్, గోవర్ధనరావు ఆర్, రాధాకృష్ణమూర్తి ఎన్, శ్యామలరావు వై; రామయ్య జి —రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి హాస్టలు,(వరంగల్)

*　　　*　　　*

ఈమధ్య అంటే 3, 4 వారాలుగా ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని వనితాలోకం శీర్షిక క్రింద ప్రచురిత మవుతున్న వ్యాసాలను చూస్తుంటే వద్యాలో ఏడవాలో తెలియకుండా ఉన్నది

లేకపోతే ఏమిటి చెప్పండి ఈ వ్యాసాలు— 'సిటీలో సినిమాలు, భార్యలు బానిసలా, చదువు కున్నవారికేనా గర్వం' ఇవి సమస్యలేనా ?

రానురాను వనితలు 'వనితాలోకం' యొక్క ముఖ్యోద్దేశాన్ని విస్మరిస్తున్నారు వనితాలోకంలోని వ్యాసాలు వనితల లోపాలను సవరించుకునేవిగా మరియు వారి నిత్య జీవితంలో తోడ్పడి ఎంతో ఉపయోగకరమైనవిగా ఉండాలి కాని ఈ సదవ కాశాన్ని చాలామంది వనితలు సద్వినియోగం చేసు కొనలేక పోతున్నారు కేవలం స్వానుభవాలైనటు వంటి కొన్ని సంఘటనలను దృష్టిలో ఉంచు కొనడం ద్వారా వారు వ్యాస లక్ష్యాన్ని అనుకున్న విధంగా సంపూర్ణంగా ప్రతిబింబించలేక పోతున్నారు

వ్యాస స్వరూపానికి సంపూర్ణత సిద్ధింప వేయుటకై అడుగడుగునా అసహజమైన సంఘట నలను చిత్రించి తద్వారా పాఠకుల విమర్శలకు గురి అవుతున్నారు

కుమారి వీణ (సూర్యాపేట)

★



చదువుల్రావు


రక్షణ నిధికి నేను నా గాజులు ఇస్తున్నాను
నేను నా నెక్లెస్ ఇస్తున్నాను
అదుగో చదువుల్రావుగారు ఇటు వస్తున్నారు ఆయన్ని మనకాలేజీ నించి యుద్ధంలోకి పంపిద్దాం
వెళ్తారుట. ఆయనదగ్గర రక్షణ నిధికి ఏదైనా తీసుకుందాం
సరే ఐతే కళ్ళజోడు తీసేస్తే ఆయనకి కళ్ళుసరిగ్గా కనిపించవన్నారు అందుకని ఆయన కళ్ళజోడు తీసుకుని అది వేలం వేద్దాం మనకి ఆయ నగోడు తప్పుతుంది
అప్పుడే ఎన్.సి.సి. పెరేడ్ నించి వస్తూ
ఎంతమాటంటుంది ఈవిడగారి పనిపట్టాలి
చూడండి, రక్షణనిధికి నేను నూరు రూపాయలు, వీడు నిస్తున్న కథకి వచ్చిన 60 రూ॥లు వాడు తనకి కాలేజీ నించి వచ్చే స్కాలర్ షిప్ డబ్బు ఇస్తున్నాం మీరే మిస్తారు?
నేను నా ఉంగరాలు ఇస్తే
కాస్త రక్తదానం కూడా చేయండి
సత్యమూర్తి



టినోపాల్ యిచ్చే మెరుగు

మీ దుస్తులకి టినోపాల్ యిచ్చే మెరుగును పెట్టండి— కళ్లు మిరుమిట్లు గొలిపే అదనపు తెల్లదనం ఒక్క టినోపాల్ మాత్రమే మీ తెల్లని దుస్తులకు నిజంగా తళతళలాడేలా చేస్తుంది.

ఇంకా, టినోపాల్ ఎంతో పొదుపు కూడ.

టినోపాల్ యిచ్చే మెరుగును పెట్టుకొనుటకు మీకు కాలము లేక డబ్బు ఏమీ ఎక్కువ ఖర్చు కాదు. టీ చెంచాలో నాలుగోవంతు టినోపాల్ ఒక బాల్చీడు దుస్తులను తెల్లగా చేస్తుంది.

జ్ఞాపకముంచుకోండి -


కొంచెము
టినోపాల్
తెల్లని దుస్తులను అన్నిటికన్న
తెల్లగా చేయును


టినోపాల్ జె. ఆర్. గెయిగీ, ఎస్. ఏ. బాసిల్, స్విట్జర్లెండ్ వారి రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కు.

ఉత్పత్తిదారులు :
సుహృద్ గైగి లిమిటెడ్ వడి వాడి, బరోడా

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్ట్ బాక్స్ 965, బొంబాయి-1 బి.ఆర్.

TEL SISTA'S SG 1724





అంతా పత్రికకోసరం!

అఖిల భారత ప్రఖ్యాతి గాంచిన
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ఇప్పుడు, అంటే
ఈ వారం పత్రిక నాకు దొరకలేదు
అందుకని
ఉమ వాళ్ళ నడిగాను
'ఊరకే వస్తుందా, దానికీ నీకూ
ఋణముండాలి, అంత
ఋాతుణంగా చూస్తావేం, పావలా
యిస్తే
ఎక్కడైనా, ఎప్పుడైనా
వీలాగైనా వస్తుందిగా' అన్నది.
ఐనా మరలా
ఒక్కసారి
ఓపిగ్గా బ్రతిమాలాను.
ఔరా! వాళ్లింట్లో
అందరూ ఏకగ్రీవంగా పత్రిక
యివ్వము పొమ్మన్నారు.
ఆః! ఏమిటీ! దారుణం అనుకొని
కన్నీళ్లు కార్చి, వాళ్ళతో యిక
ఎప్పుడూ మాట్లాడనని
ఖండితముగ చెప్పి, యింటి కెళ్లాను
గజ్జలు కట్టుకొని ప్రక్కింటి అరవ
బామ్మగారి దమయంతి
ఘల్లు ఘల్లున డ్యాన్సు చేస్తోంది
బంకా బాగా చెయ్యాలి.
చ,
ఛ, అంటూ వాళ్ళ బామ్మ దమయంతి
జడ పట్టుకొని లాగి
ఝడిపించింది. ఆమె మాటలు
— విని వినంగానే,
టపటప రాలుతున్న నా కన్నీళ్లు
ఠక్కున్న ఆగిపోయినవి.
డక్కను స్వీట్సు పంచిపెట్టి,
ఢక్కీ వాయిస్తూ కూర్చున్నాడు
మా తమ్ముడు బలరామ్
'ణంగనాచీ ఎందుకురా యేడుపూ!'
అంది బామ్మ నన్ను చూసి.
'తక ధిం, తక ధిం,
థకిట, థకిట తోం' అంటూ
దమయంతి మళ్లీ నాట్యం మొద
లెట్టింది
ధన ధన మని రెండు దెబ్బ లేసింది
బామ్మ
నన్ను చూసి దమయంతి కళ్లునీళ్ళతో
నిండినవి.
'పర్వాలేదు, ఏడ్వకు' అంది అమ్మ
ఫక్కున నవ్వింది చెల్లాయి,
వెక్కిరింపుగా
బలరామ్ మాత్రం
భలే ఎగిరెగిరి గంతులేశాడు.
అంతలో
మధూ అన్నయ్య పత్రిక చేత్తో
పట్టుకొని వచ్చాడు
యముడులా నాన్న లేచి
రయమున పత్రిక లాక్కొన్నాడు.
లక్ష్మి అక్కయ్య తన కిమ్మనె.
వణుకుతూ మా తాత
శరభయ్య వచ్చి ఆశగా చూస్తూ
నిలిచె
షణ్ముగం కావాలనె తనకు
సరస్వతక్కయ్య, 'నాకు నాకు'
అంటూ వచ్చె.
హామ్మయ్యో, ఇక నాకు దొరుకుట
కల్లయే ననుకొంటి.
'ఖవంమయ్యో పావలా'యని వగచె
మా అన్నయ్య ★

యం. నందమ్మ (కర్నూలు)





ఆకాశంలో తొలకరి మబ్బులు తొంగిచూస్తున్నాయి. చల్లగా మెల్లగా సాగిపోతున్న పిల్లగాలి మల్లె, మాలతుల పరిమళాన్ని క్రమం తప్పక ఇంటింట పంచుకుపోతున్నది. దూరాన రేడియో తీయగా, హాయిగా పాడుతున్నది. వీధులలో విద్యుద్దీపాల వరుసలు తీరి బారులుగా కూర్చిన ముత్యాల తోరణాలలా మెరిసిపోతున్నాయి.

చక్కని పరిసరాలు, ఆనందకరమైన ప్రకృతి ఆకాశంలో మబ్బులతో దోబూచులాడే జాబిల్లి ఇవన్నీ కలిసి కూడా డాబా గోడ కానుకొని తదేకదీక్షతో దేని కోసమో ఎదురు చూస్తున్న రాధ మనోభావాలని కదల్చలేక సిగ్గుతో తల వొంచాయి.

జ్ఞాపకాల పుటలలో, కాలంతో కలసి పయనించి, చివికి— జీర్ణించిన పంక్తులలో, అక్షరాలను ఆత్రతగా ఏరుకొంటున్నది రాధ, కన్ను చెమర్చ, మనసు వోదార్చమాటలకోసం. నేడు శూన్యమయితే, నిన్న తలచి సంతోషించు; రేపుకోసం నిరీక్షించు అంటారు ఆశావాదులు నేడు, నిన్న, రేపులలో భేదమే లేకుంటే, అన్నీ కలసి సమిష్టిగా ఎదురుదెబ్బతిస్తే తట్టుకొనే మార్గం ఏమిటి ? వీటినుండి తప్పుకొన గలవారు ఎంతమంది ?

[illegible]

కారణ కార్యాల నూహించి అనవసరంగా నువ్వు బాధపడ్తావు, ఇతరులను బాధపెడ్తావు" అంటుంది అమ్మ.

బాధపడడం, సుఖించడం అన్నవి మనుష్యుల మనస్తత్వాలపై ఆధారపడి ఉంటాయి ఎంతటి కష్టాలలోనైనా మనసు పరికట్టి, చిరునవ్వు నవ్వగల్గేవారు లేకపోలేదు అలాగే ఏ చిన్నతాకిడికి తట్టుకోలేక, చిగురాకులా అల్లల్లాడిపోయేవారు కోకొల్లలు. కష్టాలు అన్నదానికి నిర్వచనం చెప్పబోవడం అంత సులువైన పనికాదు ఒకరి దృష్టిలో వేదనగా పరిణమించిం దింకొకరికి అల్ప విషయంగా తోచవచ్చు. నిరుపేద తినేందుకు తిండి, ఉండేందుకు ఇల్లు లేక కష్టపడుతూంటే, ధనవంతుడు తన ధనాన్ని ఖర్చుపెట్టే దారి తోచక బాధపడుతాడు

ఇంక చిన్నపిల్లల వేదనలు పెద్దలకినవ్వు పుట్టిస్తూ ఉంటాయి వారి బుద్ధికి అందలి ప్రతిచిన్న కదలికా వారికి సమస్యే ఎన్నో తీరని సందేహాలతో బాధపడుతుంటారు అమ్మనో, అమ్మమ్మనో వేధించి, జవాబు పొందేవరకు వారికి తోచదు

అది వేసవికాలం రాధ, అమ్మమ్మ ఒడిలో తల ఉంచి ఆకాశంవైపు చూస్తున్నది

"డాబాపై కూడ గాలన్నమాటలేదు ఏం ఎండలు, ఏం ఎండలు" అంటూ అమ్మమ్మ విసనకర్ర అందుకుంది

"ఉండమ్మమ్మా! కొంచె సేపు విసరకు" అన్నది రాధ

"ఏం ఉక్కగా లేదుటే" అని ప్రశ్నించింది అమ్మమ్మ ఆశ్చర్యంగా అమ్మమ్మమాట రాధకి విన్పించలేదు ఆ మేఘం లేడిలా ఎంత చక్కగా ఉంది కొమ్ములూ, తలా, తోకా, కాళ్ళు, అచ్చు నిన్న సర్కసులో చూసిన లేడిలా ఉంది అలా తొందరగా ఎందుకు పారిపోతున్నది? వెనకనుంచి పులి వస్తున్నదా? లేదు చెవులపిల్లి వస్తున్నది అదీ పరుగెడుతున్నది ఎందుకో !

"అమ్మమ్మా !"

"ఏం రాధా?"

"మేఘాలన్నీ ఎక్కడికి పోతున్నాయి ?

"దేవుడి దగ్గరకమ్మా ! దేవుడు వాటినన్నింటిని కూడబెట్టి మనకి వర్షం ఇస్తాడు"

"మనమే ఎందుకు కూడబెట్టుకోకూడదు అమ్మమ్మా ! చక్కగా నా బుల్లి పెట్టెనిండా పోసుకొని ఆడుకొందును కదా!"

"ఆ మేఘాలు మనకి అందవమ్మా అవి అలా దూరంగా మనల్ని ఊరిస్తూ ఆకాశంమీద పరుగులు తీస్తాయి; దగ్గరికి వస్తే అంతా ఆవిరి, పొగ, ఏముంటుంది అందులో!"

ఆనాడు అందని మేఘాల గురించి బాధ పడింది రాధ ఒక్క మేఘాలే కాక జీవితంలో దూరంనుంచి ఊరించి అందీ అందకుండా తప్పుకుపోయేవి అనేకం ఉంటాయని ఆమెకి తెలియదు

* * *

సుబ్బయ్య ఇంటిలోంచి హార్మోనియము "సరిమాగరి" అంటున్నది వంకబింగురు కంఠంతో "లంబోదర" అంటున్నది ఏమాత్రం సంగీత పరిచయమున్న వాళ్ళయినా, ఆ అపస్వరం, ఆ గొంతూ, వినలేక చెవులు మూసుకోవలసినదే సుబ్బయ్య మాత్రం తన కూతురి పాట విని పొంగిపోతాడు

"అమ్మా ! నాకు సంగీతం నేర్పించవో" రాధ

ప్రాధేయపడేది తల్లిని. ఆరోజు చిన్న వయస్సులోకూడ తన కోర్కె తీరేది కాదేమో అన్న సంశయమే ఆమెను తల్లిదగ్గర ప్రాధేయపడేలా చేసింది రాధకి తమ సంసారంగురించి కొంతవరకు తెలుసు తండ్రికి వచ్చే కొద్దిపాటి జీతంతో సంసారం గడవాలి తల్లి ఎంతకష్టపడుతున్నా ఆవెలితి కనిపిస్తూనే ఉండేది పండగలకి తోటిపిల్లలు కొత్తపరికిణీలు 'ఫ్రాకులు' తొడుక్కొని తిరుగుతూంటే, ఇంటిలో ఉతికిన పరికిణీ కట్టుకుని "నాదీ కొత్తదే" అని దబాయించేది తోటిపిల్లలను. రామనాథంగారి సంసారంగురించి ఆ చుట్టుప్రక్కల అందరికీ తెలుసు. రాధమాటలకి తోటిపిల్లలు పగలబడినవ్వి ఇప్పుడే దర్జీదగ్గరనుంచి మీనాన్న తెచ్చాడుకదూ ! అనేవారు ఆటలు మాని కళ్ళనీళ్ళతో రాధ ఇంటికి తిరిగి వచ్చేది

"అమ్మా! ఏమంటావమ్మా !" రాధ ప్రశ్నించింది

"అలాగేనమ్మా ! వచ్చేనెలనుంచి నేర్చుకొందువుగాని" అన్నది తల్లి ఆ వచ్చేనెల ఎప్పటికి ఈ జన్మలో రాదని రాధతల్లికి తెలుసు

చిన్నారి రాధమాత్రం తాను వచ్చేనెలనుంచి సంగీతం నేర్చుకుంటానని తన నేస్తురాళ్ళకి చెప్పింది అంతా మరొకసారి గుసగుసలాడేవారు ఈసారి రాధ కళ్ల నీళ్ళు నింపుకోలేదు "నేర్చుకొన్నప్పుడు చూస్తారుగా" అంది ఉక్రోషంతో

* * *

పెళ్లిపీటలమీదున్న కూతుర్ని, అల్లుణ్ణి చూసి కళ్లొత్తుకున్నారు రామనాథం దంపతులు

"నువ్వు అదృష్టవంతురాలివి రాధా !" అన్నది తల్లి

"నీ మొగుడు దేవుడిలాటివాడమ్మా" అన్నాడు తండ్రి

"చదువుకున్న కుర్రాళ్లంతా ఇలా కట్నాలు తీసుకోమంటే!" అనుకొన్నారు అమ్మలక్కలు అయ్యలు

"అల్లుడేం చదువుతున్నాడమ్మా ?" ప్రశ్నించిందో ముత్తయిదువు

"ఇంటరు పాసయ్యాడు డాక్టరు చదువుతాడుట" అన్నది రాధతల్లి గర్వంగా

ఒక్కక్షణం తల పైకెత్తి చూసింది రాధ "నిజంగానా" అన్నట్లు

"మరేమనుకొన్నావు" కళ్లతోనే జవాబు చెప్పాడు పెళ్లికొడుకు

రాధ మనసు ఆనందంతో నిండిపోయింది డాక్టర్లంటే అందరిలాటివారు కారని రాధకి చిన్నతనంనుంచి ఓ అభిప్రాయం

ఆపత్సమయాలలో వాళ్ళు దేవుళ్లలా కన్పిస్తారు అందరికీ డబ్బుంటుందా వైద్యం చేయించుకోను? డాక్టరు నిర్దయుడైతే ఎంతోమంది పేదలు తమ ఆత్మీయుల్ని కోల్పోవలసివస్తుంది తన రాజా అలాటివాడుకాడు అతను ఉచితంగా మందులిస్తాడు తాను రోగులకి సేవచేస్తూ అతనికి సహాయపడుతుంది తనకి చదువే ఉంటే

"ఒదినా, నువ్వు ఏం చదువుకొన్నావు?" మరదలుపిల్ల ప్రశ్న రాధ సిగ్గుతో బుర్రవంచుకొంది

"అన్నయ్య నిన్ను చదివిస్తాడుట అమ్మతో చెప్పున్నాడు"

"అంత అదృష్టమా" అనుకొంది రాధ తనలో,

* * *

"చదివిస్తా [illegible] చదువుకొంటానన్నారుగా" తిరిగి ప్రశ్నించింది రాధ.

"నిజమే అనుకొన్నాను కాని, నాన్న ఒప్పుకోవటం లేదు దూరం పోవద్దంటుంది అమ్మ ఏం చెయ్యడం ? పోనిద్దూ నాముట్టుకి ఏదైనా ఒకటే, రాణించగల్గితే దేనిలోనయినా రాణించవచ్చు ఇంతకీ నీ కే పట్టింపులేదుకదా ?" అన్నాడు రాజా

"నాకేం పట్టింపు ఉంటుంది." అన్నది రాధ

"ఏమో డాక్టరుగారి భార్యనవాలని ఉందేమో అని" అన్నాడు నవ్వుతూ.

నిజానికి తను అనుకొన్నట్లు జరుగకపోయేసరికి బాధపడింది రాధ కాని తన మనోభావాలను మనసులోనే నిల్పుకొనే అలవాటు రాధకు ఉగ్గుపాలతో పుట్టింది ఏ విషయంలోను వెలిబుచ్చకపోవడమే రాధ ప్రత్యేకత

ఆ వెనుక రెండేళ్లనాడు, పరీక్షకి వెళ్లవద్దని అత్తగారు అన్నప్పుడుకూడ రాధ నోరెత్తలేదు

"చదువు చెప్పించావు బాగానేఉంది కాని, ఈ సమయంలో దానిని పరీక్షకి పంపడమేమిటిరా ? ఎవరేనా వింటే నవ్విపోగలరు ఏదో [illegible] ఎప్పి నేడో, రేపో పుడతాడ[illegible] తీసుకువెళ్తానంటూంటే" అన్నది రాధ అత్తగారు

"అత్తయ్యా—మాటే కానిద్దురూ ఇప్పుడు మించిపోయిందేముంది చదివిన చదువు ఉత్తినే పోదు. పరీక్ష వ్రాసయ్యే యోగముంటే ఇంకోసారు వ్రాస్తా" అన్నది రాధ నిర్లిప్తంగా

* * *



"చూడమ్మా రాధా ! పాప ఎంత [illegible]" అన్నది తల్లి,

రాధ [illegible]

"అబ్బాయా ! అమ్మాయా [illegible]" ప్రశ్నించింది

"అమ్మాయే ! ఏ పిల్ల [illegible] చులకనపడింది" అన్నది [illegible]

నిజానికి ఏ పిల్లయినా తల్లి [illegible] లోనూ ప్రథమ సంతానం కూతురు [illegible] ఆలోచించరు అందంగా, ఆరోగ్యంగా [illegible] చాలు

కాని, రాధ విషయంలో అలాకాదు [illegible] కాబోతున్నాదని [illegible] పుడ్తాడనుకొనేది. [illegible] కూడావేసేది మరికొన్ని నెలల్లో పుట్టబోయే [illegible] రూపురేఖలు తల్చుకు మురిసిపోయింది. తన [illegible] అన్నీ తారుమారు ఆయ్యాయని తెలిసి నిట్టూర్చింది రాధ

నామకరణం చేస్తూ [illegible] కొడుక్కి [illegible] పెట్టేది రాధా" అన్నాడు [illegible] కొంటెగా

రాధ కోపంగా [illegible] సర్దుకొంది

* *

రాధ నలుగురు [illegible] అంది పెద్ద కూతురు మాధవికి [illegible] తర్వాతవాడు రవి రవికి, బాబుకి మూడేళ్లు తేడా [illegible] ముద్దుల పట్టి సీత

సాయంకాలం అయిదుగంటలకి రాజా [illegible] కాలేజీనుండి ఇంటికొచ్చేసరికి, ఇంట్లో [illegible] సరిగమలు పల్కుతున్నది ఏమిటో విశేషం అని గదిలోకి తొంగిచూశాడు రాజా ఒక చాపమీద రాధని, ఎదురుగా పది పన్నెండేళ్ళ వయస్సులో ఉన్న మాధవ వ్యక్తి కన్పించారు.

వెనుకనుంచి కాఫీకప్పుతో వచ్చిన రాధ రాజా [illegible] చనలని ఆపుచేసింది

"మాధవి సరదా పడుతూంటే రామయ్యగార్ని పిలిపించాను

"ఏదో చిన్నపిల్ల నేర్చుకుంటుంది ఇంతకీ మహా ఎంత అయిపోతుంది కాబట్టి, నెలకి పదిరూపాయలిస్తే చాలన్నారు ఆయన వయొలినుకూడా ప్రస్తుతం కొనక్కరలేదుట. తనది తెస్తానన్నారు" అన్నది

"మంచి పనే చేశావు ఈ రోజుల్లో ఆడపిల్లలకి చదువు, పాటలన్నీ ఉండవలసిందే" అన్నాడు రాజా.

అయిదారు నెలలు గడచిపోయాయి ఆ రోజు సాయంకాలం రామయ్యగారు కొంచెము ఆలస్యంగా వచ్చారు మాధవి ఏ సందునుంచో చల్లగా జారుకుంది ఆటలకి

"అమ్మా మాధవీ!" అని పిల్చారు రామయ్యగారు.

రాధకూడ పిల్చి చూచింది మాధవి అలికిడి లేదు

"అమ్మా ! మీరు ఏమీ అనుకోనంటే ఒక్క[illegible] బాబూ !" అన్నది రాధ

"మీ డబ్బుని వ్యర్థపుచ్చటం నాకిష్టం [illegible] మాధవికి సంగీతమంటే అభిరుచిలేదు [illegible] కొంతకాలం అయితే అదే కుదురుతుందని [illegible] ఇంతకీ ఇది పుట్టుకతో [illegible] అమ్మా" అన్నారు నమ్రతగా

"అంతే అం[illegible]" అంది రాధ బాధగా

ఆమె [illegible] రామయ్యగారు ఆశ్చర్యపోయారు [illegible] వంట్లో కులాసాగాలేదామ్మా? అలా [illegible] మీద కూర్చోండి" అన్నారు ఆతృతగా.

"మరేం ఫరవాలేదు బాబూ! నిన్న కార్తీకపౌర్ణిమ కదా, ఉపవాసమున్నాను కాస్తముఖం తిరిగింది ఇప్పుడు బాగానేఉంది మీరు వెళ్లిరండి బాబూ" అన్నది

* *

పిల్లలు పెద్దవాళ్లయ్యారు మాధవికి మంచి వరునిచూసి వివాహంచేశారు రవి బి. యస్సీ పూర్తి చేశాడు బాబు పి యు సి చదువుతున్నాడు సీత ఎనిమిదో క్లాసులోకి వచ్చింది

[illegible] ఒడుదుడుకులు లేకుండా సాగిపోతున్న [illegible] అంటే, రాజా [illegible] దాకా అందరు మన్నిస్తారు. అదృష్ట[illegible] తెలిసినవారంతా నిజంగా [illegible] కొరతలేదు తన ప్రాణంకన్న [illegible] అభిమానంతో అలరించే పిల్లలు [illegible] లోటులేని సంసారం [illegible] ఆడదానికి అంతకన్నా కావలసిందేమిటి?

అయినా ఏదో వెలితి రాధని ఏనాడూ వదిలిపెట్టలేదు అది కొన్ని సమయాల్లో వెనుకపడినా తిరిగి తిరిగి పైకి లేచేది. తను ఊహించినదానికి ఏమాత్రం భిన్నంగా జరిగినా బాధపడేది రాధ తొందరగా వచ్చేస్తానన్న రాజా రావటం ఒకగంట ఆలస్యమయితే ఆరాటపడేది వస్తానన్న వేళకి రాకపోవడంలోనే, తమ స్వతంత్రత తెలియజేసుకోవాలనుకొంటారు ఈ మగవారు ఇంట్లో ఇల్లాలు పడే ఆరాటం వారికి తెలిసిరాదు" అనుకొనేది వయస్సు ముదురుతున్నకొద్దీ సంసారంపట్ల నిర్లిప్తంగా ఉండి, కృష్ణా, రామా,

48-వ పేజీ చూడండి



కోమలాదేవి

జరిగిన కథ

రామచంద్ర పురవాస్తవ్యుడు ప్రసాదరావుగారి కుమార్తె నిర్మలకు అజంతా విహారంలకు వెళ్తుండగా త్రోవలో కారు చెడిపోయి ప్రయాణంసాగక బాధపడ్తున్న ఓ లెక్చరర్ ఆయనభార్య రుక్మిణమ్మతో పరిచయం ఏర్పడుతుంది. రుక్మిణమ్మగారు నిర్మలకు తన అక్కగారి కుమారుడు ప్రకాశ్‌తోను, వసంతకు పెట్లపాలెంలోని బడిపంతులుతో వివాహం జరుపిస్తుంది నళినీ, కుసుమలకు కూడా ప్రసాదరావుగారు వివాహాలు చేస్తారు. కోడంటికం భరించలేని కుసుమను భర్త అనుమతిలో ప్రసాదరావుగారు ఇంటికి తీసుకువస్తారు ప్రకాశ్‌కు మన స్థిమితం తప్పగా బొంబాయి పిచ్చి ఆస్పత్రిలో చేరుస్తారు రాజారావుగారు తమ తాతగారికి పిచ్చి ఉండేదన్న విషయాన్ని వెల్లడిస్తారు భర్త వ్యసనాలకు లోనయ్యాడని విని కుసుమ ఆత్మహత్యకు పూనుకుంటుంది ఈ సంగతి విన్న సుబ్బారావు అన్నను ఇంటినుంచి వెళ్ళగొట్టి, భార్యదగ్గరకు బయల్దేర్తాడు. డాక్టరు శాంత నిర్మలకు తనగాథ చెప్తుంది. నిర్మల చెల్లెలు వసంత చనిపోతుంది. రాధ అనే ఓ దిక్కులేని అమ్మాయి బిడ్డను నిర్మల పెంపడానికి తీసుకుంటుంది. వసంత భర్త శ్యామలఅనే అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడని, తమ్ముడు రామువల్ల నిర్మల తెలుసుకుంటుంది. శ్యామల నిర్మల పుట్టింటికివచ్చి తన గోడు వెళ్ళబోసుకుంటుంది నిర్మల అత్తగారు మరణిస్తుంది. నిర్మల తమ్ముడు మధు, నిర్మల ఇంట్లోనే పనివాడుగా చేర్తాడు.

14

ఒక రేడియో, క్రొత్త బట్టలతో నింపిన పెట్టె, ఒక పిల్లనగ్రోవి, మిఠాయిలు తీసుకుని తోటయింటికి వెళ్ళింది నిర్మల

తమ్ముడిని చూడబోతున్నాను కదా అని ఆమె హృదయం ఆనందంతో పరవళ్ళు త్రొక్కింది

గంట కొట్టకముందే గేటు తెరచుకుంది నిర్మల ఇంటివైపు వెళ్ళకుండా, బావివైపు కారును పోనిమ్మంది ఆమెను అక్కడ దింపి, సావగానంతా సిమెంటు బెంచిపై ఉంచి, అతను కారు తీసుకుని గేటుదాకా వెళ్ళిపోయాడు

మధు కుంటుతూ వచ్చాడు. నిర్మల చేయి చాచి, తమ్ముడిని పట్టుకుంది ఇద్దరూ బెంచిమీద కూచున్నారు "నన్ను క్షమించవా పెద్దక్కయ్యా?"

నిర్మల తమ్ముడివైపు తిరిగి, మొండికాలుమీద చేయివేసి అంది "క్షమించాను మధూ—అందుకే వచ్చాను చూడు! ఇవన్నీ నీకే—బావకోసం నీవు చేస్తున్న త్యాగం గొప్పది బాబూ ఇదిగో ఫ్లూట్ చిన్నతనంలో ఒక మోస్తరుగా వాయించేవాడివిగా? ఇష్టపడ్తావని తెచ్చాను "

"అక్కయ్యా! నా త్యాగాన్ని పొగడుతున్నావా? ఇందులో స్వార్థం కూడా ఉంది అది గ్రహించలేదూ?"

నిర్మల పేలవంగా నవ్వింది "ఇందులో స్వార్థమేమీ లేదు బాబూ నీవెంతో పశ్చాత్తప్త హృదయంతో ఉన్నావు నిన్ను నీవే శిక్షించుకోదలిచావు అందుకే ఇలా ఉండగల్గావు రాములాంటి అన్నదగ్గర నీకెంతో సుఖం లభించేది ఆ సదవకాశాన్ని జారవిడిచావు నీకెంతో కృతజ్ఞురాలిని "

"అంతమాట అనకు అక్కయ్యా—మీ అందరిలో చెడబుట్టాను పశ్చాత్తాపపడను ఆలసించాను , అంతా అయిపోయాక, యే దారి తెన్ను కానరాని సమయంలో కనువిప్పు గల్గింది కాస్త ముందుగా కళ్ళు తెరచిఉంటే నాకీ గతి పట్టేదికాదు "

"మధూ! ఈ రెండు సంవత్సరాలు దాటాయి కదా? ఏం చేశావింతకాలం?"

మధు తలవంచుకున్నాడు చెప్పాలా—వద్దా అని

41—పేజీ చూడండి

న్యూయార్క్‌లో వరల్డ్ ఫెయిర్

1964 ఏప్రిల్ 22 వ తేదీన న్యూయార్క్‌లో వరల్డ్ ఫెయిర్ (ప్రపంచ ప్రదర్శన) ఒకటి తెరుస్తారు. ఈ ఫెయిర్ (సంత)లో డెబ్భయ్ దేశాలకు పైగా పాల్గొంటున్నాయి. ప్రదర్శన రెండు సంవత్సరాలపాటు జరుగుతుంది. ఈ రెండు సంవత్సరాలలో ఏడు కోట్ల మందికి పైన ప్రేక్షకులు వచ్చి చూసి వెడతారని అంచనా వేశారు.

సంతలో పాల్గొనే దేశాలూ, సంస్థలూ అద్దెల క్రింద సుమారు రెండున్నర కోట్ల డాలర్లు చెల్లిస్తారు. ప్రతిసంస్థ, దేశం తమ తమ ప్రదర్శనలమీద కొన్ని మిలియన్‌ల డాలర్లు వేసే ఖర్చు చేస్తారు. సంత నడిపే కంపెనీమాత్రం సుమారు నాలుగు కోట్ల డాలర్లు ఖర్చు పెడుతుంది.

సుమారు అయిదువందల ఎకరాల వైశాల్యం కల ఈ ఫెయిర్‌లో 14 మైళ్లపాటి గొట్టాలూ, 22 మైళ్ల డ్రెయిన్‌లూ, 150 మైళ్ల ఎలెక్ట్రిక్ తీగలూ ఉంటాయి!

అయితే ఈ సంతలో కేవలం వ్యాపార ప్రదర్శన మాత్రమే కాక, వచ్చిపోయేవారికి వినోద విలాసాలు లభించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పక్కనే 17 కోట్ల డాలర్లు వెచ్చించి ఒక ఫుట్‌బాల్-బేస్‌బాల్ స్టేడియం కడుతున్నారు.


ఈ వరల్డ్ ఫెయిర్ జరపాలని మొదట నిశ్చయించిన వ్యక్తి శ్రీ రాబర్ట్ మోసెస్. ఈయన పెద్ద పెద్ద కార్యక్రమాలు అనేకమయిన వాటిలో పాల్గొన్న మనిషి. ఆక్స్‌ఫర్డ్, యేల్, కొలంబియా విశ్వవిద్యాలయాల్లో చదువుకున్నాడు.

సంత నడిపే సంస్థకి హెర్బర్ట్ హూవర్, హారీ ట్రూమన్, డ్వయిట్ అయిసెన్‌హోవర్‌లు అధ్యక్షులు.

ఈ సంత ముగిసిన తర్వాత మిగిలిన లాభాలన్నీ 'ధర్మం' చేయబోతున్నారు.

* * *

ఇటీవల అమెరికన్ ప్రెస్ ఇనిస్టిట్యూట్ జరిపిన సమావేశం సభ్యులకు వరల్డ్ ఫెయిర్ వారు ఒక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆసియా వార్తాపత్రికా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు-ఇండియా, పాకిస్తాన్, జపాన్, మలయా, హాంకాంగ్‌నుంచి పది ముగ్గురు. ప్రత్యేకంగా ఒక బస్సులో సంత జరగబోయే చోటికి తీసుకువెళ్లి, పూర్తి వివరాలు కలిగిన సంత నమూనా చూపటమే కాక, విందు కూడా చేశారు! విందు తర్వాత ఫెయిర్‌కు సంబంధించిన సినిమా ఒకటి చూపారు.



పత్రికా ప్రతినిధులకు సంత నమూనా చూపిస్తున్న శ్రీ డీటన్. ఎడమనుంచి: శ్రీయుతులు ఆర్. ఆర్. శర్మ (ట్రిబ్యూన్, అంబాలా), కె. యం. మాత్యూ (మళయాళ మనోరమ, కొట్టయం), పి. కె. రాయ్ (టయిమ్స్ ఆఫ్ ఇండియా, బొంబాయి), వి. ప్రసాద్ (ఆజ్, వారణాసి), టి. ఎస్. కృష్ణన్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్, బొంబాయి), కె. రాధాకృష్ణ (ఆంధ్రపత్రిక, మద్రాసు), ఎ. ఆర్. దివాకర్ (సంయుక్త కర్ణాటక, బెంగుళూరు), టియోంగ్ తై పా (స్ట్రెయిట్స్ ఇకో, పెనాంగ్, మలయా), హగ్నస్ డీటన్, వాల్టర్ ఎవరెట్ (అమెరికన్ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్) ఎ. మజీద్ (ఇండస్ టయిమ్స్, పాకిస్తాన్), హెచ్. ఇనమోటో (క్యోడో సింబున్, జపాన్), కె. హాయిదర్ (పాకిస్తాన్ టయిమ్స్, పాకిస్తాన్.)

ఈ సంత ప్రదర్శనలో అతి ముఖ్యమయినది 'యూనిస్ఫియర్.' భూగోళం నమూనాలో ఉన్న ఈ ఉక్కు నిర్మాణం యునైటెడ్ స్టేట్స్ స్టీల్ కంపెనీ విరాళంగా ఇచ్చారు.

వరల్డ్ ఫెయిర్ చూడటానికి వచ్చే రద్దీ అత్యధికంగా ఉంటుందని ఎదురుచూసి న్యూయార్క్ రాష్ట్రంవారు రోడ్ల వెడల్పు ఎక్కువ చేస్తున్నారు. ★

అసలు కథలంటే అర్థాలు వేరే వుంటాయా?

తెలుగు సినిమా పరిశ్రమ నిజంగా ప్యాక్టరీ లాంటిదే నన్నాను. ఈ పరిశ్రమకి 'లాబరేటరీ' లేదు. దీనికై పరిశోధన అంతా బెంగాలీ దేశంలో అరవలోకంలోను జరుగుతుంటది. 'నమూనాలు' తయారవుతాయి. అయ్యాక ఇక్కడ ఈ తెలుగు సినిమాలోకంలో దాని కాపీలు పుంఖానుపుంఖాలుగా తయారైపోతాయి. "సినిమాకు కథ ఉండాలా?" అని ఒక సినీ బ్రహ్మను ఒక పెద్దమనిషి అడిగాడట. 'ఉండొద్దా?' మరీ అన్నాడట ఆ బ్రహ్మ.



కళా ప్రపూర్ణ థియేటర్స్ 'ఇరుగు-పొరుగులో' యన్. టి. రామారావు.

ప్రశ్నకు ప్రశ్న జవాబై ఎదురునిల్చిందిగనుక ఆ పెద్దమనిషి కొంచెం ఆ తరహా మార్చుకుని, "అసలూ కథ అంటే?" అన్నాడట. ఊహించి "సినీ బ్రహ్మ" ఈ ప్రశ్నకు దొరికిపోయాడు.

"ఈమధ్య వాళ్ళవి చప్పగానే ఉంటున్నాయి" అన్నాడు నిరాశగా జవాబుగా.

ఇక్కడ "వేళ్ళవి?" అనే ప్రశ్న అక్కర్లేదు. అసలు కథలంటే ఒరిజనల్ బెంగాలీయో, అరవాళ్ళవో కథలనుకున్నాడన్నమాట ఆయన. ఈమధ్య సినిమా కథ ఎలా ఉండాలి అనేది నాలుగు బెంగాలీ సినిమాలు, ఒక అరడజను అరవ బయస్కోపులు చూసిన ప్రతివాడూ చెప్పేస్తున్నారు.

సరే! కథలు కాపీలు అనిబాధపడటం మానేద్దాము. ఒరిజనల్ కథలను తీసుకున్న నిర్మాతలు వాటి నిర్మాణంలో "ఒరిజినాలిటీ"ని చంపేస్తారు. అదో పెద్ద 'కథా హత్య' కథ!! ఔనా? కాదా?



సాధనా వారి 'తోబుట్టువులు' చిత్రంలో సావిత్రి.

కథ లెలావస్తాయి?

అయితే కథలసలు ఎలా వస్తాయి? అసలు కథ అనేదానికి సొంత కథ అని అర్థం చెప్పుకుంటే ఈ సొంతకథ లెలా దొరుకుతాయి? ఈ ప్రశ్నలు వేస్తారు 'నిర్మాతలు'—ఈ ప్రశ్న విప్పుతేనంత చిక్కు ప్రశ్నకారు గనుక వాళ్ళకి వదిలేద్దాం. తర్వాత టాకీకి జవాబు చెప్పుకుందాం.

'టాకీగా' ఏ కథనేనా తీయవచ్చును అనే సిద్ధాంతాన్ని (ఇది సినిమా ప్రపంచంలో వినరాని మాట) ఒప్పుకుందాము. ఒప్పుకుని ప్రస్తుతం వస్తోన్న జానపద, సాంఘిక, పౌరాణికాలను సమర్థించుదాము.. ఏమైనా సినీమార్గం గనక ఇందులో సాంఘికాలే తయారీ అనే 'నియమం' లేదూ అనుకుందాము. కేవలం జానపదమే పాఠాలీ అనికూడా లేదూ అని వాదించుదాము. పాతే పౌరాణికాలు తీసి, జాతిపౌరుషాన్ని, ప్రాచీనదాస్య త్వాన్ని (పదడుగుల పొడుగుండే వాడుట భీముడు! వాలి ఏభై అరంగుళాలు.....నడుస్తూంటే భూమికి కిర్రుచెప్పులా కీ, రుకిర్రమనేదిట) నిలబెట్టాలి అందాం కాని, ఏ కథ తీసుకున్నా మహాల సభార్థాలు మలుపులు, "క్లైమాక్సులూ" అన్నీ ఒక్క తేకదా!

దుస్తులు మార్చిన చాలుగా!

కథ పౌరాణికమైతే కొన్ని సౌకర్యాలున్నై. గాంధర్వ వివాహంగా, బహు భార్యాయుక్తంగా కథను నడిపించుకుపోయి, దేవతలచేత, పూలవాన కురిపించవచ్చు. ఇదే సాంఘికమైతే గాంధర్వమని చెప్పకుండా కథ నడిపించి, చివర పెద్దలచేత తథాస్తు అనిపించి శుభం పలకాలి. ఈ రెండూ కాదు — జానపదమైతే అట్టవైనా మూడుబుర్రల బ్రహ్మకీ, వెయ్యి కన్నుల "పెయింటు"నైనా ఇంద్రుడికీ ఉండాలి గనుక 'జానపదమే హాయీ' అనుకుంటే 'ఓహో' కామరాజు కథలూ, కాశీ మజిలీ కథలు, విలువ చెప్పిన కథలు ఉండనే ఉన్నాయి. తీసేయొచ్చును.

ఐతే ఏం తక్కువటా?

ఇదే ప్రశ్న పరిశ్రమ పుట్టిననాడు పుట్టింది. ఒకప్పుడు తెరలు తక్కువ; ప్రొజెక్టర్‌లు తక్కువ; దరిమిలాన కథలు తక్కువ అనీ, ఇవన్నీగాక, ప్రేక్షకుల్లో "టేస్టు" తక్కువ అనీ, ఇటీవల 'స్లోగన్'లు వస్తున్నాయి.

ప్రేక్షకులు ఎగబడి చూస్తున్నంతకాలం మంచి సినిమాలు రావు—మంచి సినిమాలు వచ్చేవరకూ ప్రేక్షకులు సినిమాలు మానేసి బ్రతకలేరు. ఒక వారం సినిమాకి వెళ్ళకపోతే ఒళ్ళు బరువుగా, నోరు చేదుగా, కళ్ళు కాయలుకాచిపోతాడు ప్రేక్షకుడు—నిర్మాతలు మంచి బయస్కోపు తీస్తేగాని "నే చూణ్ణు" అని సత్యాగ్రహం చేయగలడా? చెయ్యలేడు.

వీళ్ళచేత ఆ సత్యాగ్రహాలు చేయించడానికి 'క్రిటిక్'లు నాయకులు కాలేరు—వాళ్ళూ చూస్తారు సినిమాలు. వాళ్ళకీ ఉంది 'నేత్ర చాపల్యం.'

అసలు ప్రశ్న ఉండనేఉంది" "ఏం తక్కువటా?" అన్నది. అది మంచి ప్రశ్న. దీనికి మరో ఉప ప్రశ్న అంటే అనుబంధ ప్రశ్నలాంటిది జోడిద్దాము అసలు "మంచి కథ అంటేనో?" అని.

ఒకటే సినిమాల్లో అనుమానంమీద కొన్ని రీళ్ళూ, అపోహలమీద కొన్ని రీళ్ళూ, దారుణమైన మెలోడ్రామాగా మరిన్ని రీళ్ళు, దొంగ ప్రేమగా తలిమ్మా రీళ్ళూ పోగా మిగిలిన ఆరు రీళ్ళూ కేవలం రాక్షసుల కట్టుకథల మాదిరిగా మాటు, బూటు, స్టంటులూ; విలన్ పిరి మరణంగా, హీరో విజయ మరణంగా (గ్రూపు పాటలో ఆయాసంగా నిలబడతాడు) ముగుస్తాయి. ఈ విధంగా ఇదంతా ఎక్కువగా ఎప్పుడూ ఇంతేగా ఇవి నడుస్తాయి.

అబ్బాయి, అమ్మాయి ఇద్దరూ ప్రేమించుకోడం—వాళ్ళ నాన్న డబ్బు ఒకసారి, వాళ్ళతాత కుల మొకసారి అడ్డురావడం; ఇది చాలక విలన్ స్టంటు కోసరం వచ్చివెళ్ళడం; మధ్యలో "దుఃఖం", "అనుమానం", "దౌర్జన్యం", "దగా", చివర "ప్రేమ జయం", 'సమైక్యతా' నినాదం, జైహింద్! ఇదీ ఎక్కువ. తక్కువేమిటే అన్న ప్రశ్న వుండిగా అధఃపాతా...ళమే... [ఇహలేదు]


—పి. కృష్ణానంద్



జయంతీ ప్రొడక్షన్సు వారి
శ్రీకృష్ణార్జున యుద్ధం"లో సరోజాదేవి.



సాధనా వారి "ఆస్ బుల్బు"లలో సావిత్రి, కాంతారావు.


పండుగ రోజులవలె మీ యింటిని నిత్యమూ కలకలలాడేలా చేసుకోండి!
Kleertone 'క్లియర్‌టోన్' తయారులను అమర్చుకోండి!
మీ నిత్య జీవితమునకు పండుగ సరదాను తెచ్చుకోండి! క్లియర్‌టోన్ యింట్లో వాడుకొనే తయారులతో సౌఖ్యముగా ఉండండి మరియు మీ యింటికి అందము మరియు శుభ్రత కలిగేలా చేసుకోండి క్లియర్‌టోన్ తయారులను ప్రతి నిత్యమూ ఉపయోగించుకొనవచ్చును వాటితో మీకు కాలములో, శ్రమలో మరియు డబ్బులో పొదుపు చేకూరుతుంది
క్లియర్‌టోన్ వస్తువులు మీ ఆప్తులకు బహుమానముగా యిచ్చుటకు లేక మీరే వాడుకొనుటకు ఎంతో బాగుంటాయి. వాటిని మీరు పండుగ రోజుల్లో లేక ఎప్పుడైనా కొనుక్కోవచ్చును క్లియర్‌టోన్ బహుమానమును వేదే కొనండి!
Kleertone
క్లియర్‌టోన్ కుకింగ్ రేంజ్
క్లియర్‌టోన్ ట్విన్ హాట్ ప్లేట్
క్లియర్‌టోన్ హాట్ ఫుడ్ క్యాబినెట్
క్లియర్‌టోన్ వాటర్ బాయిలర్
క్లియర్‌టోన్ ఎలక్ట్రిక్ గడియారము
క్లియర్‌టోన్ ఇంపీరియల్ ఇస్త్రీపెట్టె
క్లియల్‌టోన్ ఎలెక్ట్రిక్ కెటిల్
క్లియర్‌టోన్ ఇంపీరియల్ టోస్టర్
క్లియర్‌టోన్ ఫోల్డింగ్ కుర్చీ మరియు టేబిల్
క్లియర్‌టోన్ థెర్మల్ జార్
క్లియర్‌టోన్ వాటర్ హీటర్
క్లియర్‌టోన్ ల్యాంప్స్, ఫ్లోరెసెంట్ ట్యూబ్స్ & ఫిక్చర్స్
మీ దగ్గరలోనున్న క్లియర్‌టోన్ లేక నేషనల్-ఎక్కో రేడియో డీలరునుండి ఎక్కువ వివరములను తెలుసుకోండి
GRA జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి కలకత్తా మద్రాసు ఢిల్లీ
పాట్నా బెంగుళూరు సికిందరాబాదు
IWT GRA 4227 (A)

సరాగమాల

వి ఏ కె రంగారావు

హైదరాబాదునుంచి లక్ష్మిగారు కొన్ని సందేహాలను వెలిబుచ్చారు. వారి ఉత్తరాన్ని ఇక్కడ సంగ్రహంగా పొందుపరుస్తున్నాను.

"ఈమధ్య రేడియోలో ప్రసారమవుతున్న రేడియో సంగీత సమ్మేళనంలో ఈ నెల 25 వ తేదీన జరిగిన లలిత సంగీత కచేరీ నా దృష్టిలో ముఖ్యమైనది; ఇష్టమైనది. శాస్త్రీయ సంగీతం తరచుగా వినగల్గుతాము. కాని, ఈ లలిత సంగీత కచేరి ఏడాదికొక్కసారే వస్తుంది. దీనికోసం ఏడాదిపాటు ఎదురుచూసి నిరుత్సాహం చెందవలసి వస్తోంది. కారణమేమిటి? తమిళ గాయకులు ఎవరూ తెలుగు పాటలు పాడరు. కాని మన తెలుగు గాయకులు మాత్రం ఒకటి తెలుగు, ఒకటి తమిళం పాడేసి చేతులు దులుపుకున్నారు. భావం అర్థం కాకపోయినా రాగంలో మట్టుకు తెలుగువాటి కన్నా, తమిళ గీతాలకే మంచి వరసలు కూర్చబడ్డాయనిపించింది. ముఖ్యంగా మాయా నారాయణన్ ఉదయభాను పాడిన పాటలు. మిగిలిన వాటిలో శ్రీమతి సుశీల పాడిన "నిదురపో" అన్నది ఈ వరకే రికార్డుగా వచ్చింది. మంచి పాటలు పాడతారనుకున్న ఘంటసాలవారు జయదేవుని అష్టపదితో తమ బాధ్యతను వదిలించుకున్నారు. మల్లిక్ అంతే. కమలా చంద్రబాబు, జానకీ మట్టుకు భద్రిరాజువారి గీతాలతో కాస్త సంతోషపరిచారు.

దీనికి కారణమేమిటి? మన తెలుగులో మంచి గీతాలు లేవా? లేక తెలుగువారికి రస పరిజ్ఞానం లేదనా? అనాటి లలిత సంగీత కచేరీ పూర్తయినప్పటినుంచి నన్నిదే బాధిస్తోంది. ఎంతో మంచి గాయకులు, గీతాలు ఉండి కూడా మాలాంటి వారి చెవులకు మంచి లలిత సంగీతం రేడియో ద్వారా వినే ప్రాప్తి లేదా? దీన్ని గురించి సరాగమాలలో సమగ్రంగా చర్చిస్తారని ఆశిస్తున్నాను."

ఒక్క గుక్కలో చాలా ప్రశ్నలు అడిగారు. వాటన్నిటికీ నాకు జవాబులు తెలియలేదు. ఆ తెలియని అంశాలను గూర్చి కొందరు పాటకులను అడిగి తెలుసుకున్నాను. అందుకనే యింత ఆలస్యమైనది. రేడియోలో వినవచ్చే లలిత సంగీతం ఉండవలసినంత స్థాయిలో ఉత్కృష్ట స్థాయిలో లేకపోవడానికి కారణాలు చాలా ఉన్నవి. ఇందుకు ఒకరినని ప్రయోజనం లేదు. ప్రభుత్వం చేతిలో ఒక కళ ఉంటే అందులో జీవం కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది.

ఒక్క లలిత — గీతం రేడియోలో వినవచ్చే ముందు ఎంత తతంగం జరుగుతుందో తెలుసా? చదవండి. రేడియోలో పాడవలసిన గాయకులని కొంతమంది ఉంటారు. వీరు నిలయ విద్వాంసులు కానక్కరలేదు. లలిత సంగీత కార్యక్రమాలలో పాడటానికి ఆ గాయకులలోనే కొందరిని నిర్ణయిస్తారు; తరువాత వారికి పది నుంచి పాతిక దాకా పాటలు పంపుతారు; ఇందులో మీరేవి పాడుతారూ అనే ప్రశ్నతో సహా! ఆ పాటల రచయితలు కూడ కొందరే. వారందరూ ఆకాశవాణి యోగ్యతా ముద్ర విధిగా పొందవలసినవారే. వీరిలో ప్రతిభావంతులు లేకపోలేదు. కాని మంచి రచనలు రేడియోకు యివ్వటానికి వారు ఇష్టపడరు. ఇందులో ఆశ్చర్యపడవలసినది లేదు. సినిమాలకు వ్రాస్తే రెండు నుంచి ఎనిమిది వందల దాకా పారితోషికం ఉంటుంది. ఇక రేడియో కంటారా? పాతిక రూపాయలకు ఆ పాటను ప్రసారం చేసే హక్కుని కొనుక్కుంటారు. కాక, మొదటిసారి ప్రసారం చేసినప్పుడు అయిదు, తరువాతి ప్రసారాలకు యాభై పయాన్పైసలూ యిస్తారు. ఇన్ని గట్లతో, రేడియోలో ఎప్పుడైనా మంచి పాట వచ్చినదంటే అది ప్రమాదవశాత్తుగానే జరిగిందని చెప్పుకోవాలి. ఈ గొడవలు పడలేకనే కాబోలు ఘంటసాల అష్టపదుల తోను, తరంగములతోను సరిపెట్టేస్తున్నారు.


పై పాటలకు వరుసలు కూర్చటానికీ, పై అంత రాద్ధాంతమూ జరుగుతుంది. బయటకు చెప్పేది రేడియోలో వచ్చే లలిత సంగీతాలన్నిటికీ రేడియో వారే వరసలు పెడతారని. నిజానికి జరిగేది ఎవరి పాటలకు వారే (సాధారణంగా) మెట్లు కూర్చుకోవటం. ఎందువలనో గాని ఈ సంగతిని వారూ వీరూ కూడ బయటకు చెప్పరు. ఇక మనవాళ్ళు విధిగా తమిళ గీతాల గురించి ఒక చిన్న రహస్యముంది. మన పాటకుల నడిగితే "మేము తమిళ గీతాలు పాడగలము కాబట్టి పాడతాము. తమిళ గాయకులు తెలుగు పాటలు పాడలేరు కాబట్టి పాడరు" అనంటారు. ఈ మాట పూర్తిగా అబద్ధం కాకపోయినా, చాలా మట్టుకు అతిశయోక్తి. తమిళ గాయకులు తెలుగు పాటలు చేతకాక కాదు, పాడకపోవటం. ఆ అవసరం వారికి కనిపించక; ఏది ఏమైనా మద్రాసు తమిళ దేశం కదా. అదీకాక కేవలం తెలుగు పాటలే పాడితే తమిళ సంగీత దర్శకులు మనకు (తెలుగు పాటకులకు) తమిళం రాదనో, తెలుగంటే దురభిమానమనో చిన్నచూపు చూసి తమిళ సినిమా పాటల ఛాన్సులు త్రోసిరాజంటారేమోననే భయం కూడా లేకపోలేదు.

వారడిగిన మన పాటలు "పొదరింటిలో నుండి", "ఒంటిగా ఉయ్యాల లూగితివా" పాడినది బాల సరస్వతి, రాజేశ్వరరావు, సూర్యకుమారి.

పార్వతీపురం అవధానుల రామారావుగారి లేఖలో ఒక ఖండం: "ఆదివారం సాయంత్రం సిలోన్‌లో మీరు విమర్శించిన బూతు (పచ్చి) పాట ఆఖరు రికార్డుగా వేశాడు. చాల ఘోరంగా ఉంది. ఆవేళ మా యింటినిండా పేరంటాళ్ళు ఉన్నారు. నేను వీధి గదిలో ఉన్నాను. వారంతా రేడియో గదిలో ఉన్నారు. ఆ పాట విని సిగ్గుతో వారు తలలు వంచుకొన్నారు. నా అవస్థ వర్ణనాతీతం. అసలు ఆ రికార్డులు విడుదల చేయటమే తప్పు. శ్రోతలు (ఆడ, మగ) వింటారనే జ్ఞానం లేదు. ఆ అరవ సిలోన్‌కి దాని భావం తెలీదు. అది శ్రోతల ఖర్మ." ★



ప్రసూనా ఎక్సర్స్ "మనసు-మాంగల్యం"లో ఒక సన్నివేశం



సంధ్యాసమాగమం

అమరమిత్ర

సీతారామయ్య మేస్టారు వచ్చారని తెలిసింది. వారిని కలుసుకునేందుకు వెళ్దామనుకొన్నాను. కాని ఆరోజు తీరిక చిక్కలేదు. మర్నాడు ఉదయం బయలుదేరాను.

మాస్టరుగారి స్వగ్రామం ఇదే అయినా, ఇక్కడ వారికి ఆశ్రయం కల్పించుకోవటానికి తగిన యిల్లు కూడ లేదు. ఉన్న ఇల్లు చాల కాలం క్రితమే తమ్ముడి కొడుకు రామారావుకు వ్రాసి యిచ్చేశారు. వాళ్లు అంతా అమ్ముకొని నైజాం పోయి స్థిరపడ్డారు. రామారావు ఎంతగా కోరినా మాస్టారు అక్కడికి వెళ్లి వాళ్లతో ఉండి పోవటానికి అంగీకరించలేదు. ఊళ్లో బంధువులు ఎవరూ లేరు. దూరపు బంధువు లెవరైనా ఉన్నా వాళ్లు శిష్యులకంటె సన్నిహితులు కారు. ఎంత సన్నిహితులైనా ఇతరుల ఇళ్లలో బస చేయటానికి మాస్టారు ఒప్పుకోరు. జీవితమంతా బడిపంతులు గానే గడిపారు. రిటైరయిపోయిన తర్వాత కూడ ఉద్యోగం చేస్తున్నారు. వృద్ధాప్యంలో, నా అనేవాళ్లెవరూ లేక అలా జీవితం గడపటంలో ఎంత క్లేశం ఉన్నదో ఊహకు అందటంలేదు.

మాస్టారు సత్రంలోనే బస చేశారని రాఘవేంద్ర చెప్పాడు. సత్రం—గుమాస్తా సీతారామయ్య కూడ మాస్టారి పూర్వ శిష్యులలో ఒకడే! ఎంత మంది ఉన్నారో, ఎక్కడెక్కడ, ఏయే పదవుల్లో ఉన్నారో వారి శిష్యులు!

సత్రందగ్గరే సీతారామయ్య కన్పించాడు. మాస్టార్ని గురించి అడిగాను. ఏ గదిలో ఉన్నారో చెప్పాడు. గది దగ్గరకు వెళ్లి పిల్చాను. సమాధానం రాలేదు. తలుపులు దగ్గరగా వేసి ఉన్నవి. ఒకటికి రెండుసార్లు మళ్లీ పిల్చి, సమాధానం రాకపోయేటప్పటికి తలుపు నెట్టి లోన ప్రవేశించాను.

మేస్టారు మంచంమీద పడుకొని ఉన్నారు. గోడకున్న చిన్ని దీపం ఇంకా వెలుగుతూనే ఉన్నది. సమీపించి చూశాను. కళ్లు మూసుకొని పడి ఉన్నారు. శ్వాస వేగంగా, బరువుగా సాగుతున్నట్లనిపించింది. మళ్లీ పిల్చాను. సమాధానం లేదు. జాగ్రత్తగా పరికించి చూస్తే వారి స్థితి కొంచెం అసామాన్యంగా ఉన్నట్లనిపించింది. ఆరోగ్యం బాగా లేదేమోనని అనుకొన్నాను. ముఖం కూడ కొంచెం కంది ఉన్నట్లు కన్పించింది. వారి నుదురు చేత్తో స్పర్శించాను. జ్వరతాపం అమితంగా ఉన్నది. వారు స్పృహ లేకుండా పడిఉన్నారు!

ఒక క్షణం అలాగే విమూఢునిలాగా ఉండి పోయాను. అర్థంకాని ఆవేదన వీచికలా హృదయ కుహరంలో సుడులు తిరిగింది. వారి స్థితికి నాకు ఏడుపు వచ్చినంత పనైంది. అతి ప్రయత్నం మీద నన్ను నేను నిగ్రహించుకొని బయటికి వచ్చాను. సీతారామయ్య కొరకు చూస్తే అతను కన్పించలేదు. ఆ సమీపంలోనే ఒక పిల్లవాడు కన్పిస్తే అతని ద్వారా రాఘవేంద్రకు కబురు పంపాను.

తిరిగి లోపలికి వచ్చాను. పరిస్థితి అలాగే ఉన్నది. దీపం తీసేసి కిటికీ తలుపులు పూర్తిగా తెరిచాను. చల్లటి గాలి వీచింది. గదిలో వ్యాపించిన ఆ గాలి స్పర్శ కూడా నా ఆవేదనను ఇనుమడింప జేసింది. నా ఆవేదనంతా కన్నీటి రూపంలో బయట పడింది.

ఎప్పటినుండి మేస్టారీ స్థితిలో ఉన్నారో అనే భావం నన్ను కృంగదీసింది. ఆలనా పాలనా చూసే వారు లేరు. మంచీ, చెడూ కనుక్కునేవారు లేరు. ఆశ్రయం, ఆదరణ, సేవ, శుశ్రూష, వారికి తగినట్లు లభించే ఆస్కారం లేదు. అయినా వారు

21—వ పేజీ చూడండి



వా ర ఫ లా లు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

గ్రహ స్థి తి

కర్కాటకంలో రాహువు, సింహంలో అంగారకుడు, తులలో శుక్రుడు, ధనుస్సులో సూర్య, బుధులు, మకరంలో శని, కేతువులు కుంభంలో గురువు, కన్యా, తులా, వృశ్చిక, ధనుస్సులలో చంద్రుడు

21-12-1962 శుక్రవారము మొదలు 27-12-1962 గురువారము వరకు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ముఖ్య గ్రహబలం బాగున్నది ఇంతకుముందు కాని పనులు కూడా క్రమంగా కూడివస్తవి ధన సంబంధమైన వ్యవహారాలు అనుకూలంగా పరిష్కారం అవుతవి. ప్రస్తుతం మీ ఆలోచనలు చురుకుగా ఒక రూపానికి వస్తవి తరుచు అధికారులను గాని, సంఘంలో ఉన్నతస్థితి యందున్నటువంటివారిని గాని కలుసుకొనవలసిన అవకాశాలు కలుగుతవి ఒకానొక సమయంలో అకాస్మాత్తుగా ముఖ్యమైన వస్తువులు పోగొట్టుకొనటం జరుగుతుంది ధనాదాయం మామూలుగా ఉంటుంది ఒకరిద్దరు మిత్రులు స్వల్ప కారణాలవల్ల శత్రువర్గంలో చేరగల అవకాశాలున్నవి వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు 22, 23 తేదులలో ధనలాభం, సంతోష కార్యాలు

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

అవకాశం దొరికినప్పుడు మంచితనంతో ముందుకు పోవటం అవసరం ఈ సమయంలో స్నేహితులు మాటలలో చూపినంత ఆదరణ కార్యంలో చూపించలేకపోతారు లోగడ మీరు శ్రద్ధ వహించకుండా విడచిపెట్టిన పనులు అన్నీ ఒకేసారి నిర్వహించవలసివస్తుంది కుటుంబంలో సుఖంగా పనులు జరుగుతవి క్రొత్తవారితో పరిచయం లభిస్తుంది ఆయా సమయాలకి తగినట్లు చురుకుగా యోచించ కలుగుతారు ప్రస్తుతం ఆదాయం కొంతవరకు తగ్గినట్లే కనుపిస్తుంది విద్యార్థులకు మంచి సమయం ప్రయాణాలు లాభదాయకంగా జరుగుతవి స్థిరాస్తులమూలంగా ఫలితం పొందగలుగుతారు 24, 25 తేదులలో విచారకరమైన వార్తలు, ఆరంభించిన పనులలో చిక్కులు

* * *

మిథునం:

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా)

పైకి అందరూ మంచిగా కనుపిస్తారు నిదానంమీద యధార్థం బయటపడుతుంది ముందుగా డబ్బు ఇతరుల చేతికి పోకుండా జాగ్రత్తపడండి వృత్తిలో ఏదో అభివృద్ధిని సాధించామని అనుకుంటారు కాని, నిదానంగా ఆలోచిస్తే చెప్పుకోతగిన మార్పు కనుపించదు పదిమందిలో ఘనత కోసం శక్తికిమించిన భారం పైన వేసుకోవటం జరుగుతుంది శత్రువులవల్ల కలిగే చిక్కులనుంచి మెల్లగా తప్పించుకోగలుగుతారు పిల్లల శుభకార్యాలు ప్రశాంతంగా నెరవేరుతవి ఎదురు చూస్తున్న వార్తలు సకాలంలో అందే సూచనలు తక్కువ దైవకార్యాల నిమిత్తం శ్రమపడవలసివస్తుంది 26, 27 తేదులలో మిత్రలాభం, అకస్మాద్ధన ప్రాప్తి

* * *

కర్కాటకం:

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

యధార్థంగా ముఖ్యమైన వ్యాపార వ్యవహార రంగాలలో చిక్కు ఏమీ ఉండదు అనవసరమైన చిల్లర విషయాలలో మాటపట్టింపులు పెరుగుతూ ఉంటవి ఆదాయం బాగుంటుంది తలచిన పనులు ఒకరి సలహాకోసం ఎదురు చూడకుండా సాగించగలుగుతారు దూరమందున్న బంధు మిత్రులను కలుసుకొంటారు వినోద కార్యక్రమాలలోను, సాహిత్య రంగంలోను మీ అంతస్తు పెరుగుతుంది ఈ సమయంలో ఏ వ్యవహారం ఆరంభించినప్పటికీ పదిమందిని సంతృప్తిపరచటానికి వీలు కలుగుతుంది ఆర్థికంగా మంచికాలము పిల్లలవలన ఆనందం లభిస్తుంది వారాంతంలో అకస్మాత్తుగా దెబ్బ, గాయము మొదలయిన వాటివల్ల బాధ కలిగే అవకాశాలున్నవి

* * *

సింహం:

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

కష్ట సుఖాలను ధైర్యంతో సమర్థించుకొని, విశేషంగా ఫలితం పొందగలుగుతారు బంధు మిత్రుల రాకపోకలు అధికంగా ఉంటవి ప్రస్తుతం చేయు పనులతోపాటు ముందు చేయబోవు వానిని కూడా మనసులో ఉంచుకుని ధన వ్యయం చేయుటం మంచిది తలవని తలంపుగా వృత్తిలో మార్పులు రాగల సమయం ఎవరు ఏ మాట చెప్పినా మంచితనంతో తప్పించుకొనగలరు కోర్టు, కచేరీలలో గౌరవం దక్కుతుంది ఇంతకుముందు మీరు నిర్లక్ష్యంగా చూచిన వారినే ఈ సమయంలో జాగ్రత్తగా చూచుకొనవలసి ఉంటుంది విలువగల వస్తువులు కొంటారు సాటివారిలో మర్యాద లభిస్తుంది 22, 23 తేదులలో వ్యవహార జయం, స్వల్ప అనారోగ్యం

* * *

కన్య.

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

మనశ్శాంతి తగ్గుతుంది చేసిన పనే చేస్తూ ఉండటంవల్ల చికాకు కలుగుతుంది మీ ఆలోచనలకు, ప్రస్తుతం జరిగేదానికి సంబంధం తక్కువ ప్రయాణాలు చేస్తారు ముందు సందేహం తోచినా, సమయంలో ఏదోవిధంగా ధనం చేతికి వస్తుంది వృత్తి, ఉద్యోగాలలో పైవారివల్ల మంచిమాట లభించటం కష్టం అవుతుంది దైవానుగ్రహంవల్ల ధైర్యం తగ్గదు క్రొత్తవృత్తులయందు దిగవలయుననే ఆలోచనలు కొంతవరకు సాగవచ్చు కాని, పూర్తిగా నమ్మదగిన సమయంకాదు కుటుంబంలోనివారి ఆరోగ్యం సరిగా ఉండదు 26, 27 తేదులలో బంధు విరోధం, ధనవ్యయం

* * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ప్రస్తుతం గ్రహస్థితి మీ బాహ్య వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది అయితే మానసికంగా తీరని ఆందోళన కలుగుతూ ఉంటుంది ఇతరులకు ఉపకారం చేయబోయిన సందర్భంలో కలహాలు ఎదురుపడుతవి రోజు రోజుకు ఆర్థిక స్థితిని గురించిన భయ సందేహాలు మిమ్ములను బాధించగల సమయం వృత్తిలో ఉపయోగంలేని పనులు ఎక్కువ గొప్పవారితో పరిచయం కలుగుతుంది వేష, భాషలలో మీ అంతస్తును కాపాడుకొంటారు మీ ఆరోగ్యం సరిగా ఉండదు మీరు స్వయంగా జరుపవలసిన పనులు త్వరగా చేయలేకపోతారు జ్ఞాపకశక్తి, ఉత్సాహము తగ్గే అవకాశాలున్నవి 24, 25 తేదులలో ఆకస్మాద్ధనప్రాప్తి అధికారులతో స్నేహం, గుర్వార్తలు

* * *

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

కార్య నిర్వహణశక్తి, హోదా పెరుగుతవి మీ వ్యవహారాలను సమర్థించుకొంటూ, తోటివారికి బాగా సహాయపడగలుగుతారు మీరు ఇంతకు ముందు ప్రయత్నించినా ఉపయోగంలేని సంఘ కార్యాలు ఈ సమయంలో పూర్తి చేయగలుగుతారు బంధువర్గంలో ఒకరిద్దరు మిమ్ములను ద్వేషిస్తున్నట్లు తెలుస్తుంది పాత మిత్రులను కలుసుకొంటారు వృత్తి, వ్యాపారాలలో మీరు కోరుకొంటున్న మార్పులు త్వరగా జరుగవు కాని, అనుకూల సూచనలు మాత్రం కనుపిస్తూ ఉంటవి ఉత్తరదిక్కునుంచి శుభవార్తలు తెలుస్తవి కలసివచ్చిన అవకాశం చిన్నదైనా సమయంలో వినియోగించుకోవటం మంచిది 22, 23 తేదులలో దేహశ్రమ, ధన వ్యయంతో కూడిన పనులు.

* * *

ఈ వారము ధరలు

బంగారు ధర 24, 25 తేదులలో కొంచెం తేజీ వస్తుంది వెండి ధర వారం ఆరంభంలో పెరిగి తగ్గుతుంది వేరుశనగపప్పు ధరలో వెంట వెంట హెచ్చు తగ్గులు వచ్చి, చివరకు మందిలో నిలుస్తుంది. నూనె ధరలో కొద్ది మందీ కనుపిస్తుంది మిర్చి ధర వారం ఆరంభంలో మందీ రెండవ భాగంలో కొద్దిగా తేజీ

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పా)

మీ ఆలోచనలకు వెంటనే ఒక స్థితి ఏర్పడదు వృత్తిలో మీ ధర్మాన్ని నిర్వర్తించుకొంటారు కాని, లోపాలను వెతకడానికి ప్రయత్నించేవారు ఉంటారు ధనాదాయం మామూలుగా ఉంటుంది బంధువర్గంలో మంచి పేరు వస్తుంది కోర్టు, కచేరీలలో మీ మాటకు ఎదురు ఉండదు దుబారా ఖర్చులు ఏర్పడుతవి రాజకీయాలలో గౌరవస్థానం లభిస్తుంది పిల్లలమూలంగా సుఖ, సంతోషాలు లభిస్తవి. ప్రయాణాలు ప్రస్తుతానికి వాయిదా వేసుకొనటం మంచిది అపవాదులు రాగలవనే భయం తీరిపోతుంది వారాంతంలో అనారోగ్యం చేస్తుంది 21, 22 తేదులలో లాభవార్తలు, కార్యసిద్ధి

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

లోగడ ఆగిపోయిన వ్యాపారవృద్ధి ప్రయత్నాలు క్రమక్రమంగా మంచిస్థితికి తీసుకొని రాగలుగుతారు పోటీ మాత్రం అధికంగానేఉంటుంది సమయంలో ధన సహాయం మాత్రం లభిస్తూ ఉంటుంది మీ ఆరోగ్యం సరిగా ఉండదు ఒక సమయంలో చేతికందిన ఫలితాన్ని ఇతరుల మాటలు నమ్ముకుని ఒదులుకొనటం జరుగుతుంది మొత్తం మీద ఈ వారం ఆర్థికస్థితి బాగుంటుందనే చెప్పాలి కుటుంబంలో శుభ పుణ్య కార్యాలవల్ల శ్రమ, ఖర్చులు పెరుగుతవి శారీరకంగా శ్రమ తగ్గించు కొని, మీ ఆరోగ్యాన్ని కాపాడుకొనండి 26, 27 తేదులలో నిరుత్సాహ సూచనలు, సంచారము, ధన వ్యయము

కుంభం .

(ధనిష 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

మీరు చెప్పేది యధార్థమే కాని, ఇతరుల మనస్సుకు బాధ కలుగకుండా చూచుకొనటం అవసరం సంఘంలో పలుకుబడి, గౌరవము బాగుంటవి నిదానంగా అన్ని వ్యవహారాలు చక్కబరచు కొంటారు కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి ఏ పని చేసినా, దూరదృష్టితో ప్లాను వేయగలుగుతారు అధికారులతో మాటలు పెరగకుండా జాగ్రత్త వహించండి మీ క్రింద పనిచేసేవారిని నమ్మి, అశ్రద్ధగా ఉండతగిన సమయంకాదు ధనాదాయం—మీరు అనుకున్నంతగా పెరగకపోవచ్చు. కాని, నిరుత్సాహం చెందవలసిన సమయం కాదు దూరమందున్న స్నేహితులవద్దనుంచి సంతోష వార్తలు తెలుస్తవి 24, 25 తేదులలో గౌరవం, అధికారుల మైత్రి

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

అనేక విషయాలలో మీ కోర్కెలు సఫలం అవుతవి డబ్బుమాత్రం లెక్క చూడకుండా వాడవలసి ఉంటుంది వృత్తిలో కార్యసిద్ధి, హోదా లభిస్తుంది తోటివారికి మీ శక్తికిమించి సహాయం చేయగలుగుతారు స్నేహితులలో ఒకరిద్దరు నిష్ఠుర ప్రసంగాలతో బాధిస్తారు కాని, వారి మాటను పట్టించుకొనవలసిన అవసరం ఉండదు అనుభవంలేని పనులలో తొందరపడి ప్రవేశించవద్దు కుటుంబంలో స్వల్ప విషయాలలో మాట పట్టింపులు వస్తూ ఉంటవి మొత్తంమీద మీ ఆర్థికస్థితి బాగుంటుంది శ్రమపడి, ఒక్కొక్క వ్యవహారంలోను విజయం పొందగలుగుతారు 21, 22 తేదులలో శుభ ప్రసంగాలు, విశేషంగా ధనలాభం, శ్రమ.

★

సంధ్యా సమాగమం

28-వ పేజీ తరువాయి

వచ్చారు వాళ్లతో కలసి మున్సిపాలిటీలో గుమాస్తాగా ఉన్న మాధవరావు, వ్యాపారం చేస్తున్న అక్కుభొట్లు, మరో యిద్దరూ వచ్చారు

అందరూ మాస్టారి స్థితికి బాధ వ్యక్తం చేశారు తెల్లగా పండిన శిరోజాలు, ముడుతలు పడిన ముఖం, శుష్కించిన కాయం, ఎవరికైనా భక్తి ప్రపత్తులను కలిగిస్తాయి

డాక్టర్ అన్సారి ఏదో ఒక ఇంజక్షనిచ్చాడు స్పృహ వస్తే యివ్వవలసిందిగా చెప్పి, కొన్ని బిళ్లలు కూడ యిచ్చాడు తిరిగి ఒంటిగంటకు వస్తానని చెప్పి వెళ్లిపోయాడు అతనితో రాఘవేంద్ర కూడ వెళ్లాడు ఆఫీసునుండి సాయం కాలం వచ్చినప్పుడు కలుస్తా నన్నాడు మిగతా వాళ్లు కూడా ఒక్కొక్కరే వెళ్లిపోయారు నే నొక్కడనే మిగిలాను

సీతారామయ్య తెప్పించిన కుర్చీ, మంచం దగ్గరగా వేసుకొని కూర్చున్నాను మాస్టరుగారి జీవితాన్ని గురించిన అనేక ఘట్టాలు తలుపుకు రాసాగినై

సెకండరీగ్రేడ్ టీచర్‌గా జీవితం ప్రారంభించి బి ఏ, బి యిడి, అయి స్థానిక పాఠశాలలోనే ఉద్యోగం చేశారు నాకు గుర్తున్నంతవరకూ ఎక్కడా మారినట్లు లేదు రిటైరయ్యే వరకూ అక్కడే ఉద్యోగం చేశారు రిటైరయిన తర్వాత ఒకటి రెండు చోట్ల, దూర ప్రాంతంలో ఉద్యోగం చేశారు గత రెండు సంవత్సరాల నుండి ఒక ట్యుటోరియల్ కాలేజీలో ఉద్యోగం చేస్తున్నారు

జీవిక సముపార్జించుకోవటమే గాక, ఇంటి దగ్గర ప్రతి పనీ వారే చేసుకోవాలి. ఈనాడు ఈ గ్రామంపై ఉన్న మమతను విడిచిపెట్టలేరు ప్రతి ఉగాదినాడు వారు విధిగా ఈ ఊళ్లో ఉండాల్సిందే ముఖ్యమైన శిష్యుల ఇండ్లకు వెళ్లి వాళ్లందరినీ ఆశీర్వదించి, వాళ్లతో సంతోషంగా కాలం గడపాల్సిందే ! సన్నిహితులైనప్పటి నుండి శిష్యుల్ని కులమత వివక్షణ లేకుండా పుత్రాభిమానంతో ఆదరించి ఆప్యాయత చూపే మేస్టారు ఈనాడు ఇలాంటి స్థితిలో ఉన్నందుకు నా మనస్సు క్షోభించింది

మేస్టారికి కొద్దిగా స్పృహ వస్తున్నట్లున్నది ఏమి చేయాలో తోచని అయోమయావస్థలో ఉన్నాను వారికి మందూ మాకూ, ఆహార పానీయాలను గురించిన ఏర్పాటు ఎలా చేయాలో అర్థం కావటంలేదు

మేస్టారు మూలుగుతున్నారు ! వారి కెలాంటి బాధ ఉన్నదో, ఎంత కష్టపడుతున్నారో అనే ఊహ చాల బాధిస్తున్నది వారు మెల్లగా కళ్లు తెరిచారు అర్థంకాని చూపుతో చూశారు కళ్లు ఎర్రగా ఉన్నై చూస్తుండగానే కొలకుల నుండి కన్నీళ్లు జారినై మాస్టారు ఏడుస్తున్నారా?

"అయ్యో !" అని ఆక్రోశించింది నా హృదయం

"మాస్టారూ !" అని పిల్చాను

వారేమీ విన్నట్లు, గుర్తించినట్లు స్ఫురించ లేదు అలా చూస్తుండగానే వారికి స్పృహ తప్పింది వారి స్థితిలో ఎంత దైన్యం నిండి నిబిడీకృతమై ఉన్నదో గమనిస్తున్న కొద్దీ నాలోని ఆవేదన పెల్లుబక సాగింది

ఇంతలో రాఘవేంద్ర, సీతారామయ్యా కలసి వచ్చారు రాఘవేంద్ర మాస్టారి స్థితి చూసి బాధపడ్డాడు వెంటనే బయలుదేరి డాక్టర్ అన్సారి దగ్గరకు వెళ్లాడు–డాక్టర్ అన్సారి కూడ మాస్టారి అసంఖ్యాక శిష్యులలో ఒకడు మాస్టారి అభిమానానికి పాత్రుడైనవాడు

ఒక అరగంటలో రాఘవేంద్ర, డాక్టర్ అన్సారి వారికి 'నా' అనుకోతగినవారెవరూ లేరు కాని, వారంటే ప్రాణం విడిచే శిష్యులు చాలమంది ఉన్నారు ఎంత ఉన్నా, కేవలం ఈ శిష్యుల అభిమానం వలన వారికి కావలసిన శుశ్రూష, సహాయం, ఆదరణ సమకూరకలవని భావించటం కష్టం

ఒకప్పుడు మాస్టారు గృహస్థులే కాని, వారి వైవాహిక జీవితం మూన్నాళ్ల ముచ్చటే అయింది పెళ్లయిన మూడోఏట ఒక పిల్లవాడు కలిగాడు ప్రసవానంతరమే భార్య కన్నుమూసింది పిల్లవాడు సుబ్బులు పది సంవత్సరాలు పెరిగాడు మాతో బాటే చదివేవాడు ఒకరోజు, కొంతమంది అల్లరి పిల్లలతో కలసి స్నానం చేయటానికి పెద్ద కాలవకు వెళ్లాడు అక్కడ ఏమి జరిగిందో, ఎలా జరిగిందో తెలియదు సుడిగుండంలో చిక్కుకున్నా డన్నారు రెండోరోజు పదిహేను మైళ్ల దూరాన ఉన్న లాకు దగ్గర దొరికింది వాడి శవం! అంతే ! దీనితో మాస్టరుగారి జీవితంలో ముచ్చట్లు మురిపాలు అన్నీ తీరినట్లయిపోయినై !

రిటైరయి, పిత్రార్జితంగా లభించిన సగం యిల్లూ తమ్ముడి ఏకైకపుత్రుడు రామారావుకు వ్రాసి యిచ్చారు ప్రావిడెంట్ ఫండ్ చేత బుచ్చుకుని దేశంమీదికి బయలుదేరారు కొన్నాళ్లు తీర్థయాత్రలు చేశారు తర్వాత, మళ్లీ ఉద్యోగంలో చేరారు

నాకు తెలిసినంతవరకు—మాస్టారు అనేకమందికి అనేక రూపాల్లో చేతనైనంత సహాయం చేశారు, ఉపకారం చేశారు మాతోబాటు దాసు అనే హరిజన విద్యార్థి చదువుకొన్నాడు అతనికి ఆర్థిక సహాయం చేసి ఉన్నత విద్యకు అవకాశం కల్పించారు అనేక స్కాలర్‌షిప్పులు లభించేందుకు సహాయం చేశారు అతను అసిస్టెంట్ కలెక్టరుగా ఉద్యోగంలో చేరాడు ఇప్పుడు కేంద్ర ప్రభు

ష్యంలో సహాయ కార్యదర్శిగా ఉన్నాడు ప్రతి సంవత్సరానికీ పార్సిల్ ద్వారా మాస్టరు గారికి కొత్త బట్టలు పంపి వారి ఆశీస్సులు పొందుతాడు తాను

ఇంకొకత మన్నాడు : రహ్మాన్ ! అత ఇప్పుడు కస్టమ్స్ శాఖలో ఉన్నతాధికారిగా ఉన్నాడు చిన్నప్పుడు, వాడు మాస్టరుగారి యింట్లోనే ఉండేవాడు ఎవరూ లేని అనాధ మాస్టరుగారే తను

సంధ్యా సమాగమం

వండినదాంట్లోంచి వాడికీ కొంత పెట్టేవారు రెండు సంవత్సరాల క్రితం రహ్మాన్ ఇక్కడికి వచ్చాడు మాస్టరుగారిని, ఉద్యోగం చేయవద్దనీ, విశ్రాంతి తీసుకోమనీ, ప్రతి నెలా తాను వంద రూపాయలు పంపుతానని బతిమాలాడు

మాస్టారి కళ్లు గంగా యమున లైనై కాని, మాస్టారు ఒప్పుకోలేదు

"నేను రహ్మాన్‌ని గాక సుబ్బులునే అయి ఉన్నట్లయితే, మీ రిలా నిరాకరించగలిగేవారు కాదు నేనొ తటి అయోగ్యుడినో ఇవ్వాళ తెలుసుకున్నాను" అని ఏడుస్తూ వెళ్లిపోయాడు

ఆనాటి ఘట్టం చూసిన మా అందరి కళ్లూ చెమర్చినై మాస్టారు మళ్లా ఒక వారం వరకు మనిషి కాలేకపోయారు

"స్వాభిమానాన్ని పురస్కరించుకొని ఒక ఉత్తమ మానవుడి మనసును క్షోభింపజేశారు" అంటూ వాపోయారు వారు

వారు శిష్యుల్ని అలా హృదయపూర్వకంగా ప్రేమించారు అభిమానాన్ని, వాత్సల్యాన్ని చూపించి దురదృష్టవంతుల జీవితాలలోని లోటును తీర్చారు. కుల మతాలు వారికి నామ మాత్రాలే అయినవి. వారి శిష్యులు కూడ వారిని గౌరవించేవారు; పూజించేవారు. మేస్టారి సంస్కారమే మహోన్నతమైనట్టిది. వాత్సల్య కరుణా రసాలతో వారి హృదయం పవిత్ర సంగమ స్థానంలా భాసించేది!

వారు న్యాయం కొరకు పోట్లాడటం కూడ అబ్బురంగా ఉండేది. ఒకసారి ఒక విచిత్ర సంఘటన జరిగింది .... మేము స్కూల్ ఫైనల్ తరగతిలో ఉండగా మాతోబాటు నరసింహం అనే కళావంతుల కుర్రవాడొకడు చదువుతుండేవాడు. అతనికీ, రాఘవేంద్రానికీ ఒకరోజు తగాదా వచ్చింది. చూస్తుండగానే శ్రుతిమించి రాగాన పడింది.

"నీ భోగం వేషాలు నా దగ్గర చూపకు ...." అన్నాడు రాఘవేంద్ర.

అంతే! నరసింహం ముఖం పాలిపోయింది. ఒక్కక్షణంలో మళ్లా జేవురించింది. బుసలు కొట్టాడు వాడు. కాలికున్న చెప్పు తీసి రాఘవేంద్రం ముఖంమీద కొట్టాడు నరసింహం. రాఘవేంద్రానికి ముక్కు పగిలి చొక్కా అంతా రక్తంతో తడిసింది. ఎర్రగా కారుతున్న రక్తం చూడగానే నరసింహం బెదిరి పారిపోయాడు. రాఘవేంద్ర బొబ్బలుపెట్టి ఏడ్వటం మొదలు పెట్టాడు. ఇదంతా హెడ్మాస్టరు గారికి తెలిసింది. వారు నరసింహాన్ని స్కూల్లోంచి సస్పెండ్ చేసి 'టి సి' ఇస్తానన్నారు.

ఈ విషయం తెలుసుకొని, నరసింహం తల్లి ఏడుస్తూ మా మేస్టారి దగ్గరికి వచ్చింది.

"చేతనైనంతవరకు పరువుగా బ్రతకాలని ప్రయత్నం చేస్తున్నాను బాబుగారు! వీడి చదువు ఈ ఏటితో పూర్తయితే కష్టాలు గట్టెక్కుతాయి అని గంపెడాసతో ఉన్నాను. ఈనాడు ఆశలన్నీ అడియాసలై పోయేట్లుగా ఉన్నై. తమరు కాపాడాలి ...." అంటూ మొరపెట్టుకొన్నది

మేస్టారు ఆమెకు అభయమిచ్చి పంపి, హెడ్మాస్టరు గారి దగ్గరకు బయలుదేరారు.

ఇంకొక నెల ఉంటే మాకు ప్రిపరేషను శలవలు యిస్తారు. ఈ నెల ఎలాగైనా మినహాయిస్తే నరసింహం పరీక్షకు వెళ్లవచ్చు. హెడ్మాస్టరుగారి చర్యవల్ల వాడు పరీక్షకు వెళ్లే అవకాశం లేదు. స్వతహాగా వాడు చాల తెలివి గలవాడు చురుకుగా ఉండేవాడు.

ఈ విషయాలన్నీ చెప్పి వాడిని పరీక్షకు పంపించమని అడిగారట మాస్టారు. కాని, హెడ్మాస్టరు గారు ఒప్పుకోలేదు.

మాస్టారికి కూడ సహనం తగ్గింది. కోపం వచ్చింది!

"నరసింహం కొట్టిన దెబ్బ మాకు కన్పించింది నరసింహానికి తగిలిన దెబ్బ మీరు చూడలేకపోయారు రాఘవకు శారీరకమైన దెబ్బే తగిలింది కాని ఆ నరసింహం! వాడి మనస్సుకు ఎలాంటి అఘాతం కలిగిందో తెలుసా మీకు? వాడి ఆత్మ ఎంత వంక్షుభితమయిందో గ్రహించగలరా? వాడేమిటి, చిన్న పిల్లవాడు అంతటి అవమానం కలిగితే మీరూ నేనూ కూడా అంతే! హితాహిత జ్ఞానం కోల్పోతాం! ఇది ఇంతటితో పోతుందనుకున్నారేమో! జాతంతా మేల్కొంటుంది ఊళ్లో కళావంతుల సంఘంలో అప్పుడే అలజడి ప్రారంభమైంది. ఇది మరీ పతాకస్థాయికి చేరుకోకుండా జాగ్రత్త వహించండి!" అన్నారట మా మేస్టారు.

ఆ దెబ్బతో హెడ్మాస్టరుగారు హడలిపోయారట! ఇంకా మిగిలిన నెల రోజులకు నరసింహంచేత 'సిక్ లీవ్' పెట్టించి, ఆ ఏడే వాణ్ణి పరీక్షకు పంపించారు.

నరసింహం తల్లి మళ్లీ మాస్టరుగార్ని దర్శించి వారికి పాదాభివందనం చేసింది.

నరసింహం కూడ ఆఏడు పరీక్ష ప్యాసయ్యాడు. సర్వీస్‌కమీషన్ పరీక్షకు కూర్చుని నెగ్గి వెంటనే ఉద్యోగంలో చేరాడు. ఇప్పుడు వాడు గెజెటెడ్ ఆఫీసరు హోదాలో ఉన్నాడు.

గులాబీల వాసన ఘుమఘుమలాడుతుంది అని రాస్తే నువ్వు చెడ తిట్టావే ఎందుకుటా? ఒక రసికుడు మరో విమర్శకాగ్రేసరుని ప్రశ్నించాడు. "ఆ రాసిన వాడు పోయినసారి ఎలక్షనులో మా బావగారిని ఓడించిన పార్టీ వాడి మేనల్లుడని తెలిస్తే, నువ్వు ఈ ప్రశ్న వేయనే వేయవు." అనీ రెండోవాని సమాధానం.

సింహం (వాల్తేరు)

ఈనాటికీ నరసింహం తల్లి అదంతా మాస్టారి చలువేనని తలచుకొంటుంది.

ఆ మాస్టారు వీరే!

వీరే మా విద్యా గురువులు. మా నడవడిని, మా భావాలను మలచి మమ్మల్ని మనుష్యులనుగా తయారుచేసిన మహోదారులు. వీరు ఈనాడు ఇలాటి స్థితిలో ఉన్నారు.

"నాన్నా!" అంటూ మా పెద్దబ్బాయి కామేశం వచ్చాడు. మాస్టారి పట్ల నాకున్న భక్తి ప్రపత్తులకు చిహ్నంగా ప్రథమ సంతానానికి వారి పేరే పెట్టుకున్నాను. ఆనాడు మాస్టారు గలాగలా నవ్వారు!

నా మనస్సు నావహించిన భారం కాలాని కేమీ పట్టలేదు. అది సునాయాసంగా సాగిపోతూనే ఉన్నది. అప్పుడే ఒంటిగంటైంది. అన్నారి రానేలే దింకా.

"అమ్మ భోజనానికి పిల్చుకు రమ్మంది. వీరేనా మీ మేస్టారు?" అని ప్రశ్నించాడు మా కామేశం.

"అవును బాబు. వీరే! ఇక్క డెవరూ లేరు. కాస్సేపాగి వెళ్దాం, ఉండు" అన్నాను.

"నువ్వొచ్చేదాకా నేను కూర్చుంటాలే నాన్నా. నువు భోంచేసిరా" అన్నాడు

వాడు నా కొడుకు ఇంకా పదో ఏడు నిండలేదు. నేను నా బాధ్యత నిర్వర్తించుకొనేందుకు సహాయం చేస్తానంటున్నాడు! చేదోడు వాదోడంటారు! ఈనాడు సుబ్బులు బ్రతికి ఉంటే

"డక్టరుగారు వచ్చే వేళయింది వారు వచ్చిన తర్వాత వెళ్దాం." అన్నాను.

"అన్నారి మామయ్యేనా నాన్నా! పిల్చుకొచ్చేదా?" అన్నాడు.

నేను వాడికి సమాధానం చెప్పేలోగా అన్నారి కూడా వచ్చాడు. కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా మాస్టారి ముఖంవైపు చూస్తూ నిల్చున్నాడు. అస్పష్టమైన నీలి ఛాయ అతని ముఖాన తొంగిచూసి అంతలోనే అంతర్థానమైంది

"ఏమిటి?" అనడిగాను ఆందోళనతో

"ఏమీలేదు. సాయంకాలానికి స్పృహ వస్తుంది" అంటూ, మళ్లీ ఒక ఇంజక్షనిచ్చాడు ఇంజక్షను చేసినప్పుడు మాస్టారు కొద్దిగా కదిలారేమో నన్పించింది.

"నర్సును పంపమంటావా?" అని ప్రశ్నించాడు అన్నారి.

"మనవల్ల కాదా?" అన్నాను.

"అటువంటి దేమీ లేదు. కాని, కాస్త కనిపెట్టుకుని కూర్చోవాలి" అన్నాడు.

"అయితే నర్సక్కర్లేదులే. సీతారామయ్యను కూర్చోబెట్టి నేను భోజనానికి వెళ్లి వస్తాను. బాబూ! సీతారామయ్యగార్ని పిల్చుకొనిరా." అంటూ మావాణ్ణి పంపాను.

సీతారామయ్యను మాస్టారి దగ్గర కూర్చోబెట్టి నేను ఇంటికి బయల్దేరాను, మావాడితో.

"గ్లూకోజ్ టిన్ను, ఉడికొలోన్ సీసా, ఒక చిన్న గిన్నె, విసనకర్ర తీసుకొనిరా .... గిన్నెలో సగం ఉడికొలోన్, సగం నీళ్లు పోసి అందులో గుడ్డ తడిపి నుదుటపైన వేయాలి. ఆరితే తడుపుతుండు .... నేను సాయంకాలం వస్తాను. స్పృహ ఇంకొక రెండు మూడు గంటల్లో వస్తుంది .... స్పృహ రాగానే ఒక బిళ్లయిచ్చి కాసిని గ్లూకోజ్ నీళ్ల త్రాగించు. ఆకలిగా ఉందంటే పాలు వేడిచేసియ్యి .... బిళ్లలు ప్రతి రెండు గంటల కొకసారి యివ్వాలి ...." అని చెప్పి అన్నారి వెళ్లిపోయాడు.

"అక్కడే ఉండిపోయారేమిటి?" అన్నది మా ఆవిడ.

"నాన్నారి మేస్టారికి జ్వరం తగులుతున్నదమ్మా, స్పృహ కూడ లేదు" అని జవాబు చెప్పాడు మా కామేశం.

"అయ్యో పాపం! ఇక్కడికి తీసుకొస్తే..." అన్నది.

ఎందుకో, ఇవ్వాళ నా మనసు కాస్త కూస్తకూ చలించిపోతున్నది. పుణ్యంకొద్దీ పురుషుడంటారు. దేనివలన ఉత్తమ సహచారిణి లభిస్తుందో!

"అన్నారి కదలించే విషయం చెప్పలేదు. అవసరమైతే డిస్పెన్సరీకే తీసుకెళ్లేవాడు." అన్నాను.

స్నానం, భోజనం ముగించుకొని, కావలసిన వస్తువులతో బయల్దేరాను. అక్కుభొట్లు కొట్లో గ్లూకోజ్, ఉడికొలోన్ తీసుకొని డబ్బివ్వబోయాను.

"మాస్టారికి కావలసిన వస్తువులకు నీవు డబ్బిచ్చే వాడివీను, నేను తీసుకొనేవాడినీనా? నీకు

సంధ్యా సమాగమం

మతి పోతున్నది !'' అన్నాడు అక్కసుకొద్దీ

అన్నారి సూచనలు పాటించి, మెల్లగా విసురుతూ మాస్టారి దగ్గర కూర్చున్నాను ఏవేవో దృశ్యంకలు కలుగుతున్నై అవి తలెత్తగానే జుగుప్సతో పారద్రోలుతున్నాను వాటి స్థానే గ్లాని కలుగుతున్నది ఏమి జీవితం! వారి దుస్థితికి వగచే శిష్యులు చాలమంది ఉన్నారు వారి అవసరాలకు ఆదుకొనే స్నేహితులు కూడ ఉండి ఉండవచ్చు కాని వీళ్ళందర్నీ మాస్టారేమీ చేయనివ్వరు ఎంత చేసినా, వీళ్లవల్ల ఏమవుతుంది ? ఎదుటివారి హృదయాన్ని స్పందింపజేసే ఆప్యాయత, వారి అస్తిత్వంలోనే తమ కళ్యాణం ఉన్నదన్పించే ఆత్మీయత కంటికి రెప్పలా ఉండే అన్నివిధాల సాన్నిహిత్యం ఎవరు సమర్పించగలరు ? వారి క్షేమానికి వారి సుఖానికై, వారి ఆనందానికై ఎంతటి అలసటనైనా లెక్కచెయ్యక నిద్రాహారాలు సైతం మాని, వారిని సేవించాలని, వారికి శుశ్రూష చేయాలని కాంక్షించేవా రెవరున్నారు ? అలాంటివా రెవరైనా ఉండి ఉంటే ఈ వృద్ధాప్యంలో మేస్టారి జీవితం ఎంత సుఖంగా, సుగమంగా సాగేది !

మాస్టారు పునర్వివాహం చేసుకోలేదు అసలు మొదటి వివాహమే చేసుకునేవారు కాదేమో !

చాలా సంవత్సరాలక్రితం బామ్మ నోట విన్నాను అదంతా జరిగి చాలా సంవత్సరాలు గడచిపోయినై. అప్పుడసలు మేమంతా ఎక్కడున్నామో !

చిన్నప్పుడు మాస్టారు ఒకమ్మాయిని ప్రేమించారట ! ఆ అమ్మాయికూడ మాస్టార్ని ప్రేమించిందట ! వీధి బడి నాటిస్నేహం. కాలక్రమాన పరస్పర సాన్నిహిత్యంలో ప్రవర్ధమానమైంది మధుభావ నలపలన పోషితమై పెరిగి పెద్దదైంది వయసొచ్చే నాటికి చిగిర్చి, మొగ్గలు తొడిగి నయనానందకరంగా శోభించిందట !

చిన్న నాటినుండి వాళ్ళిద్దరూ చెట్టాపట్టాలు వేసుకొని ముచ్చటగా తిరుగుతుంటే చూసేవాళ్ళకు ఎంత చూసినా చూడాలనే అన్పించేదట !

యౌవనావిర్భవమయ్యే నాటికి సౌందర్య సద్గుణాలలో ఆ అమ్మాయికి సాటిరా గల వారు చుట్టుప్రక్కల ఎక్కడా కన్పించలేదట !

మా మేస్టారుమాత్రం ! రూపగుణాది విశేషాల్లో ప్రవరాఖ్యుణ్ణి మరపించేవారట !

మా బాల్యంలో, మాస్టార్ని గురించిన ఈ కథ ఎంత విన్నా తనివితీరేదికాదు

కాని, విధి విధానం ఇంకోలా పరిణమించింది !

ఆ అమ్మాయి ఐశ్వర్యవంతులింట పుట్టిన పిల్ల మాస్టారికి తిండికి లోటులేదు అంతే మాస్టారి తల్లిగారికి ఆ అమ్మాయిని తన కొడుకిమ్మవ్వమని అడగటానికి సాహసం చాలలేదు మాస్టారు ట్రైనింగ్ పూర్తిచేసి వచ్చేటప్పటికి ఆ అమ్మాయి కలవారింటి కోడలై వెళ్ళిపోయిందట !

వారిద్దరి మనసులలో చిగిర్చి, మొగ్గలు తొడిగిన మమత మనసుల్లోనే మోడై నిల్చిపోయింది

బాల్యంలోనే మాస్టారు తండ్రిని కోల్పోయారట తల్లిని దుఃఖపెట్టటం యిష్టంలేక, ఇంకా తన తర్వాత తమ్ముడొకడుండటంవల్ల, సాంప్రదాయాన్ని పాటించి తనకు తగిన పిల్లను పెళ్ళాడారట!

విశంగా మాస్టారు జీవితంలో చాలా దుఃఖం

అనుభవించారు పెళ్ళయిన కొత్తలోనే తల్లి పోయిందట తర్వాత, పెళ్ళయి మూడేళ్ళకు భార్య పోయింది పదేళ్ళు పెరిగిన కొడుకు దుర్మరణం పాలయ్యాడు మంచి యవ్వన దశలోనే తమ్ముడు కూడ కాలంచేశాడు ఎన్నిదెబ్బలు ! ఎంతదుఃఖం ! అన్నిటిని సహించి, చిరునవ్వునే సాంత్వనగా పొంది ఆదర్శప్రాయంగా జీవితం గడపగలిగారు. ..

మాస్టారికి స్పృహ వస్తున్నట్లున్నది కదుల్తున్నారు కళ్ళుతెరిచారు! నెమ్మదిగా తల ఇటు త్రిప్పి నిశ్చలంగా చూస్తున్నారు కళ్ళలో ఎర్రజీర ఇంకా అలాగే ఉన్నది

"మాస్టారూ !" అన్నాను సంతోషంగా

"ఎవరు, నువ్వా !" అన్నారు

నన్ను గుర్తించారు మా మేస్టారు ! సంతోషంతో నా మనసు ప్రఫుల్లమయింది కళ్ళలోనీళ్ళు తిరిగినై

"ఏడుస్తా వెందుక్రా కోతీ !" అన్నారు

బాల్యంలో వారు నాకు ప్రసాదించిన బిరుదది !

"ఏడుపుకాదు సంతోషం మాస్టారూ !" అన్నాను.

వారు మందహాసం చేస్తున్నారు ఏమి హాసం! ఎంత కాలమైంది చూసి !

"మిమ్మల్నందర్నీ ఇబ్బంది పెట్టానన్నమాట!" అన్నారు

వారికి మందు యిచ్చాను త్రాగేందుకు గ్లూకోజ్ నీళ్ళు యిచ్చాను

"వట్టి మంచి నీళ్ళివ్వకూడదట్రా !" అన్నారు

అప్పటికి సాయంకాలం నాలుగున్నరయింది రాఘవేంద్ర, అక్కుభొట్లువచ్చారు వాళ్ళను చూసి మాస్టారు మందహాసం చేశారు

"ఎలా ఉంది మాస్టారూ ?" అని పరామర్శించారు మళ్ళీ

"ముసలితనం ! ఇలాంటివాటిని పట్టించుకో కూడదు అన్సారి ఎలాఉన్నాడు ?" అనడిగారు

ఇంతలో అన్సారికూడా వచ్చాడు

"అక్కసంతా తీర్చుకున్నాడ్రా వీడు !" అన్నారు నవ్వుతూ

వారి మాటలకు మేమంతా నవ్వాం ! వారి నవ్వులో ఏదో లోపించినట్లు అన్పిస్తున్నది పూర్వంలా లేదు ఏమై ఉంటుందో !

మాస్టారు పేరుపేరున ఒక్కొక్కరిని గురించి అడిగారు అందరి విషయాలు తెలుసుకున్నారు వారికి తెలిసిన విషయాలు చెప్పారు వారు ఎక్కువగా మాట్లాడటం చూసి, వారికి విశ్రాంతి అవసరం అన్నాడు అన్సారి వారెంత వారించినా వినకుండా మేము నలుగురం బయటికి వచ్చి కూర్చున్నాము సీతారామయ్య, వాళ్ళ షావుకారు జమాఖర్చుల పుస్తకాలు ముందువేసుకొని కూర్చుని ఉన్నాడు మమ్మల్ని చూసి ఆ పుస్తకాలు మూసి ప్రక్కనే పడేశాడు

"ఇందాక ఒక కబురు తెలిసింది " అని, అందరి ముఖాలవైపు సాభిప్రాయంగా చూశాడు రాఘవేంద్ర

ఆ కబురు ఏమై ఉంటుందో తెలుసుకోవాలనే ఉత్సాహం అందరిలోనూ కన్పించింది

"రాజమల్లయ్య గుర్తున్నాడుకదూ ! మాస్టారు కాలేజీలో చేరినకొత్తలో వీరిని సెక్యూరిటీగా పెట్టి వాడు అయిదొందలు అప్పుతీసుకున్నాడట పెళ్ళానికి ప్రాణంమీదికి వచ్చిందన్న మాట ! వాడు దానిని ఆరునెలల్లో తీర్చేటట్లు, తప్పితే మాస్టారు తీర్చేటట్లు షరతు వా డయిపులేకుండా పోయాడు పోయిన ఏడాదినుండి నెలకు ఏభై రూపాయల చొప్పున ఆ అప్పు మాస్టారు తీర్చారుట ! మిగిలిన ఏభై రూపాయలతో నెలంతా గడుపుకున్నారు !" అన్నాడు రాఘవేంద్ర.

ఈ విషయం మాకు కోపాన్ని, బాధనూ కలిగించింది మాస్టారిలాంటి వ్యక్తిని అలా హింసించటానికి వాడి మనసెలా ఒప్పిందోనని ఆశ్చర్యపోయాం చాలా మనస్తాపం కలిగింది ఏభై రూపాయలతో ఖర్చులన్నీ సరిబెట్టుకోవటం, కావలసినవన్నీ సమకూర్చుకోవటం, ఎంతకష్టం ! అందుకే మాస్టారి ఆరోగ్యం అంతగా దెబ్బతిన్నది చాలా శుష్కించింది వారి శరీరం !

"రోగ్ ! ఎక్కడైనా కన్పిస్తే చూడండి, బాగా బుద్ధిచెప్తాం !" అన్నాడు అన్సారి

అన్సారి అలా కోపంగా మాట్లాడాడు కాని, హఠాత్తుగా వాడిముఖం మ్లానమైంది

"ఏమిట్రా, ఏమైంది ?" అనడిగాడు రాఘవేంద్ర

"మాస్టారి ఆరోగ్యం ఊహించలేనంతగా క్షీణించింది మళ్ళీ కోలుకోలేరు మరీ విషమించకుండా ఉంటే చాలు కాని, ఆ నమ్మకమూ కలగటం లేదు " అన్నాడు బాధతో

"నువ్వనే దేమిట్రా?" అన్నాడు అక్కుభొట్లు

"ఇందాక మన వాళ్ళందరికీ టెలిగ్రాం పంపాను మహా ఉంటే ఇంకా మూడునాలుగు గంటలు మించి స్పృహలో ఉంటారు తర్వాత మళ్ళీ స్పృహ తప్పుతుంది మతి చలించటం కూడ జరగవచ్చు " అన్నాడు దిగులుగా

అందరి ముఖాల్లో దైన్యం మూర్తీభవించింది

నా నోట మాట రాలేదు, మాస్టారి స్థితి ఇంత హృదయ విదారకంగా పరిణమిస్తుందని నేను ఊహించలేదు కలలోకూడ ఊహించలేను నా అనే వారు ఎవరూ లేకుండా, వృద్ధాప్యంలో దుస్థితివలన కృశించి, మంచాన పడి, మతి చలించి దుర్భరం !

"మనం చేయకలిగిం దేమీలేదా ?" అన్నాడు రాఘవేంద్ర

"ఏమీలేదు బాధ ఉండదు మధ్యమధ్య బాహ్యస్మృతి పోతుంటుంది శిథిలావస్థ !" అని చెప్పాడు అన్సారి

దారిద్ర్యం, ఒంటరితనం, నిస్సహాయత ! అందులోను దయనీయమైన వృద్ధాప్యంలో !

అందరం కలసి మళ్ళీ మాస్టారి గదిలోకి వచ్చాం మా రాక గమనించి వారుకళ్ళు తెరచారు అన్సారి వారి ఆరోగ్యం పరీక్షించాడు ఇంజక్షన్ నివ్వబోతే మాస్టారు అభ్యంతరం చెప్పారు కాని, అన్సారి క్షమాపణ కోరి మరీ యిచ్చాడు ఇంజక్షను ఇంజక్షనిచ్చిన రెండు గంటలవరకు మాస్టారు బాగానే ఉన్నారు సీతారామయ్య తెచ్చి యిచ్చిన పాలు త్రాగారు సరిగ్గా రాత్రి ఎనిమిది గంటలకు మగతవచ్చింది అంతే ! వారికి మళ్ళీ స్పృహతప్పింది

మేమందరం ఉసూరుమంటూ బయలుదేరాం సీతారామయ్య కూర్చున్నాడు మాస్టారిదగ్గర అక్కుభొట్లు భోజనంచేసి వచ్చి పన్నెండు గంటలవరకు

కూర్చుంటానన్నాడు ఆ తర్వాత రాఘవేంద్ర కూర్చుంటా నన్నాడు కానివాడు రాత్రి జాగారం చేస్తే పగలు యింటి పని, ఆఫీసుపని ఇబ్బంది అవుతుంది. వాడి భార్య రోగిష్టి మనిషి; పిల్లలూ ఉన్నారు. అందరూ పసివాళ్ళే వేరే దిక్కులేదు వాడు ఇంటి పని చూసుకొని ఆఫీసుకు వెళ్తుంటాడు కాబట్టి వాడిని వారించి నేనే కూర్చుంటానన్నాను.

నేను పదకొండు గంటలకు తిరిగి వచ్చాను మాస్టారు అక్కాచెల్లెళ్ళతో మాట్లాడుతున్నారు అంతకు ముందే స్పృహవచ్చిందట. వారి నుదుటిపై చెయ్యి వేసి చూశాను. జ్వరంలేదు. తగ్గిపోయింది కాని, చాలా నీరసంగా కన్పిస్తున్నారు. మాటకూడా క్షీణంగా ఉన్నది.

అక్కాచెల్లెళ్ళను పంపించి నేను కూర్చున్నాను. మాస్టారికి దాహం కొంచెం ఎక్కువగానే అవుతున్నది. అడిగినప్పుడల్లా గ్లూకోజ్ నీళ్ళిస్తున్నాను.

మాస్టారు నారాయణను గురించి అడిగారు.

“నారాయణ నాగార్జునసాగర్‌దగ్గర ఉద్యోగం చేస్తున్నాడు. వాడి తమ్ముడు సికింద్రాబాద్‌లో ఉంటున్నాడు వాళ్ళ తాతయ్య ఉండగానే దేవుడి మాన్యం దగ్గర వాళ్ళకూ, రైతులకూ తగాదా ప్రారంభమైంది ఆ విషయం మీకు తెలిసిందే. అందులో చాలా ఖర్చుచేశారు మాస్టారూ ! తర్వాత ఆయన పోయాడు మగపిల్లలు లేనందువల్ల దాయాదుల తగాదా ప్రారంభమైంది. అదికూడ హైకోర్టు వరకు వెళ్ళింది కాని, అక్కడకూడ వీళ్ళకు విరుద్ధంగానే తీర్పయింది ఆర్థికంగా చాలా చితికిపోయారు. ఆఖరుకు నారాయణ, శ్రీధరం ఆ డాబాయిల్లుకూడ అమ్మేశారు ” అన్నాను

“ఎవరు కొన్నారు ?”

“మందరమ్మగారు ”

“ఎవరూ !” అని రెట్టించారు ఆశ్చర్యంగా.

“అందరిని ఎరిగున్నారుగా ! పెద్దామె. బాలా త్రిపురసుందరమ్మ గారండీ !” అన్నాను.

నా మాటల్లో చిలిపితనం ధ్వనించింది. మాస్టారు ఒక్కక్షణం నిదానించి చూశారు.

“నీవు కోతివేరా !” అన్నారు చిరునవ్వుతో

మేస్టారి మనసులో మెదిలిన భావం నాకు అవగతం కాకపోలేదు. మాస్టారు ప్రేమించింది నారాయణ మేనత్తనే ! ఆమె అందరిలో చిన్నది పెద్దామె బాలా త్రిపురసుందరి రెండవామె శ్రీ భ్రమరసుందరి మూడవామె అలకరాజసుందరి ఈమే ఆమె !

ఒకసారి చిన్నప్పుడు, మాస్టారు దొడ్లో ఏదో పనిచేసుకొంటున్నారనుకొని, నేనూ, నారాయణ కలిసి వీళ్ళ బాల్యవిశేషాలను గురించి మేము విన్నకథలు ముచ్చటించుకొంటూ కూర్చున్నాము మా మాటలు మాస్టారి చెవిన పడినై !

“ఒరేయ్ శీనూ, నువ్వు పట్టి కోతివిరా!” అన్నారు వన్నుద్దేశించి, నవ్వుతూ

“నేను కాదండి, వీడే !” అన్నాడు నారాయణ

“అవున్రా నీవు కోతివి కాదు కొండముచ్చువి!' అన్నారు

మేమిద్దరం అందలమెక్కినట్లు, ఎంతో సంబర పడిపోయాం !

“వాయులు పీల్చిడ్చుకుంటూ ఆపి, అన్యాక్రాంత

మెలా అయిందిరా ?” అంటూ మళ్ళీ ప్రస్తుత విషయాన్ని గురించి అడిగారు.

“అన్యాక్రాంతం కాలేదు. పంపకం జరిగింది వీళ్ళ నాన్న, వీళ్ళ తాతయ్య ఉండగానే పోయాడు కదూ దానిమీదట ఏవో పేచీలు తెచ్చిపెట్టి దాయాదులు కూడ భాగం పుచ్చుకొన్నారు అదంతా ఎలా జరిగిందో మరి వీళ్ళ తరఫున మొదటినుండి వ్యవహరించే వాళ్ళెవరూ లేకపోయారు జరిగింది తెలుసుకొని అందరూ 'అన్యాయం' అన్నారు కాని ఎవరు మాత్రం చేయకలిగింది ఏమున్నది ?” అన్నాను

మాస్టారు భారంగా నిశ్వసించి కళ్ళు మూసు కొన్నారు నేను అలాగే వినవక్రతతో వీస్తూ కూర్చున్నాను.

ఒక ప్రఖ్యాత ఐంద్రజాలికుని ప్రదర్శనానికి టిక్కెట్లు చకచక అమ్మేశారు. హాలు కిటకిట లాడి పోతున్నది.

జనం ఏం మాయ జరుగుతుందో అని చూస్తున్నారు. ఇలా వినిపించింది తెర వెనుక నించి:

“సోదరులారా! ప్రస్తుతం ఐంద్రజాలికుడు తన విద్యా మహిమచేత బొంబాయి వెళ్లుతున్నారని రికార్డు వినిపించింది.”

గదిలో దీపం నిశ్చలంగా వెలుగుతున్నది రాత్రి వాతావరణం ప్రశాంతంగా ఉన్నది దూరాన్నుండి పాలపిట్ట అరుపు విన్పించింది నిద్రపట్టిందో లేక స్పృహతప్పిందో కాని మాస్టారు నిశ్చలంగా పడి ఉన్నారు నా మనసులో ముసురుతున్న ఆలోచనలు నిద్రను దూరంచేసినై మానవ జీవితంలోని వైవిధ్యం తలచుకొంటుంటే ఆశ్చర్యం కలుగుతుంది ఎంత విచిత్రం ! అన్పిస్తుంది

తెల్లవారుజామున నాలుగ్గంటలకు సీతారామయ్య వస్తే అతనిని కూర్చోబెట్టి నేను యింటికి వెళ్ళాను అవసరాలన్నీ తీర్చుకొని ఏడుగంటలకు తిరిగి వచ్చేటప్పటికి నారాయణ కూడ వచ్చిఉన్నాడు ఈ లోపుగా మేస్టారి కొకసారి తెలివివచ్చి మళ్ళా స్పృహ తప్పిందట

ఆ పగలంతా అలాగే గడచింది స్పృహ వస్తున్నది, పోతున్నది సాయంకాలానికి కాస్త తెరపిచ్చినట్లయింది కాస్సేపు కబుర్లు చెప్పారు మమ్మల్నిచూ స్తున్న ఆనందం వారికి కొంత ప్రశాంతత కల్గిస్తున్నదేమో కాని, వారి మాటలు మాత్రం క్రమంగా ఏదో అర్థం

గాని మార్పును సంతరించుకొంటున్నది.

సాయంకాలానికి శ్రీధర్, రమేశ్ వచ్చారు. మాస్టార్ని చూసి రమేశ్ కన్నీళ్ళు పెట్టుకొన్నాడు!

మాస్టారికి, సాయంకాలం దాటినతర్వాత, స్పృహ రాత్రి తొమ్మిదింటికి తెలివివచ్చినట్లయింది. మాట్లాడుతున్నారు కాని మాట్లాడేదేదో వారికే అర్థంగాకుండా మాట్లాడుతున్నారు !

“అలకా ! నీ మూలంగా గోరింటాకుకే ఎక్కడా లేని శోభ కలిగిందిస్మీ !” అన్నారు.

మేస్టారికి మతి చలించింది !

నా గుండెల్ని ఎవరో పిండుతున్నట్లన్పించింది. దుఃఖావేగం ప్రయత్నాన్ని అధిగమించుతున్నది. మంచం ప్రక్క కూర్చుని విసురుతున్నాను నేను. మిగతావాళ్ళు కొంచెం దూరాన ఉన్నారు క్షీణస్వరాన వెలువడిన వారి మాటలు మిగతావాళ్ళకు విన్పించే అవకాశంలేదు. ఎవరూ గమనించలేదు

“ఓరి పిడుగా ! అప్పరు మాత్రం పుస్తకం లోంచి ఎక్కించావా ?” అన్నారు మళ్ళీ.

రాఘవేంద్ర గమనించా డీ సారి ఏమిటని అడిగాడు. పలవరిస్తున్నారన్నాను అందరి ముఖాలు ఉదాసీనంగా ఉన్నై. మిగతావాళ్ళను కాస్సేపు విశ్రమించమని చెప్పి నేను ఒక్కడినీ కూర్చున్నాను

ఒంటిగంట ప్రాంతంలో అన్సారి ఎవరో ఒక యువకుణ్ణి, వయసుమళ్ళిన ఒక స్త్రీని వెంటబెట్టుకొచ్చాడు. అక్కడున్న అస్పష్ట కాంతిలోనే ఆమెను చూసి నేను దిగ్భ్రాంతుణ్ణయ్యాను కొంచెం అలసట స్ఫురించినా, ప్రశాంతంగా, నిర్మలంగా ఉన్న ఆమె ముఖంలో వింతకాంతి గోచరించింది ఆమె వదనంలోని తేజస్సూ, ఉదాత్త గంభీరమైన ఆమె స్వరూపమూ, నా మనస్సులో శ్రద్ధాభావాన్ని నింపినై

వాళ్ళిద్దరూ కొన్నిక్షణాలు నిశ్చలంగా మాస్టారి వైపు చూస్తూ నిల్చున్నారు ప్రయత్న పూర్వకంగా ఆమె నిశ్వాసాన్ని ఆపుకోవటం నేను గమనించాను.

“రామూ, దొడ్డమ్మగారింటి కెళ్తావా నాయనా” అని అడిగిందామె. ఆ యువకుడు బదులు చెప్పక ముందే మళ్ళా మాట్లాడింది

“వద్దులే. నాయనా, అన్సారీ! అబ్బాయికేదైనా ఏర్పాటు చూడు కాస్సేపు విశ్రమిస్తాడు .. తర్వాత ఇద్దరం కలసే వెళ్దాం, నీవు కాస్సేపు విశ్రాంతి తీసుకో ” అన్నది

అన్సారి అతన్ని తీసుకుని బయటికి వెళ్ళిపోయాడు. వాళ్ళు వెళ్ళిపోయిన తర్వాత ఆమె మాస్టారి మంచం సమీపంగా నిలబడి తదేక దృష్టితో వారి ముఖం వైపు చూస్తున్నది ఆమె ఎవరో తెలియదు అంతకు ముందు చూశానా అనే అనుమానం కలిగింది నాకు.

ఇంతలో మాస్టారికి తెలివివచ్చింది

“కాసిని మంచినీళ్ళివ్వరా శీనూ !” అన్నారు క్షీణస్వరంతో

నేను గ్లూకోజ్ కలపబోయాను

“గ్లూకోజ్ వద్దురా! పట్టి మంచినీళ్ళు కావాలి” అన్నారు

“డాక్టరు పట్టినీళ్ళు ” అంటూ సంకోచంతో నేను తటాపటాయిస్తూ నిల్చున్నాను

ఆమె గ్లాసు తొర్చి, మంచినీళ్ళు పోసుకొని మాస్టార్ని సమీపించింది అప్పుడు మాస్టారు ఆమెను

చూశారు కొన్ని క్షణాలు అలాగే చూస్తూ ఉండిపోయారు ఆమెకూడ నిశ్చేష్టగా నిల్చున్నది ! కనుకొలకులనుండి కన్నీటి బిందువులు జారటం చూశాను ఆమె ముఖం నాకు కన్పించటంలేదు

ఆమె ఒకచేత మాస్టార్ని పొదివి పైకి కొద్దిగా లేపి, రెండో చేత్తో మంచినీళ్ళు పట్టింది మంచినీళ్ళు త్రాగిన తర్వాత తన పైట చెరగుతో వారి మూతి తుడిచి పరుండబెట్టింది

మాస్టారి కన్నుల్లోంచి సంతత ధారగా కన్నీళ్ళు కార్తున్నై కళ్ళప్పగించి చూస్తూ నిల్చున్నా

కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడచినై ఆమె మాస్టారి కన్నీరుతుడిచింది ఆమె తల అటూ ఇటూ త్రిప్పి భుజాలతో చెంపలు తుడుచుకోవటం గమనించాను

"నువ్వెలా వచ్చావు అలకా ?" అన్నారు వణుకుతున్న స్వరంతో

నేను స్తంభించిపోయాను ఈమెగారా ? మాస్టారి అలక ? అలకరాజసుందరి ! బాల్యంలో నేనూ, నారాయణ ముచ్చటించుకొన్న కథలలోని నాయిక ఈమేనా ! ఎన్నాళ్ళకు, ఎటువంటి పరిస్థితిలో కలుసుకున్నారు ! విధి చాలా నిష్ఠురమైంది!

హృదయభారం తగ్గేటట్లు రోదించాలన్పించింది ఆవేదన పెల్లుబుకుతున్నది నిశ్శబ్దాన్ని భంగం చేయటం ఇష్టంలేక అతిప్రయత్నంతో నిగ్రహించుకొని, బయటికి వెళ్దామనుకొన్నాను మనసొప్పలేదు ఈ సన్నివేశాన్ని నా స్మృతిలో పవిత్రమైందిగా ఎదిలపర్చుకోవాలనుకున్నాను కన్నీళ్ళు తుడుచుకొని అక్కడే నిల్చున్నాను

"అన్నారి తెలియజేశాడు ఇప్పుడెలా ఉన్నది మీకు ?" అని అడిగిందామె

"ఇప్పుడు చాలా హాయిగా ఉన్నది!" అంటూ మందహాసం చేసేందుకు ప్రయత్నించారు మేస్టారు వారి పెదవులు కొద్దిగా వణికినై !

"అన్నారి తెలివైన డాక్టరు వాడూ నా శిష్యుడే అలకా !" అన్నారు సగర్వంగా

"ఏం చేస్తున్నావురా శీనూ ?" అన్నారు నేను నమస్కరించాను

"చూడు అలకా ! ఏది వచ్చినా వీణ్ని అఫలేం ఊరికే చలించిపోతాడు ఆడపిల్లగా పుట్టాల్సింది అప్పుడు వీడూ చాలా అందంగా ఉండేవాడనుకొంటా" అన్నారు

మరొకరెవరో చాలా అందంగా ఉండేవారన్న మాట !

మాస్టారి వదనంలో లజ్జారేఖలు అస్పష్టంగా మసలినై ఆమెగారి కళ్ళు భారంగా క్రిందికి వాలినై కొన్ని క్షణాలుమాత్రమే !

"ఇతనేనా మీ కోతి ?" అన్నదామె మందహాసం చేస్తూ

"అవును మీ కొండముచ్చుతో కలిసి కీచకీచల భాష మాట్లాడుతుండేవాడు !" అంటూ నవ్వారు

ఏమి నవ్వు! ఆ కళ ఏది? ఆనంద తరంగాలను వ్యాపింపజేసే ఆ శక్తి ఏది దానికి ?

"ఈ కోతి మీకు నమస్కరిస్తున్నాడమ్మా !" అన్నాను

ఆమె ఆశీర్వదించింది ఇంతలోనే ఆమెముఖం మలినమైంది ఆందోళన వ్యాపించింది ఆమె మాస్టారి ముఖంవైపు పరిశీలనగా చూస్తున్నది నేనూ చూశాను. మాస్టారికి మళ్ళా మగతవస్తున్నది.

సంధ్యా సమాగమం

ఇంతసేపూ మాస్టారు అంత తెలివిగా మాట్లాడటం ఆశ్చర్యమే కలిగించింది వారికి లభించిన ఉత్తేజంవల్ల కోలుకుంటారనే ఆశకూడ కలిగింది కాని, ఇంతలోనే మళ్ళా మగత క్రమ్మింది !

ఆమె మాస్టారికి విసురుతూ కూర్చున్నది అన్ని సంగతులు అడిగి తెలుసుకొన్నది రాజమల్లయ్య విషయం విని కళ్ళునత్తుకొన్నది !

పక్షుల కలకలారవం ఎక్కువయింది తెల్లవారవచ్చింది ఆమె వెళ్లేందుకు లేచింది

"నేను రెండుగంటల్లో తిరిగి వచ్చేస్తాను. అప్పటిదాకా జాగ్రత్తగా చూస్తుండు బాబూ! నేను వచ్చిన తర్వాత యింటికి వెళ్దువుగాని "అన్నదామె

నేను మౌనంగా తలూపాను

తెల్లవారుజామున దాసు, నరసింహం, శ్రీధరందిగారు తెల్లవారేటప్పటికి ఊళ్లో చాలామందికి తెలిసింది మాస్టార్ని ఎరిగున్నవాళ్ళంతా రావటం మొదలుపెట్టారు చూసి వెళ్తున్నారు

అలకరాజసుందరమ్మగారితోబాటు ఆమె పెద్దక్క బాలాత్రిపురసుందరమ్మగారు కూడ వచ్చింది మాస్టారి

హాలీవుడ్ తారలు లెక్కలేనంతమంది భర్తలను కల్గియుండేవారు. పెళ్లయిన నెలలోనే భర్తకు విడకులిచ్చేవారు ఇట్లాగే ఒక హాలీవుడ్ తారకు క్రొత్తగా వివాహమయింది. తన భర్తను స్నేహితులకు పరిచయం చేస్తూ 'ఇతనే నా కాబోయే మాజీ భర్త' అంది!

స్థితి చూసి కన్నీళ్ళుపెట్టుకున్నది ! మాస్టారికీ, వాళ్ళకూ దూరపు బాంధవ్యంకూడ ఉన్నదని గుర్తుకొచ్చింది ఆమె కాస్సేపుఉండి వెళ్ళిపోయింది

ఏడున్నర గంటలకు అన్నారి వచ్చాడు వాడి ముఖాన నిరాశ తాండవించింది అది చూడగానే మా గుండెల్లో దిగులు ఆవరించింది

అన్నారి అక్కడే కూర్చున్నాడు ! మాస్టారి మనసు తరచుగా గతంలోకి పరుగెత్తుతున్నది ఏదో ప్రవాహంలో పడి కొట్టుకొని పోతున్నట్లు, ప్రస్తుత కాల పరిసరాలను అధిగమించి ఎక్కడికో పోతున్న దా మనసు !

"అవునండి కొట్లో కాతాదార్లను రాబట్టి నట్లే ట్యుటోరియల్ కాలేజీలో విద్యార్థుల్ని రాబట్టాలి ఒక్కొక్కప్పుడు వాళ్ళ నిర్లక్ష్యం చూస్తుంటే దీదీ గుర్తుండకుండా పోతున్నది చిరేద్దామన్పిస్తుంది గుర్తుంచుకొంటాను" అన్నారొకసారి

"అయ్యో ! అంతా కలయిపోయింది" అన్నారు మరొకసారి ఈ మాటలు ఆక్రోశంగా వెలువడినై మగతగా ఉన్నప్పుడు నిశ్చలంగా పడి ఉంటున్నారు కాని ఈస్థితి ఎక్కువసేపు ఉండటంలేదు. స్పృహలో ఉన్నప్పుడు కొద్దిగ మాట్లాడుతారు. కాని, చూస్తూచూస్తూ ఉండగానే వారి స్మృతి మరొకవైపు ప్రవహిస్తుంది అంతకుముందు మాట్లాడుతూ ఉన్న వ్యక్తినే మర్చిపోయి ఏదో మాట్లాడుతున్నారు ?

"అలకా ! అలకా !" అన్నారు అన్నారి చెయ్యిపట్టుకుని

అంతవరకూ శిలా ప్రతిమలాగా తలవంచుకొని కూర్చున్న ఆమె తలెత్తి మాస్టారివైపు చూసింది. ఆమె కళ్ళలో జీరఏర్పడింది రెప్పలు తడిసి బరువుగా ఉన్నట్లున్నవి ! మళ్ళీ తలవంచుకొని కూర్చున్నది.

ఇంతలో రాజమల్లయ్య వచ్చాడు ! వాడిని, వాడి ఆకారాన్ని చూసి మేమంతా ఆశ్చర్యపోయాం. దుస్తులు మాసినై గడ్డం పెరిగింది తల చింపిరిగా ఉన్నది చిక్కి సగమైఉన్నాడు !

వాడు మాస్టార్ని చూసి వలవలా ఏడ్చాడు !

భార్యకు పురుడొచ్చేముందు పుట్టింటివాళ్ళు పిల్చుకొని వెళ్ళారట సరిగా మందు ఇప్పించలేదు. కాన్పు కష్టమైంది మాస్టారు ఉద్యోగంచేస్తున్న ఊళ్లో హాస్పటల్లో చేర్పించి రాజుకు తెల్పారట. అక్కడికి వాళ్ళ అత్తగారూరు దగ్గర' ఆపరేషన్ చేశారట పిల్లపోయినా, తల్లిదక్కిందని సంతోషించారట కాని ఆమెకూడ తిరిగి కోలుకోలేదట రెండు నెల్ల తర్వాత 'క్షయ' అని తేల్చారట అప్పుడే డబ్బు తీసుకొని భార్యను రాజమండ్రి పిల్చుకెళ్ళాడట ఆమెనుకూడ దక్కించుకోలేక పోయాడు.

పొలం అమ్మకానికి పెట్టాడట ఎవరో కొంటామంటే వాళ్ళపేర రసీదువ్రాసి తమ్ముడికి పంపాడు. వాళ్ళిచ్చే పైకంనుంచి మాస్టారికి ఆరొందలు యివ్వమని వ్రాశాడట వాళ్ళివ్వలేదు ఈ విషయం వీడు వచ్చినతర్వాత తెలిసింది పైకం తీసుకొని బయల్దేరాడు

"ఒరేయ్ ! మాస్టారు కావాలని కట్టబెట్టించిన వారి శిష్యురాలు దక్కలేదు నాకు మాస్టారు చూస్తే ఈ స్థితిలో ఉన్నారు నేను మహా పాపినిరా ! ఈ బ్రతుకు నిరర్థకం !" అంటూ వాపోయాడు.

అన్నారి వాడిని వేరొక గదిలోకి తీసుకెళ్ళి ఒక ఇంజక్షనిచ్చి పడుకోబెట్టాడు

హఠాత్తుగా మాస్టారు "ప్రెజెంట్‌సార్ !" అని అరచారు శక్తినంతా కూడగట్టుకొని అరచినట్లున్నదా అరవు ! అన్నారి ముఖం వాలిపోయింది. గుండె పరీక్షించాడు వాడి కళ్ళలో నీళ్ళునిలవటం గుర్తులేదు నాకు ఈ నాడు చూచాను

అలకరాజ—సుందరమ్మగారు తలెత్తి అన్నారి ముఖంవైపు చూచింది ఆమె ముఖాన కన్నీటి చారికలు స్పష్టంగా కన్పిస్తున్నవి అన్నారి దీనంగా ఆమెవైపు చూశాడు జేబుగుడ్డతో కళ్ళు తుడుచుకొంటూ బయటికివెళ్ళాడు !

బయటినుండి చాలమంది గదిలోకి వచ్చారు. సహాయంపట్టి మా మేస్టార్ని బయటికి తీసికెళ్ళి, కింద గడ్డిపడకమీద పరుండబెట్టారు !

"అలకా !" అంటూ లేవబోయి అలాగే విరుచుకు పడిపోయారు మా మేస్టారు

ఆఖరి పిలుపు ఆమె విన్నదో లేదో ! నేను ఏడుస్తూ ఆమె ఉన్న గదిలో అడుగుపెట్టాను ఆమె అచేతనంగా క్రిందపడిఉన్నది ! ★

దే శ ర క్ష ణ ని ధి కై
ఉ దా రం గా వి రా ళా లు యి వ్వం డి

బంగారు పంజరం

22—వ పేజీ తరువాయి

మర్షణ పడుతున్నాడు నిర్మల జాలిపడి అంది: "ని కంత కష్టంగా ఉంటే, వద్దులే జరిగిపోయిన అమంగళకర విషయాలను సింహావలోకనం చేయటం కూడ మంచిదికాదు"

మధు అన్నాడు, "అక్కయ్యా—డబ్బు తీసుకుని పారిపోయాను వేయి రూపాయలకు పైగా చేతిలో డబ్బుందాయె టికెట్ ఖర్చు కూడా లేదు ఆగ్రా, ఢిల్లీ చూచి వస్తున్నాను నాగ్‌పూర్‌లో గింపేశారు అది కూడ చూద్దామని బయలు దేరాను చీకటిపడింది ఒక ఇంటి అరుగుమీద పడుకున్నాను ఐదువందలకు పైగా డబ్బుంది మధ్య రాత్రి ఎవరో లేపేదాక నాకు వర్షం వస్తోందని తెలియలేదు జల్లు పడుతుంది లోపలికి రమ్మంది ఒక ముసలమ్మ ఆశ్చర్యపడ్డాను వాళ్ళు తెలుగు వాళ్ళు ఆమె కొక కూతురుంది దాదాపు పధ్నాలుగు సంవత్సరా లుండవచ్చునేమో! ఆ పిల్ల ఎంతో అందంగా ఉంది చెప్పవలసిన అబద్ధాలన్నీ చెప్పాను ఆ ముసలమ్మ మా ఇద్దరికీ పెళ్ళి చేసింది డబ్బంతా ఆమెకే ఇచ్చేశాను ఆమెకి చిల్లర దుకాణంఉంది దానికి యజమాని నయ్యాను ఆ పిల్ల—అంటే నాభార్య చిన్నది ఎంతో అమాయకురాలు నేను చెప్పే అబద్ధాలన్నీ నిజమని నమ్మేది ఆరు నెలలున్నానంతే తిరగాలని బుద్ధి పుట్టింది అప్పుడు నాకు న్యాయాన్యాయ విచారణ లేకపోయింది అనుకోటం తడవు ఆచరణలో పెట్టేశాను దొరికినంత డబ్బు—అంటే ఏభై రూపాయలతో ఇల్లు విడిచి పారిపోయాను కుకత్తా చూచాను చెడ తిరిగాను తెగిన గాలిపటంలా అయింది నా బ్రతుకు ఒకరోజు కటకంలో ఓ పిల్ల తటస్థపడింది నన్ను నేను నిగ్రహించుకోలేక ఆమె వెంటబడ్డాను కన్నూ, మిన్నూ గానక అసహ్యంగా ప్రవర్తించాను రెండు రోజులు అలాగే హావభావాలు చూపాను మూడోరోజు ఎవరో చావబాది వెళ్ళిపోయారు ఇక అక్కడ ఉండకూడదని నిర్ణయించుకుని బయలు దేరాను విశాఖపట్నం దగ్గర రైలు ఆగకముందే దిగితే ఈ ప్రమాదం జరిగింది హాస్పిటల్‌లో చేర్చి ఆపరేషన్లు చేశారు ఈగాజు కన్ను వేశారు ఆ సమయంలో — ఆ బాధలో నాకు రాధ ఊరికే జ్ఞాపకం వచ్చేది నర్సుకు చెప్పి, రాధ కో ఉత్తరం వ్రాయించాను మూడోనాటి కల్లా రాధ, ముసలమ్మ వచ్చారు రాధను చూచి మూర్ఛపోయినంత పనైంది రాధ నిండు గర్భవతిగా ఉంది నన్ను చూచి ఎంతో దుఃఖించింది బ్రతికితే చాలనిపించింది అప్పటవరకు జీవితం ఇంతటితో అంతమయితే బావుండునని ఆశించిన నాకు జీవించాలన్న వాంఛ పుట్టింది రాధ నాకు పరిచర్య చేస్తూ ఉండేది కాళ్ళకు తగిలిన దెబ్బలు సెప్టిక్ అయాయి తత్ఫలితంగా ఒక కాలు తీసివేయవలసి వచ్చింది ఆ వారం రోజులు నేను నరకబాధ లనుభవించాను రాధ ఇప్పాళ్ళో, రేపో ప్రసవించేలా ఉంది రాత్రింబవళ్ళనక నాకు సేవ చేస్తూ, నిద్ర కాచి, నా సుఖంకోసం ప్రయాస పడింది ఒకరోజు నిద్రమందునుంచి మేల్కొన్నాను ముక్కుపచ్చలారని రాధ నా ప్రాణానికి తన ప్రాణం అడ్డువేసినలా చేసి, నా కొక కొడుకును ప్రసాదించి నన్ను ఒంటరివాడిని చేసిపోయింది అక్కయ్యా! ఆక్షణంలోనే నాలో విద్యుత్తు ప్రవహించినలా అయింది నాలో మార్పు కల్గి, కనువిప్పు కల్గింది ఒక అమాయక జీవిని బలిగొన్నాను అప్పుడు పశ్చాత్తాప హృదయంతో కుమిలిపోయాను. అంతా ఆలస్యంగా జరిగిందక్కయ్యా. !చిన్నవాడు వాళ్ళ అమ్మమ్మ దగ్గరే ఉన్నాడు ఆమెకు నాపై నమ్మకం లేదు అది నిజమే నాకే భుక్తిగడవటం కష్టమైంది తనకులేదు గాని మెడకో డోలన్నట్లు కుంటివాడిని నే నేం పోషగలను? వాడు అక్కడయితేనే సుఖంగా ఉంటాడని వచ్చేశాను నీ దగ్గరకు రావాలని ఆశించి గేటు దగ్గర పడిగాపులు కాశాను ఇక్కడి కొచ్చాను అక్కయ్యా! రెండు సంవత్సరాలలో అనుభవించవలసినదంతా అనుభవించాను నాకు మిగిలింది నా ఒక కంటిలా ఒక కొడుకు అంతే—కానీ "

మధు గొంతు బొంగురుపోయింది కంటినుంచి ధారగా కన్నీరు కారిపోతోంది ఏదో చెప్పాలని ప్రయత్నిస్తూ, చివరికి విరమించుకున్నాడు

నిర్మల తమ్ముడివైపు అనురాగంతో చూస్తూ, అతని ఉద్దేశాన్ని గ్రహించి, "మధూ—నీకు వీలైనప్పుడు బిడ్డను తీసుకురా ఇక్కడైనా ఉండొచ్చు, లేదా నా దగ్గరే ఉంటాడు"

"ఆమె నన్ను నమ్మదు—ఏం చెయ్యనక్కాయ్! నా హృదయం తపించిపోతోంది"

"రాము అన్నయ్యను తీసికొనివెళ్ళే అంతా సలక్షణంగా జరిగిపోతుంది ఆమెకు కూడ మనపై నమ్మకం కుదురతుంది"

మధు సందేహిస్తూ అన్నాడు, "మరి అమ్మా నాన్న వాళ్ళకు చెప్పొద్దా?"

"అంతా చెప్పనవసరంలేదు చెప్పవలసినవే చెబుదాము మిగతా విషయాలు రహస్యంగానే ఉంచేద్దాం" అంది

నిర్మల వెళ్ళటానికి లేచింది దూరంగా ఇల్లు కనిపిస్తోంది ఆమె అడుగు ముందుకు సాగలేదు ఉన్నపళంగా కూచుండిపోయింది "మధూ—బావగారెలా ఉన్నారు?"

మధు ఎటో చూస్తూ అన్నాడు "బాగానే ఉన్నారు"

"మరి నే వెళ్ళి "

"ఒద్దు—ఒద్దు బాగున్నారులే నువ్వేమీ వెళ్ళనవసరంలేదు ఇంకా బాగయ్యాక నేనే కబురు పంపుతాను ఇప్పుడు వారు విశ్రాంతి తీసికొంటున్నారు నువ్వు త్వరగా వెళ్ళిపో"

నిర్మల భర్తను దూరం నించైనా చూచిపోవాలన్న కోర్కెను చంపుకుంది హృదయాన్ని చిక్కబట్టి లేచి, నిలుచుని ఇంటివైపు చూస్తోంది మధు నిర్మల రెక్క పుచ్చుకుని మరొక దిక్కుకు నడిపిస్తూ, కారు దగ్గరకు తీసుకెళ్ళిపోయాడు

* * *

"అమ్మా—నాన్న కిక బాగవదా?" పట్టు పరికిణీ మీద వేసుకున్న జార్జెట్ ఓణిని సరిచేసుకుంటూ అడిగింది స్వర్ణ

నిర్మల ఉలిక్కిపడింది కూతురివైపు పరధ్యానంగా చూస్తూ ఆలోచిస్తోంది ఏమిటీ ప్రశ్న

పాప దగ్గరగా వచ్చి, తల్లి ప్రక్కలో కూచుంది అప్పుడే అక్కడికి వచ్చిన మాలతి ఆ ప్రశ్న వినలేదు

నిర్మల కూతురివైపు చూచింది ఆ ముక్కు, గడ్డం అంతా తండ్రి పోలికే? అంతటి విశాల హృదయం, సహృదయం, తెలివితేటలూ ఉంటే ఎంత బావుండుననిపించింది.

బంగారు పంజరం

"మాట్లాడవేమమ్మా" అంది చిరుకోపం నటిస్తూ

"అంతా అన్నయ్యే—కానీ, స్వర్ణా, కోపం తప్పు" మాలతి చిరుగా నవ్వింది

"పో అత్తా— నువ్వు మరీను మరి నాన్న విషయం అడిగితే చాలు అప్పు అసలేం మాట్లాడదు"

"ఏమిటమ్మా అది?"

"నాన్నకి బాగవదా?"

మాలతి దీర్ఘంగా ఆలోచిస్తోంది ఏం చెప్పాలి అర్థం చేసుకుంటుందా? చెప్పవచ్చా? చెప్పాలి తప్పు లేదు అర్థం చేసుకోగలదు దాచి ప్రయోజనంలేదు ఆమె అనుమానాలు తీర్చాలి మాలతి వదినవైపు చూచింది నిర్మల సోఫామీద తల ఆన్చి మౌనం వహించింది

"నువ్వయినా చెప్పు" స్వర్ణ ఆజ్ఞ ఇచ్చింది.

"బాగవదు"

"ఎందుకని?"

"ఇంకా దానికి తగిన చికిత్స లేదు గనుక"

"అసలు కనుక్కోలేదా?"

"ఏమో లతా—తెలీదు"

"అంత దూరంగా ఉంచా రెందుకని? మన మేడ మీద ఉంచితే రోజూ చూచే వాళ్ళంగా?"

"రోజూ చూస్తుంటే మనకు బాధగా ఉండదా? మనలను గుర్తించే స్థితిలో లేనప్పుడు మనం వెళ్తే మనల్ని పరాయివాళ్ళగా చూస్తే మనకెంతో దుఃఖం కల్గుతుంది వారి చేష్టలు కూడ మనకు కష్టం కల్గిస్తాయి అక్కడ మాత్రం ఏమ్మెంది—మామయ్య ఉన్నారుగా?"

"నాకేమో నాన్నను రోజూ చూడాలనిపిస్తుంది"

నిర్మల అక్కడినుంచి లేచి వెళ్ళిపోయింది. మాలతి గంభీరంగా అంది "మాకూ అలాగే అనిపిస్తుందమ్మా ఏం చేయగలం? బోలెడన్ని కథలు చదువుతుంటావే—సుఖాంతాలయితే ఆ రోజల్లా ఉత్సాహంగా ఉంటావు—దుఃఖాంతాలయితే మనసెంతో క్షోభిస్తుంది డాక్టరు-అమ్మమ్మ దగ్గర కెళ్ళివస్తే అబ్బ ఎంతమంది రోగులు—వాళ్ళని చూచివస్తే మనసంతా అదోకలాఉంటుందంటావు—అలాగేనమ్మా. అన్నయ్య బాగులేనప్పుడు వెళ్ళామంటే ఆ దృశ్యమే మన కళ్ళకు కట్టినట్లుంది బావున్నప్పుడయితే అవే తలంపులు మన కానందం కల్గిస్తాయి"

నిర్మల మళ్ళీ వచ్చి కూచుంది

"మనం నాన్నను చూచి నాల్గు నెలలు కాలేదూ?"

"అయింది ఏం—ఎందుకని?"

"నాన్నకు త్వర త్వరగా మనం గుర్తొస్తే బావుంటుందని"

"బాగానే ఉంటుంది కానీ—"

"అసలు ఇంకా బొంబాయిలోనే ఉంచకపోయారా?"

"బాగు కాదన్నారు స్వర్ణా—అందులోను రుక్మిణి బామ్మ కూడ వచ్చేసింది మరి తీసుకు రావలసి వచ్చింది"

స్వర్ణ ఆలోచిస్తూ ఉంది గదిలో దీపాలు పోయాయి ఆ చీకట్లో వారి తలంపులు పరిపరి విధాలుగా పోతున్నాయి.

"నాన్న కెందుకు వట్టింది పిచ్చి?"

"ఏమో"

"తాతయ్యకు—బామ్మకు పిచ్చి లేదుగా?"

"లేదు"

"మరి నాన్న కెందు కొచ్చింది?"

"ఏమో"

"ఇంకా కొన్ని సంవత్సరాలకైనా తగ్గుతుందా?"

"తెలీదు"

"అనలేమీ తెలీదు మీకు" స్వర్ణ విసుక్కుంది

ఇంకా చీకటిగానే ఉంది లేచి క్రొవ్వ వత్తి వెలిగించే ప్రయత్నం ఎవ్వరూ చేయలేదు కిటికీ లోంచి రెండు మూడు నక్షత్రాలు ప్రకాశిస్తూ అగుపిస్తున్నాయి చంద్రవంక సన్నని మబ్బు చాటున మాయమైంది

"నేనుగాని డాక్టరయితేనా, ఇవన్నీ కనిపెట్టే దాన్ని—డాక్టర్అయి, శాంతమ్మ అమ్మమ్మలా అందరికీ సేవ చేస్తాను" స్వర్ణ తననిర్ణయాన్ని వెల్లడిస్తూ గట్టిగా అంది

గబుక్కున దీపాలు వెలిగినై నిర్మల, మాలతి, ఒకరి ముఖా లొకరు చూచుకున్నారు వారి ముఖాలు ఆనందంతో విప్పారినై

డాక్టర్ శాంత అప్పుడే వచ్చింది ఆమె వయసు ఆమెను మునుపున్నంత హుషారుగా ఉండనివ్వటం లేదు కానీ, ఆమె తన దైనిక జీవితాన్ని ఎప్పటిలాగానే నడుపుతోంది

వారిద్దరిని చూచి, "అలా ఉన్నారేమమ్మా" అంది

మాలతి, స్వర్ణ అన్న మాటలనుద్ఘాటించింది

డాక్టర్ విచలితయై, స్వర్ణవైపు చూస్తోంది

స్వర్ణ ముఖం సిగ్గుతో రక్తవర్ణం దాల్చింది పరుగెత్తుకుంటూ వెళ్ళి, డాక్టర్ ఒళ్ళో తలదాచుకుంది

"ఏమ్మా లతా—ఈ భారం తొలగించి ఎప్పుడు నాకు విశ్రాంతి నిస్తావో—మా పిల్లలు డాక్టర్ పనికి చదివారుకారు నువ్వే మరి"

"అమ్మమ్మా—ఊరికే అన్నాను" అంది

డాక్టర్ స్వర్ణను హృదయానికి హత్తుకుంది "అలా అనకు తల్లీ! తప్పక డాక్టర్ కావాలి—నా నర్సింగ్‌హోమ్‌లోనే పని చేయాలి నిస్వార్థంగా శ్రమించాలి—అలా జరగాలని భగవంతుని ప్రార్థిస్తుంటాను"

స్వర్ణ కాసేపుండి వెళ్లిపోయింది బయట వరండాలో ఒకటే గోల రాజ్, స్వర్ణ పోట్లాడుకుంటున్నారు చిన్నవాడు (మధు కొడుకు) అరుణ్ ఏడుస్తున్నాడు వాడిని సముదాయించి న్యాయ విచారణచేయుటంకోసం మాలతి వెళ్ళింది

*　　*　　*

తోట—ఇంటినుంచి కబురు వచ్చింది నిర్మల, రాజారావుగారు, పిల్లలు, మాలతి బయలుదేరారు నాలుగయిదు నెలలకు ఇలాంటి శుభ సమయం వస్తుంది వారం పది రోజులవరకే ఈ ఉత్సాహం—ఆనందం ఉన్నట్లుండి ఒకరోజు నిర్మల మేఘావృతమైన ముఖంతో తిరిగొస్తుంది.

ఆ సాయంత్రంవరకు అందరూ ఉండి, భోంచేసి, హాయిగా కాలం గడిపి వచ్చేశారు నిర్మలమాత్రం భర్త దగ్గరేఉంది

ఆ కొద్ది రోజులూ ఆమె ప్రతిక్షణం భర్తకు సమీపంగానే ఉంటుంది వారిద్దరికి బోలెడు సంగతులు—ఆ కొన్ని మాసాలలో జరిగిన విషయాలన్నీ భర్తకు చెబుతుంది ప్రకాశ్ శ్రద్ధతో వింటుంటాడు

ఆరాత్రి పిండి ఆరబోసినట్లున్న వెన్నెలలో భార్యాభర్తలిద్దరూ కూచున్నారు నిర్మల, స్వర్ణ "నేను డాక్టర్‌కావాలి" అన్నదనిమాత్రం చెప్పింది ఏ సందర్భంలో అన్నదో అదిమాత్రం చెప్పలేదు

సావను చదివించాలి డాక్టర్ చేయాలి—డాక్టర్ శాంత కోరికకూడ అదే— బాబు పెద్ద ఇంజనీరు కావాలి— మధుకొడుకు .. "మంచి తోటమాలి—సర్పే కావాలి" అని అందుకున్నాడు ప్రకాశ్

నిర్మల వెన్నెల చిలికినట్లుగా నవ్వింది ప్రకాశ్ ఆమె తొడమీద తలపెట్టుకుని పడుకున్నాడు చల్లని గాలి సన్నని పరిమళాన్ని మోసుకొస్తోంది చంద్రుడు వారిద్దరి సంతోషాన్ని చూడలేక కాబోలు మబ్బుల చాటున మాయమయ్యాడు

"మామయ్య విల్లు రాశారట"

"ఎందుకని?"

"ఏమోనండి—వ్రాసినవా రూరుకోక మా కిద్దరికీ విన్పిస్తే యేదో భయంవేసింది"

ప్రకాశ్ నిర్మలహస్తాన్ని మృదువుగా స్పృశించాడు

"ఏమని రాశారు?"

"సగం, సగం— నా కెందుకు చెప్పండి ?"

"నీకంటే— నాకన్నమాట— నాకంటే పిల్లలకన్నమాట— పిల్లలకంటే నీకన్నమాట ."

"సరిసరి యింకా చెప్పండి"

"అవన్నీ యెందుకు గానీ, రవి యెలా చదువుతున్నాడు ?"

"బి ఎల్ మళ్ళీ తప్పాడు—అది ప్యాసయితే యేదైన పనిలో జేర్చాలనిఉంది రాముకు కానీ వాడేమో గట్టెక్కేలా లేడు"

"పాపం పెళ్ళికూడ వాయిదా పడ్డట్లుందే !"

నిర్మల నవ్వింది "అలాంటివారు యెన్నింటినైనా యెదుర్కొగల శక్తి సంపాదిస్తారులెండి ఇన్నేళ్ళుగా రవిని చదివిస్తున్నా, వాడికి బాధగా లేదు"

"పోనీ— నీలాటి వాడున్నాడులే యీ ప్రపంచంలో"

నిర్మల భర్త జుట్టులోకి వ్రేళ్ళు పోనిచ్చింది ప్రకాశ్ ఆమె హస్తాన్ని అలాగే గట్టిగా పట్టుకున్నాడు.

మరునటిరోజు సాయంత్రం తోటలో కూర్చున్నారు అక్కడే భోంచేశారు నిర్మల నిమిషంలో సర్ది, భర్తదగ్గరకొచ్చింది ప్రకాశ్ ఆమెతొడమీద తలపెట్టి పడుకున్నాడు

కొంతసేపటికి నిద్రలో మునిగిపోయాడు

నిర్మల భర్తముఖంలోకి పరీక్షగా చూచింది తనంటే యెంత ప్రేమ. తనకు బాగుంటే స్త్రీ

కోరుకునే ముఖాలన్నీ యువ్వగల సహృదయులు

ఆమె ఆలోచిస్తోంది ఏదో పెద్ద అపరిష్కృత సమస్య పరిష్కరింపబడినట్లు యేదో భావన ఆమెలో ప్రవేశించింది

తన గతజీవితం స్మృతి పథంలో మెదిలింది భర్త, మాలతి, అత్తమామలు— పిల్లలు అంతే కాదు డాక్టర్ శాంత—ఆమెను గూర్చిన తలంపులు యెంతోసేపు హృదయాన్నాక్రమించినై పాపం భర్తకోసం అనుక్షణం నిరీక్షిస్తుండవచ్చు ఇప్పటికీ ఆ ఆశతోనే ఉందేమో— ఆమె దొక విషాద గాథ— నిర్మల పాపం పోయింది— ఆమె యెంత దుఃఖించింది !

మాలతి— ఆమెపట్ల తన ప్రవర్తన యెప్పుడూ సుముఖంగానే ఉండాలి ఏ విధమైన శోధనలో పడకుండా కాపాడు తండ్రీ అని ప్రార్థించేది

అమ్మ, నాన్న, రాముా, రవి, మధు—వారిస్థితిగతుల్లో బాగానే ఉన్నారు నళిని సంసారాన్ని కారు చిచ్చులా చేసుకొంది భార్యాభర్తల కొక్క విషయం పడదు ఏ బాధ్యతా లేనివారు— హాయిగా షంతోషంతో జీవితాన్ని వెళ్ళబుచ్చక యిదేంబుద్ధి ?

వసంత బదులు శ్యామల—వారి కుటుంబం మూడుపూ లారుకాయలై విలసిల్లుతోంది శ్యామల వాళ్ళు యీ వేసవికి వస్తారు పిల్లలను చూడాలి— శ్యామలను చూడాలి—ఎంత మంచిది ! ఆశ్చర్యం వాళ్ళ పిన్ని రెండుమూడుసార్లు వచ్చి పోయిందట. ఎంత త్వరగా మారుతారు మనుష్యులు!

కుసుమ యిప్పుడు సుఖంగాఉంది బావ చనిపోయాడట— అత్తగారు మంచం బట్టారట— పాపం యేమవుతుందో— ఈ వేసవికి రమ్మనమని వ్రాయాలి కుసుమ కళకళలాడే ముఖాన్ని చూడాలి ఆమెను చూస్తే యేదో ఆనందపారవశ్యం

బంగారు పంజరం

చంద్రోదయమైంది ప్రపంచాన్నంతా బంగారు వన్నెతో ముంచెత్తుంది ఆ జ్యోత్స్నలో, మాలతీలత—పందిరిక్రింద హాయిగా నిద్రిస్తున్న భర్తకేసి చూచింది

ఎంత హాయిగా పడుకున్నారు ! ఎంతస్వేచ్ఛ ! అదుపులో ఉంచుకోగల్గితే యెంత బావుంటుంది? నలుమూలలా చూచింది చెట్లు— ఎత్తైన ప్రహరీ గోడ ధవళకాంతుల్ని జిమ్మే వెన్నల బైట ప్రపంచమే కానరాలేదు

ఇదొక పంజరం— కాదు బంగారు పంజరం అనుకుంది

ఇంత ఉన్నా "స్వేచ్ఛ" లేదు బంగారు పంజరంలో చిలుకకెంత స్వేచ్ఛవుంది ? తనస్థితిమాత్రం అంతేకాదూ? కానీ తను రెక్కలు ఆడించి కొంత దూరం ఎగిరి తన గూడు చేరుకుంటుంది తనకున్న యీ స్వాతంత్ర్యంగూడ భర్తకు రాలేదు

స్వాతంత్ర్యం యిచ్చినా లాభంలేదు అనుకుంది ఆమె వ్రేలికున్న రవ్వలఉంగరం చంద్రకాంతిలో తళుక్కుమంది ఇంద్రధనస్సులా ప్రకాశించింది కట్టుకున్న పసుపు—సరిగంచు చీర వెన్నెలలో కలిసి పోయింది తలలోని జాజులు కొన్ని రాలిపడి, నన్నటి సువాసనను వెదజల్లుతున్నాయి భర్త నుదుటిమీద నాట్యమాడే ముంగురులు చూస్తూ అప్రయత్నంగా వాటిని మునివ్రేళ్ళతో సర్దింది అతను కదిలాడు నిర్మల గబుక్కున చెయ్యి లాక్కుంది ప్రకాశ్ ఆమె మృదువైన హస్తాన్ని పట్టుకుని, "నిర్మలా?" అన్నాడు

"ఊఁ" అంది

"లోపలికి వెడదామా?" ప్రకాశ్ ప్రశ్నించాడు

ఇద్దరూ మెల్లిగా లేచారు నిర్మల చేతిని అలాగే పట్టుకుని నడుస్తూ, తీసుకు వెళ్తుంటే నిర్మల హృదయం ఆనందంతో నాట్యం చేసింది.

"వీణ వాయిస్తావా నిమ్మీ?" నిర్మల వీణపెట్టె తీసింది

గదిలో చాపమీద కూచుని వాయిస్తోంది అవశృతులు పల్కిన వీణ మంజులనాదం చేస్తోంది. వారి హృదయ వీణలు శృతి కలిపి ఒకే రాగాన్ని సుమధురంగా ఆలాపిస్తున్నాయి

అతని కళ్ళలోని వెలుగు చూచి తన్మయత్వం చెందుతోంది నిర్మల ఆమె కళ్ళలో అనంతాకాశ నీలాలను చూస్తున్నాడు ప్రకాశ్

ఆ వెలుగులో స్పష్టంగా భావి జీవితపు తాలూకు క్రీనీడలు దాటిపోతున్నాయి ఆ క్షణంలో వారి ఆలోచనలు ఒక విధంగా ఉన్నాయి వారిద్దరు ఒకరికొం మరొకరు సృష్టింపబడ్డారు వారి కితరులతో పని లేదు ఇది సత్యం జరుగుతున్నది సత్యం

ఈ స్వల్పకాలం తా మనుభవించే సుఖమే తమను జీవించేలా చేస్తున్నది ఆ నిరీక్షణే వారి కాధారభూతమైనది

వా రిరువురు ప్రపంచాన్నే మర్చిపోయారు తనకు నిర్మల ఉంది నిర్మలకు ప్రకాశ్ ఉన్నాడు

నిన్న గతించింది భవిష్యత్తు అగోచరమైంది కానీ, ప్రస్తుతం జరుగుతున్నది నిజం—అదే అనుభవింపతగ్గది

ప్రకృతికాంత నిద్రాదేవి ఒడిలో గాఢనిద్ర పోయింది

ఆయిపోయింది.

అనుకోక ఈ అకారణ అహంకార, మమకారాలు దేనికి? అందరూ తన మాటే వినాలని, అన్నీ తను ఆశించిన రీతిగానే జరుగాలని ఎందుకనుకోవాలి. ఎవరి వ్యక్తిత్వం వారికుంటుంది అందరూ తనఇష్ట ప్రకారమే ఎందుకు నడవాలి" అని తనని తాను సమాధాయించుకో చూసేది

రవి బి యస్సీ ఫస్టుక్లాసులో పాసయ్యాడు

"మెడిసిన్ చదవకూడదురా రవీ" అన్నది రాధ

"ఎమెస్సీ చదువుదామనుకొంటున్నానమ్మా" అన్నాడు రవి

"ఎమెస్సీ చదివి ఏంచేస్తావు? మళ్ళా అయ్యవారి పనేకదా ! చక్కగా డాక్టరువవుతే ఎంత పేరు, ప్రఖ్యాతి, ఎంతమందికి సహాయపడొచ్చు" అంది తాయిలం చూపించి చిన్నపిల్లాడిని ఊరిస్తున్నట్లు రాధ

"అయ్యవారిపనంటే అంత చులకనన్నమాటనీకు మరి ఆ అయ్యవారితో ఇంతకాలం ఎలా వేగుకు వచ్చేదో పాపం !" అన్నాడు రాజా

"చాలెద్దురూ ! ఏళ్ళు ముందుకి పోతుంటే మ రి చిన్నవాళ్ళవుతున్నారు, ఎదురుగా పిల్లలున్నార నేనా లేదు" అంది విసుగ్గా రాధ

అందని మేఘాలు

21 వ పేజీ తరువాయి

రవి మాట్లాడకపోవడంతో "ఏమంటావు రవీ" అని తిరిగి తనే ప్రశ్నించింది రాధ

"నాకు మెడిసిన్ చదవాలని లేదమ్మా" అన్నాడు రవి నిశ్చలంగా

రాధ భారంగా నిట్టూర్చింది

రాధ ముఖంలోని మార్పును రాజు గమనించాడు "ఇంకా టైముఉందికదా, వాడిని ఆలోచించుకోనీ". అన్నాడు ఆ ప్రసంగాన్ని అంతటితో ఆపుచేస్తూ.

రవి కాలేజీలో చేరవలసిన రోజు వచ్చింది అతడికి మెడిసిన్‌లోకూడా సీటువచ్చింది బండిలో కాలు పెట్టేవరకు రాధ బోధిస్తూనేఉంది, మెడిసిన్‌లో ఉన్న మంచి చెడ్డలు రాధ ఆవేదన రాజా గమనించక పోలేదు

"నేను వాడికి నచ్చచెప్తాగా" అన్నాడు ఓదార్పుగా

స్టేషనుకు వెళ్ళిన రాజా తిరిగివచ్చేవరకు రాధ అలానే బొమ్మలా గోడకానుకొని నిల్చింది అలా ఎంతసేపు నిల్చిందో ఆమెకే తెలియదు

* • *

రాజా మృదుహాస్యం ఆమెను ఈ లోకంలోకి తెచ్చింది "రాధా" అన్నాడు రాజా ఆప్యాయంగా ఆ స్వరంలో ఆవేదనా, నిస్సహాయతా మిళితమయి ఉన్నాయి రాజాముఖంలోకి ఒక్కసారి చూసింది రాధ

ఆకాశంలో మబ్బులు వలుచనై, దూదిపింజల్లా దూర దూరంగా పరుగులు పెడుతున్నాయి మానవ జీవితంలో ఆ మేఘాల్లాగే కన్పించి, ఊరించి, దూర దూరంగా తొలగిపోయే అవకాశాలు అనంతరం వాటి నన్నిటిని ఉపయోగించుకోగల మనుకోవటం, మన అవివేకాన్ని మాత్రమే తెలియజేస్తుంది

అనంతాకాశంలో తేలియాడే తెలిమబ్బులను అందుకోలేకపోయామని బాధపడడం ఎంత అనవసరమో, ఆశించినవన్నీ సమకూరలేదని వ్యధపడడంకూడ అంత అవివేకమే

ఆరేళ్ళ రాధ అందనిమేఘాలని తన పెట్టెలో నింపుకుందామని ఆశించింది పలభైఏళ్ళరాధ తన తీరని కోర్కెలను తన బిడ్డలద్వారా తీర్చుకొందామని తలచింది రెండూ ఆమెదృష్టిలో అందని మేఘాలే అయ్యాయి

"ఆ మేఘాలు మనకి అందవు అవి అలా దూరంగా మనల్ని ఊరిస్తూ ఆకాశంలో ఎగురుతుంటాయి దగ్గరికివస్తే అంతా పొగా, ఆవిరి, ఏముంది అందులో? అనుకొంది రాధ.

★

ప్రభాకరరెడ్డి

12 వ పేజీ తరువాయి

బహుమతులూ, మెప్పులూ తెచ్చుకున్నాడు! ప్రభాకరరెడ్డికి సినిమాలలో నటించాలనే ఉద్దేశం అప్పటికి అంత బాగా పాదుకోకపోయినా, ఇతర విద్యార్థులూ పెద్దవాళ్లూ మాత్రం అతన్ని ప్రోత్సహించారు. దాంతో అతను సినిమా దర్శకులకూ, నిర్మాతలకూ ఫోటోలు పంపుతూ ఉత్తరాలు రాయసాగాడు ఐతే ఫలితం మాత్రం కనిపించలేదు!

ఇతర విద్యార్థులలోకల్లా ప్రభాకరరెడ్డి కాస్త భారీ కావటంవల్ల అతను వయస్సుమీరిన పాత్రలను ధరించేవాడు. గుమ్మడి వెంకటేశ్వరరావు, యస్. వి. రంగారావు అతనికి ఆదర్శ నటులు. వారిద్దరినీ ఆదర్శంగా పెట్టుకుని, వారు నటిస్తున్న చిత్రాలను చూస్తూ, వారిలాగా నటించాలని చాలా తాపత్రయ పడేవాడు!



'చివరకు మిగిలేది'లో ప్రభాకరరెడ్డి

ఇంటర్మీడియట్ కాగానే ప్రభాకరరెడ్డి ఉస్మానియా వైద్య కళాశాలలో చేరాడు. చేరిన దగ్గర్నుంచీ అతను చదువునూ, ఇతర కార్యకలాపాలనూ ఒక్కలాగే చూడసాగాడు ఏటా జరిగే ఆంధ్రాభ్యుదయ ఉత్సవాలకు కార్యదర్శిగా పనిచేసి, ఉత్సవాలను ఉషారుగా, జయప్రదంగా జరిపించేందుకు కృషి చేసేవాడు! నాటకాలలో నటించటం సరేసరి!

నాలుగో సంవత్సరం చదువుతూ ఉండగా ఒక తమాషా జరిగింది ఆంధ్రాభ్యుదయ ఉత్సవాల్లో 40, 50 నాటికలు ఉంటూ ఉండేవి. వాటికి జడ్జీలుండేవారు బహుమతులు నిర్ణయించేవారు. ఆ సంవత్సరం ఏం జరిగిందంటే జడ్జీలుగా వచ్చిన వారిలో ఇద్దరు సినిమా దర్శకులు కూడా ఉన్నారు. వారు—తాపీ చాణక్య, రామినీడుగార్లు. బహుమతులు ఇవ్వటమేకాక, రామినీడుగారు మరో 'చిత్రమైన బహుమానం' కూడా పెట్టారు. ఆ బహుమతి

దే శ ర క్ష ణ కై ఆ యు ధా లు
ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే

ప్రభాకరరెడ్డి

పొందిన వారికి, విధిగా సినిమా అవకాశం కలగజేస్తా నని హామీ ఇచ్చారు! ఇంకేముంది? ప్రతివాళ్ళూ ఈ 'చిత్ర బహుమతి' కోసమే ప్రయత్నంచేశారు ప్రభాకరరెడ్డి ఆ 'బహుమతి' పొందటానికి ఎంతైనా కృషి చేశాడు ఫలితాలు తెలిసినరోజున, ప్రభాకర రెడ్డి ఆనందానికి అవధులులేవు! ఆ 'ఛాన్సు' అతన్ని వరించింది! ఎన్నాళ్ళనుంచో ఎదురు చూస్తున్న 'అవకాశం' ఈ రకంగా వచ్చినందుకు అతను మురిసి పోయాడు అప్పుడు రామినీడుగారు 'మా ఇంటి మహాలక్ష్మి' తీస్తున్నారు ఇది హైదరాబాదులోనే షూట్ చేసినందువల్ల—ప్రభాకరరెడ్డి తరచు స్టూడి యోకువెళ్ళి—'షూటింగ్' వ్యవహారాలు చూసేవాడు తన తర్వాతి చిత్రంలో వేషం ఇస్తానని రామినీడు గారు అతనికి 'మాట' ఇచ్చారు

ఫైనల్ ఇయర్ చదువుతూ ఉండగానే అతనికి సినిమాలో నటించే అవకాశం వచ్చింది రామినీడు గారు 'చివరకు మిగిలేది'లో అతనికి మంచి పాత్ర ఇచ్చారు కొంత పని ఐన తర్వాత, మళ్ళీ అతను వెళ్ళి చదువు పూర్తి చేశాడు 1960 లో ప్రభా కరరెడ్డి పేరు పెరిగింది—అతని పేరుతోపాటు 'యం బి బి యస్' అనే అక్షరాలు కూడా వచ్చి చేరాయి!

'చివరకు మిగిలేది'లో నటించటానికి వచ్చి నప్పుడు—మొదట అతనికి బాగా భయం కలిగింది ఎంచేతంటే ఆరోజు సెట్టుమీద సావిత్రి ప్రక్కన నటించవలసివచ్చింది సావిత్రి, రామినీడుగార్లు ఇద్దరూ అతనికి బాగా ధైర్యంచెప్పి, ఉత్సాహం కలి గించారు దాంతో అతను మొదటి 'టేక్' 'ఓకే' చేశాడు! 'చివరకు మిగిలేది' చిత్రంలో ప్రభాకర రెడ్డికి మంచిపేరు వచ్చింది 'మంచి నటుడు వచ్చా' డని పత్రికలూ రాశాయి, ప్రజలూ అన్నారు

ఈ చిత్రం తర్వాత అతను తన ఊరు వెళ్ళి పోయాడు. బి. ఏ. సుబ్బారావుగారు, 'భీష్మ' చిత్రం లో శంతనుడిపాత్ర ఎవరి కిద్దామా అనుకుంటూ ఉండగా, చాణక్యగారు ప్రభాకరరెడ్డిపేరు సూచిం చారు. ప్రభాకరరెడ్డికి టెలిగ్రాము వెళ్ళింది—దాన్ని అందుకుంటూనే అతను మద్రాసుకు ప్రయా ణం కట్టాడు! సుబ్బారావుగారు అతనికి 'టెస్టు మేకప్' వేసి— చూసి, శంతనుడి పాత్రను నిర్ణ యించారు అది అతని రెండో పాత్ర ఈ చిత్రం జరుగుతూ ఉండగానే అతనికి 'తండ్రులూ, కొడు కులూ' చిత్రంలో అవకాశం వచ్చింది ఆ చిత్రంలో అతను దుష్ట భూమికను ధరించి—నేర్పుగా నిర్వ హించాడు!

ఇంతవరకూ ప్రభాకరరెడ్డి నటించిన ఇతర చిత్రాలు— 'మహామంత్రి తిమ్మరుసు', 'కలిమి లేములు', 'సిరిసంపదలు', 'రక్తసంబంధం' ప్రస్తుతం అతను 'వేములవాడ భీమకవి'లోనూ, 'శ్రీ కృష్ణా ర్జున యుద్ధం' లోనూ, రాఘురాం ఫిల్మ్సులోనూ నటిస్తున్నాడు

డాక్టర్ ప్రభాకరరెడ్డికి—'డాక్టర్' అనిపించు కుందామనే కోరికలేదు అందుకనే అతను ఆ వృత్తికీ, ఆ పదానికీ కూడా స్వస్తి చెప్పాడు "నాకు సహాయ భూమికలను ధరించాలనే కోరిక బాగా ఉన్నది నన్ను సినిమాలో ప్రవేశపెట్టిన రామినీడుగారికీ, 'చివరకు మిగిలేది' నిర్మాత పురుషోత్తమరెడ్డిగారికీ నా కృతజ్ఞతలు బి ఏ సుబ్బారావుగారికీ, హేమాంబర ధరరావుగారికీ, ఇంకా అనేక మందికి కూడా నే నెప్పు డూ కృతజ్ఞతలు తెల్పుకుంటూనే ఉంటాను 'తిమ్మ రుసు' చిత్రంలో పుండరీకాక్షయ్యగారు నాచేత సంభాషణలు చెప్పించటంలో చాలా శ్రద్ధ తీసు కున్నారు ఇట్లా ఎంతమందో తీర్చిదిద్దితేనేగాని, నేను సరైన నటుడిని కాలేదు వివిధ పాత్రలనూ ధరిస్తూ, బాగా కృషి చెయ్యాలని నా ఏకైక ఆశయం అదే నా కోరిక, నా హాబీ, నా వృత్తి, నా గమ్యం— అని నేను అనుకుంటూ ఉంటాను "అన్నాడు ప్రభా కరరెడ్డి—స్వభావసిద్ధమైన 'నెమ్మది'తో! ★

వదంతులను వినకండి
వదంతులను ప్రచారం చేయకండి

విచిత్రవివాహం

11-వ పేజీ తరువాయి

ఏదో చాలా ఘాతుకమైన పనిచేసి పారిపోతున్నారా అనిపించింది అయినా ఆ ముఖంలో ద్యోతక మవుతున్న అమాయకత్వం చూస్తే ఈ అమ్మాయిని క్షమించి వదిలేసినా బాగుండును అనిపించింది కూడా

అసలు విషయం తెలుసుకుందామని ఆ అమ్మాయి దగ్గర కూర్చుని తమిళంలో సంభాషణ ప్రారంభించి ఏ ఊరు, ఎక్కడ్నించి వస్తున్నట్లు ! ఏం జరిగింది ! ఇలాంటి విషయాలు అడుగుతున్నాను ఇంతలో రాజా ఈ విషయం చూచినట్లున్నాడు అంతలో ధోరణి మార్చేసి స్టేషన్ దద్దరిల్లేలా నవ్వుతూ "చూశారా? ఆ ముసలి నక్కకు ఇంకా కామం చావక సమయం దొరికిందని అమ్మాయితో సరసా లాడుతున్నాడు" అన్నాడు దాంతో అందరూ పెద్దపెట్టున నవ్వారు ఎందుకు నవ్వారో వాళ్లకే తెలియాలి మరి ! ఈ విషయాన్ని నాకు టికెట్ కలెక్టర్ల చీఫ్ చెప్పాడు తర్వాత

పరిస్థితి క్షణక్షణానికి మితిమీరుతున్నట్లనిపించింది నాకు వెంటనే ప్రక్కనున్న రైల్వే పోలీస్ స్టేషన్‌కు వెళ్లాను అందులో నే నెరిగున్న ఇన్‌స్పెక్టర్ ఒకతను ఉన్నాడు అతనితో పరిస్థితి వివరించి చెప్పాను వెంటనే ఇద్దరు పోలీసులను తీసుకువచ్చాడు

ఆ ఇన్‌స్పెక్టర్ రాజునూ, కామజ్యోతిని, చీఫ్ ఇన్‌స్పెక్టర్‌ను ఆ ప్లాట్‌ఫారం అవతలి చివర ఉన్న సంచార న్యాయస్థానానికి తీసుకుపోయాడు నేనూ వారి వెంట వెళ్లాను రాజును, కామజ్యోతిని ఒకరితో నొకరు మాట్లాడుకోకుండా తలా ఒక మూలను ఉంచారు

క్రమంగా జనం పల్చబడిపోయారు తరువాత —చీఫ్ ఇన్‌స్పెక్టర్ జరిగిందంతా కోర్టుకు నివేదించుకొన్నాడు ఈ ఇద్దర్లో ఒకర్ని తక్కువ టిక్కెట్టుతో ప్రయాణం చేసిన నేరానికి శిక్ష విధించవలసిందనీ, రాజా దగ్గర ఉన్న టిక్కెట్టు సరైనదే గనుక ఆ టిక్కెట్టు ఎవరికి చెందుతుందో పరిశీలించి వ్యక్తిని వదలివేయవచ్చని కూడా చీఫ్ ఇన్‌స్పెక్టరు న్యాయస్థానంలో తెలపుకున్నాడు

మేజిస్ట్రేటు నన్ను బాగా ఎరుగును అందువల్ల కేసు విషయంలో ఏమిటో తేల్చవలసిందని నన్ను (అధికారపూర్వకంగా కాదు) అడిగాడు

చీఫ్ ఇన్‌స్పెక్టరు అంతకుముందే చెప్పాడు కామజ్యోతి, రాజా భార్యాభర్తలనీ, రాజా బర్మాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనీ—ఇదంతా ఆ అమ్మాయే చెప్పిందిట ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మూడో తరగతిలో ప్రయాణం చేయటం, భార్యకు టిక్కెట్టు కొనే తాహతులో లేకపోవటం నాకు అనుమానాన్ని కలిగించింది కామజ్యోతి పెట్టుకున్న నగలు నకిలీ బంగారంవి కావటంవల్ల నా అనుమానానికి మరింత బలం కల్గింది

ఈలోగా న్యాయస్థానంలో రాజా, కామజ్యోతిల మీద టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్న నేరంపైన అభియోగం తెచ్చారు వెంటనే రాజా తాను నిర్దోషినని, తనకు టిక్కెట్టు ఉన్నందువల్ల తనను వదలిపెట్టే కామజ్యోతిని తప్పు తెల్పి విడిపించగలనని చెప్పాడు. అందువల్ల అతనికి విదుదల లభించింది వెంటనే అవతలికి వెళ్లిపోయాడు

టిక్కెట్టు లేకుండా రైల్లో ప్రయాణం చేసిన నేరానికి కామజ్యోతికి 50 రూపాయల జరిమానా, అది చెల్లించకపోతే 10 రోజుల విడి ఖైదు విధించారు నేరాన్ని ముద్దాయి ఒప్పుకోనూ లేదు, నిరాకరించనూ లేదు; అడిగిన ప్రశ్న లన్నిటికీ సమాధానంగా [illegible] గుండెలు కరిగేలా ఏడవటం తప్ప. నాకూ కళ్లు చెమ్మగిల్లాయేమో చెప్పలేను కొద్దిసేపు నాకేమీ కన్పించలేదు ఎదురు ఎదురుగా పోల్చుకోలేని మనుష్యుల విగ్రహాలు, స్టేషన్ పరిసరాలు తప్ప ! లోకంలో పడేటప్పటికి కామజ్యోతిని పోలీసులు అవతలకు తీసుకువెళ్లారు.

(సశేషం)



రాజధాని కబుర్లు

9 వ పేజీ తరువాయి

ప్రజ్ఞా విశేషాలతో, ఉన్న సభికుల్ని ఆనందంలో ముంచేశారు

మరి యీ ఉత్సవాలు మొట్టమొదటగా జాతీయ రక్షణ నిధికిగాను ఏర్పాటు అయినవి కావని, తర్వాత ఉత్పన్నమయిన పరిస్థితులదృష్ట్యా వచ్చిన వసూళ్లను నిధికి సమర్పించటానికి నిర్ణయమయిందని అంటున్నారు బాగానే ఉంది అయితే మాత్రం, వీరి కచేరీలకు తగిన ప్రచారం చేయటానికి తగిన వ్యవధి లేకపోయిందని వీళ్ల భావన వెల రోజుల్లో ఒక్కనాడు కూడా స్థానిక పత్రికల్లో ప్రకటనలు చేయకపోవటానికి కారణం ? టిక్కెట్లు విరివిగా అమ్ముడుబోవటానికి వీరు చేసిన ప్రయత్నా లేమిటి ! ఆంధ్ర రాజధానికి, ఆంధ్ర ప్రముఖ విద్వాంసులు వచ్చినప్పుడు వాళ్లను సత్కరించాలసింది యిదే రీతినా! జాతీయ రక్షణ నిధి పేరు చెబితే చాలు, అన్ని గౌరవ మర్యాదలు అతిక్రమించటానికి లైసెన్స్ పొంది నట్టేనా ! పైగా వసూళ్లు ఏమాత్రం కాలేదని, విచ్చేసిన విద్వాంసులకు ఖర్చులకు కూడా బొటా బొటీగా సరిపోలేదని, ఓమూల విచారం ప్రకటించారు నిక్షేపంగా ఓ శుభముహూర్తాన ఆ సమితి తాలూకు సర్వజన సమావేశం పిలిపించి వసూళ్లయిన మొత్తాన్ని నిశ్శబ్దంగా జాతీయ నిధికి పంపిస్తే ఎంత బాగుండేది ! ఎత్తలేని బరువెత్తి అపనిందలపాలయి నిధి పేరట ఈ రభసంతా ఎందుకు !

బాహాటంగా నాలుగు రోజులు ఉత్సవాలు జరుపుతామని, 'రవీంద్రభారతి' లో పెద్దల్ని ఆహ్వానించి కూడా చిత్రవిచిత్రాలు జరిపిన ఈ సమితి తీరుతెన్నులు ఉదహరించటమైంది తక్కువ స్థాయిలో యిలాంటి అత్యాచారాలు జరపటానికి వెనుదీయని ఇంకా ఛోటా ఛోటా దేశభక్తులు నగరంలో జాతీయగీతాలు పాడుతూ సర్వత్రయంగా తిరుగుతూనే ఉన్నారు ఏదో నాటకమో, ప్రదర్శనమో జరపటం, తీరా లెక్కలు చూసుకునేటప్పటికి ఆదాయం కంటే ఖర్చులే ఎక్కువగా కనుపించటం, దాంతో బిత్తరపోయి ఏమి చెయ్యాలో తత్తరపడి పోవటం ! ఎవ్వరూ కూడా సాహసించి అడగరు ఎవరికివారు తమ కెందుకన్నట్లు తల వంచుకుని వెళ్లిపోతూ ఉంటారు ఎవరైనా ఏ ప్రశ్నయినా వేస్తే తప్పుగా పట్టిస్తారు జాతీయ రక్షణకు నిధి ! ఇది మా ఇంటికోసం కాదు మమ్మల్నే శంకిస్తున్నావే ! దీంట్లో కూడా కక్కుర్తిపడి నీచానికి పాలుపడుతా మనుకుంటున్నావా ? ఎన్నెన్నో మాటలు దొర్లిపోతుంటాయి నిజాయితీని శంకించటం కాదు ! ఆక్షేపణ చేయటం కాదు ఇంకొకరు వేలుపెట్టి చూపించేముందే, తమ శక్తి సామర్థ్యాలు చూసుకుని రంగంలోకి దిగటం మేలు జాతీయ రక్షణ నిధి పేరిట ఎలాంటి అసహ్యాలు కాని, అవకతవకలు కాని జరగటానికి వీల్లేదు ప్రజల్లో రేకెత్తించ దలుచుకున్న, దేశభక్తి చైతన్యాన్ని ఏ సమితి పట్లో, ఏ కొద్దిమంది వ్యక్తులపట్లో, కోపంగానూ, అసహ్యంగానూ మార్చుకోకూడదు.



ప్రెసిడెంట్ & పగోడా తయారీకలు

వెజిటబుల్ హేరాయిల్, స్నో, టాల్కమ్ పౌడర్, పర్ఫ్యూమ్స్ క్యాస్ట్రాయిల్ & పరిమళ ద్రవ్యములు.

బహుమానము

ఉచితము

మీరు కొనే ఒక్కొక్క ప్రెసిడెంట్ & పగోడా తయారీకలతో ఒక్కొక్క అందమైన 1963 ఆఫ్‌సెట్ వంవర్ణములతో కూడిన క్యాలండర్ బహుమానముగా ఇవ్వబడును 10 రకములైన సుందరమైన క్యాలండర్లు కలవు దానిలో మీరు ఇష్టపడే ఏ క్యాలండర్‌నైనను ఎంచుకొనవచ్చును

శ్రీ రథోడ్ ట్రేడింగ్ కంపెని మద్రాసు-1.

SP-RTC 6



డాక్టరు జాన్సన్సు చవనామృతము

అందరికీ టానిక్కు

బాలరక్ష

పిల్లల ఆరోగ్యముకు

ఏజంట్లు: లక్ష్మీనారాయణ కంపెనీ కాకినాడ.

కోరువార్కి సూచీపత్రములు పంపుదుము.

★

స్టాకిస్టులు కావలెను

★

లక్ష్మీనారాయణ కంపెనీకి వ్రాయండి.

జ్వరం

పూర్తిగా విముక్తి పొందండి

'ఆస్ప్రో'

తీసుకొనండి

నొప్పులు బాధలు, తలనొప్పి, పంటినెప్పి, ఒళ్లునొప్పులు, జలుబు, ఫ్లూ, జ్వరం, గొంతునొప్పి, మొదలైన వాటినుంచి పూర్తిగా నివారణ పొందండి

తిరిగి నిజముగా స్వస్థత పొందండి

నికొలాస్‌వారి (N) తయారు నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు

AG 141TEL

రచయితలకు విజ్ఞప్తి

రచయితలు తమ రచనలతోను, రేఖా చిత్రములతోను, తగినన్ని తపాలా బిళ్ళలు అంటించి, చిరునామా వ్రాసిన కవర్లు జతచేసి పంపగోరుతాము. అట్లా పంపితేనే నిరాకరించిన రచనలను మరి కొంత త్వరగా త్రిప్పి పంపటం సాధ్య మవుతుంది. దరిమిలా స్టాంపులు పంపినచో రచనలు త్రిప్పి పంపబడవు.

అన్ని విధముల ఎన్నదగిన గొప్ప నవల

అనాధల అగచాట్లు

రచన కారంశెట్టి లక్ష్మీనారాయణ

నేడే చదువండి ప్రతి 1కి రు. 3/- పేజీలు 240 ప్రతులకు ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ వద్దగండి లేదా మాకువ్రాయండి మీకు పోస్టేజి ఉచితం అలసించినవారికి ప్రతులు అందవు.

ప్రతులకు · K. L. NARAYANA

సానిపాయ (PO) రాయచోటి తా॥ కడపజిల్లా

నగంకంటే తక్కువధరకు లభించును 15 దినములవరకు మాత్రమే



ఆశ్చర్యము గలిగించు వార్త!

క్రొత్తవి, ఆకర్షణీయమైనవి సొగసైన అమెరికన్ నమూనా స్వెట్టర్లు అన్ని సైజులలోను, రంగులలోను లభించును శీతకాలంలో మిమ్ము వెచ్చగా యుంచ నున్నికగలవి పూచీగా తృప్తినివ్వగలదు. లేనిచో డబ్బు వాపసు. ధర రు 18/- పోస్టేజి రు 1-50 రెండు స్వెట్టర్ల ధర రు 32/- మూడు స్వెట్టర్ల ధర రు 45/- పోస్టేజి రు 2-50 చాలికొంత వం వండి సరకు కొద్దిగా గలదు సందర్భాన్ని జారవిడ వద్దు త్వరపడండి! నేడేమీ ఆర్డరు పంపండి.

Headqarter & General Supplies Co,
(W) 2194—Kalyan Pura, Delhi-6

న్యూఢిల్లీ లేఖ

7 వ పేజీ తరువాయి

గ్రామీణాభివృద్ధిశాఖ ఎందుకూ పనికిరానిదని వానుడిగానే అనుకుంటున్నాం దీన్ని, దీంతోపాటు విద్యావిధానంలో అల్లకల్లోలం మాత్రం రేపిన విద్యా మంత్రిత్వ శాఖను కూడా యుద్ధోన్ముఖం చేశారు అంటే ఈ విద్యాశాఖ విద్యార్థుల్లో క్రమ శిక్షణను ప్రవేశబెడుతుందిట సరే. మందుల్లో కల్తీలు, తిండి పదార్థాల్లో మన్నూ కలిపేసి ఆరోగ్యాన్ని పాడు చేసే వారిని, తనిఖీ చేయకుండానే అదుపులో పెడుతున్నామని చెప్పుకొనే న్యాయమంత్రిత్వశాఖ (అందుకు మాత్రాలు వర్ణించడం దీని సంప్రదాయం) ను కూడా దేశ స్వాతంత్ర్య పరిరక్షణోద్యమోన్ముఖం చేశారు.

డాక్టర్ సుశీలానయ్యార్ నిస్సంకోచంగా 1963వ సంవత్సరం మశూచి ప్రమాదం వస్తుందని ప్రకటించేసి, అనేక దేశంలోని "పెద్ద నగరం ఉన్న చోటల్లా కంటి ఆస్పత్రులు ప్రారంభిస్తున్నాం" అని హామీ ఇచ్చారు తర్వాత మన లాలా గుల్జారీలాల్ నందాగారి సంగతి ధరల పెరిగిపోకుండా పట్టుకోడంలో సతమతమవుతున్నా నంటూ రాయున అంతేనా! మొరార్జీదేశాయ్‌గారు బంగారం ధరను దిగలాగి దేశీయంగా దానిధర అంతర్జాతీయస్థాయిలో పెట్టేస్తామని శపథం పట్టారు

శ్రీమతి లక్ష్మీమీనన్ బర్మా, కంబోడియా, శ్రీలంకలకు వెళ్లే పర్యటన గురించి మాత్రం విపరీతమైన ప్రచారం జరిగింది అలాగే శ్రీ సేన్, శ్రీ ఆర్ కె నెహ్రూలు ఘనా, ఈజిప్టులకు వెళ్తారనేది కూడ బోలెడు ప్రచారంగా సాగింది కాని అన్నిస్థాయిల్లోను దిగజారుడు అగుపిస్తూనేఉంది వీరి నుప్పొద్దాన యాత్రలూ, లేదా మరో 'యాత్ర'లూ ఏవైతేనేం? వీటి నట్టేఉంచి, ఐక్య అరబ్ రిపబ్లిక్ డిసెంబర్ 10 వ తేదీన జరుగు తటస్థ రాజ్యాల సమావేశానికి ప్రతినిధులను పంపుదామనుకుంది

అలాంటప్పుడు ఈ రెండు 'యాత్రల'ను ఉద్యమింపజేయడం ఎందుకుటా? సూయజ్ కాలువ తనదేనని చెప్పడానికి వెనుకటికి నాసర్, నెహ్రూ వద్దకు ఎన్ని ప్రాతినిధ్యాలను పంపించాడు? ఏమీ పంపలేదే . అప్పుడు శ్రీ నెహ్రూ కామన్వెల్తు సభ్యత్వం మాట కూడా పక్కకు నెట్టి బ్రిటన్‌ను ఖండించగా, ఇవాళ శ్రీ నాసర్ తటస్థంగా ఉండి 'శాంతి' ప్రతిపాదనలను తటపటాయింపులను చేస్తున్నాడు తప్ప నేరుగా ఐక్యం పెట్టుకోలేదు ఇక ఘనా ప్రధాని సంగతి వేరే అనక్కర్లేదు ఆయనగారు బ్రిటన్‌మీద భారత్‌కు ఆయుధ సాయం ఇస్తున్నందుకు విరుచుకుపడి ఆంక్షలు ప్రకటించాడు మరోప్రశ్న ఇండోనీషియా అధ్యక్షుని సంగతి ఏమిటి? ప్రధాని ఆఖరికి పశ్చిమ ఇరియన్ విషయంలో కూడా ఆయన్ను బలపర్చారే! ఏదీ మరి ఆయన ఔదార్యం?

అంటే ఇంతా విన్నాక, మన కేం తోస్తుందయ్యా అంటే, భారతదేశం విదేశాల్లో సాగించే 'పబ్లిసిటీ' అంతా దండగ అని! సాలినా కోట్లూ, లక్షలూ దీనికై వెలబోస్తే ఈ గుర్రం పంచకల్యాణికాదుగదా ఉత్త కొయ్య గుర్రంగా తేలింది! జర్మనీలో ఈ మాదిరి ప్రచారం అల్పంలో సాగడం ఈ భవదీయుడు


అద్వితీయమైన వినోదం!
ఉత్తమ పంథా వినికిడి! షార్ప్-ఝంకార్ మనోరంజకమైన వినోదాన్నిస్తుంది ఇక్కడకు—అక్కడకు—ఎక్కడకైనా సరే తీసుకు వెళ్లండి సుందరి గొలిపే సహజ ధ్వనితో జీవితాన్నంతా సంతోషంతో నింపుతుంది అంతా ఆనందమయం చేసి, అన్ని వేళలా తోడుగా వుంటుంది
హాయకావా ఎలక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్, జపాను,
వారి సాంకేతిక సహకారంతో తయారు చేయబడింది.
Sharp
JHANKAR
మోడలు టి. ఎల్ 490
8 ట్రాన్సిస్టర్, 4 బ్యాండ్లు
రు. 393 ఎక్సైజు సుంకముతో సహా
(అమ్మకం పన్ను అదనము)
ట్రాన్సిస్టర్ రేడియోలలో అగ్రగణ్యులు
రేడియో విభాగము,
ఇండియన్ ప్లాస్టిక్స్ లి., బొంబాయి-67.
JHANKAR

న్యూ ఢిల్లీ లేఖ

స్వయంగా ఎరుగును అలాగే ఇతరచోట్ల కూడా ఇది ఇంగిలీషులోనే చేస్తారు

ఇది ఇలావుంచి ప్రధానమంత్రి గర్వంగాపేర్కొనే మన విదేశ ప్రతినిధులు, సిబ్బంది గురించి వింటే ఇంకా ఇదిగా ఉంటుంది కైరోలో మన రాయబారి శ్రీ అజీంసాహెబ్ అసమర్థతకు వేరే ఋజువెందుకు? మనన్యాయమంత్రి "ప్రత్యేకయాత్రగా" అక్కడకు చైనా దురాక్రమణపై మన వైఖరి నచ్చచెప్పేందుకు వెళ్లేరంటే చాలదూ?

ఇక ఈ 'సేన్' గారి కైరో యాత్రా ఫలితాలు, కొలంబో సమావేశ ఫలితాలు చూస్తేగాని ఏమీ చెప్పలేం

అదీ, విదేశాల్లో మన ప్రచారం, దాని పలుకుబడి ప్రభావం సంగతి ఇక

స్వదేశంలో ప్రచారధోరణి గమనిద్దాము ఆకాశవాణి నిత్యమూ ఎడతెరిపిలేనన్ని కార్యక్రమాలు చైనావాళ్లు చెడ్డవాళ్లని ప్రజలకు నచ్చజెప్పాలనే ఉద్దేశంతో ప్రసారం చేస్తోంది సరే, కాని భారతీయుల్లో ఆబాల గోపాలం ఎరిగిఉన్న చైనా చెడ్డతన్న సత్యం (ఏ కొంచెం మంది కమ్యూనిస్టులో తప్ప) ప్రచారం చేయడానికి ఇంత దుబారా అవసరం ఈ ఖర్చులను ఆసియా, ఆఫ్రికాలోని తటస్థ రాజ్యాలకు తెలియజెప్పే ప్రచారోద్యమంలో సద్వినియోగం చేయడం మేలు ఆ తర్వాత "ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో" మరీ అధ్వాన్నంగా ఉంటోంది దానిలో రెండువిభాగాలు రెంటికీరెండు 'భరద్వాజాలు' అధిపతులు వేరే విదేశ సంబంధమైన ప్రచారానికి మరో 'శాఖ' ఉండనేఉన్నది దీనికిఆధిపత్యం విదేశవ్యవహారాల శాఖ మంత్రిది పైనగల బ్యూరో విభాగాలు రెంటికి పొందికా, పొంతనలేదు ఇన్ని వారాలుగా దావురించిన ఈ దారుణ యుద్ధకాలంలో కూడ "సమాచార సంస్థ" అంతా సజావ్‌గా గాక గందరగోళంలో ఉంది

సరే భరద్వాజ ద్వయాన్ని ఎందుకులెండి నింద చేయడం—ఈ మంత్రిత్వశాఖ సచివాలయాలు మాత్రం ఇంకా సాఫీగా, సవ్యంగా నడుస్తున్నాయి గనకనా?

ఆమంత్రిగారు ఎన్నికలముందు బాగా అస్వస్థులై సందున కోలుకోవాలి గనుక ఆయన్నేమీ అనలేము ఇక ఉపమంత్రి సంగతేవేరు పాతే ఈ శాఖ కార్యదర్శిగారికి ఒకే ఒకహక్కు ఉన్నది ఈ పదవికి రావడానికి అది ఆయన శిఖ్ఖుగా రవడమే! ఎందుకంటే సెక్రటరీల కోవకు చెందినవారిలో సిఖ్ఖులు లేరనే లోపం ఈయన తీరుస్తున్నారు.

దీన్నంతా మొదలంటా కదిలించడానికి మంత్రిగారు మరీ సాధు స్వభావులు గనుక ఇక ఈ శాఖల అభివృద్ధికి ప్రజలే పూనుకోవాలా? అనిపిస్తోంది శ్రీకృష్ణమీనన్ 'బర్తరఫ్' తర్వాత ప్రజల్లో స్వశక్తిపై విశ్వాసం పెరుగుతున్నది గనక వారే చైనావారి ప్రచారాన్ని కాదనగల ఉత్తమ పద్ధతి ప్రచారానికై ఆందోళన చేయాల్సి ఉంటుంది చైనా ప్రచారంలో బాగాబాగా అందవేసిన చెయ్యి అది [illegible]

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 5 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

